
అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
శనివారం 27-07-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 | సంచిక : 208 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

స్థానిక సమరానికి సై..

సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో ఎన్నికలు ?



బీసీ రిజర్వేషన్ వాటా తేలటం కష్టమే..

జనరల్ కోటాలో బీసీలకే ఎక్కువ సీట్లు కేటాయించే యోచన

ఆరునెలలుగా ఆగిన 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు

పంచాయతీల్లో పడకేసినపాలనతో మరిన్ని కష్టాలు

మరింత సాగదీస్తే మొదటికే మోసం అన్న భావనలో సర్కారు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో మరో ఎన్నికలు రాబోతున్నాయా? త్వరలో స్థానిక పోరు జరగనున్నదా? రుణమాఫీతో పాటు క్షేత్రస్థాయిలో ఎక్కువ ప్రభావం చూపే పథకాలను ప్రారంభించి ఆ ఎన్నికల్లో లబ్ది పొందేందుకే సాగు, పంచాయతీరాజ్‌శాఖకు బడ్జెట్‌లో సర్కారు ప్రాధాన్యత కల్పించిందా? నాన్చేకొద్దీ నష్టమే అన్న భావనకు కాంగ్రెస్ సర్కారు వచ్చిందా? అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. వారం రోజుల్లో ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించడం దానికి మరింత బలం చేకూరుస్తున్నది. రాష్ట్ర సర్కారు అనుకున్నవి అనుకున్నట్టు జరిగితే సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో స్థానిక పోరు జరిగే అవకాశముంది.

రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం ముగిసి ఆరు నెలలు దాటింది. గ్రామాలన్నీ ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. గడువు పూర్తయినా ఎన్నికలు నిర్వహించకపోవడంతో 15వ ఆర్థిక సంఘం నుంచి వచ్చే నిధులు పంచాయతీలకు అందడం లేదు. ఆ నిధులు ఆరు నెలల నుంచి రావడం లేదు. ఓ వైపు పరిపాలనా మండలి లేక, మరోవైపు నిధులు లేక గ్రామాల్లో పాలన పడకేసింది. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల కోటా అమలు ...6లో



ఎన్నికల ప్రక్రియ

వేగం పెంచండి

వారంలోపే ఓటర్ల జాబితా రూపొందించండి

గడువులోపే బీసీ కమిషన్ నివేదిక ఇవ్వాలి :

స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో వేగం పెంచాలని అధికారులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వారంలోగా ఓటర్ల తుది జాబితాను రూపొందించాలని నొక్కిచెప్పారు. రిజర్వేషన్లపై బీసీ కమిషన్ కూడా నిర్దిష్ట గడువులోగా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభించడానికి ఉన్న ఆటంకాలేంటని సీఎం ప్రశ్నించారు. భారత ఎన్నికల సంఘం(ఈసీఐ) నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘానికి నూతన ఓటర్ల జాబితా ఇంకా అందలేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకురాగా.. ...6లో

మరో 30వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు

ఇప్పటికే 30 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలిచ్చాం

ఏడాదిలోనే 60వేల ఉద్యోగాల భర్తీ : ఫైర్‌మెన్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

3లో..

ధరణి స్థానంలో కొత్త చట్టం

శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత సంప్రదింపులు

సమస్యల అధ్యయనానికి పైలట్ ప్రాజెక్టుగా ఓ మండలం ఎంపిక : సీఎం రేవంత్ రెడ్డి

3లో..


గొర్రెల స్కాంపై సర్కారు దర్యాప్తు

రూ.700 కోట్లకు పైగా చేతులు మారినట్టు ఏసీబీ అభియోగాలు

రెండు విడతల్లో ప్రభుత్వ వ్యయం రూ.5వేల కోట్లు

4లక్షల కుటుంబాలకు 80 లక్షల గొర్రెల పంపిణీ

5లో..



బిల్లులపై ఎందుకీ జాప్యం..!

కేరళ, బెంగాల్ గవర్నర్ కార్యాలయాలకు సుప్రీం నోటీసులు

ఢిల్లీ :కేరళ, పశ్చిమ బెంగాల్ గవర్నర్ కార్యాలయాలకు సుప్రీంకోర్టు శుక్ర వారం నోటీసులు జారీ చేసింది. గవర్నర్ల వద్ద పలు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని రెండు రాష్ట్ర ప్రభుత్వాలు అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. పిటిషన్‌పై విచారణ జరిపిన సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పరిద్వాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం కేంద్ర హోంశాఖకు, గవర్నర్ కార్యదర్శులకు నోటీసులు జారీ చేసింది.రాష్ట్రపతికి పంపించాల్సిన బిల్లులపై ఆమోదం తెలపకుండా ఆలస్యం చేస్తున్న గవర్నర్ల చర్యను సవాలు ...13లో

పేర్లు ప్రదర్శించాలని బలవంతం చేయలేం : సుప్రీం

కావడియాత్రపై మధ్యంతర స్టే పొడిగింపు 13లో..



పార్లమెంట్‌లో ప్రతిపక్షాల ఆందోళన

లోక్‌సభ వాయిదా

రాజ్యసభలో వెల్‌లోకి దూసుకెళ్లి నిరసన

ఉభయ సభల్లో కార్గిల్ యుద్ధ వీరులకు నివాళులు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ప్రజా సమస్యలు, కేంద్ర బడ్జెట్‌లో వివక్షను నిరసిస్తూ పార్లమెంట్‌లో ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. శుక్రవారం పార్లమెంట్ ఉభయ సభలు ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు ప్రజా సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశాయి. వివిధ సమస్యలపై తాము ఇచ్చిన నోటీసులను అనుమతించాలని పట్టుబట్టాయి. కానీ రాజ్యసభలో చైర్మెన్ జగదీప్ ధన్‌ఖర్, లోక్‌సభలో స్పీకర్ ఓం బిర్లా ప్రతిపక్షాలు ఇచ్చిన నోటీసులను తిరస్కరించారు. ఉభయ ...13లో



క్యూబాపై అమెరికా ఆగడాలు ఆపాలి

ఉగ్ర జాబితాలో క్యూబా పేరు తొలగించాలి

దాని కోసం అగ్రరాజ్యంపై అంతర్జాతీయ ఒత్తిడి తేవాలి :

ఈక్వెడార్ మాజీ విదేశాంగ మంత్రి గులామి లాంగ్

క్యూబాకు అండగా నిలవాలి : సీతారాం ఏచూరి

న్యూఢిల్లీ : ఉగ్రవాద ప్రోత్సాహక దేశాల జాబితా నుంచి క్యూబాను తొలగించాలని, ఆంక్షలు ఎత్తివేయాలని అమెరికాపై అంతర్జాతీయ ఒత్తిడి తీసుకురావాలని ఈక్వెడార్ మాజీ విదేశాంగ మంత్రి గులామి లాంగ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడిక్కడ హరి కిషన్ సింగ్ సుర్జీత్ భవన్‌లో మోన్‌కాడా డే 71వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఆర్.అరుణ్ కుమార్ అధ్యక్షతన సదస్సు జరిగింది. ఉగ్రవాదానికి స్పాన్సర్‌గా ...13లో

సీపీఐ(ఎం) సింగరేణి పరిరక్షణ యాత్ర

29న బెల్లంపల్లిలో ప్రారంభించనున్న తమ్మినేని

- ఆగస్టు 5న కొత్తగూడెంలో ముగింపు సభ
- బొగ్గుబ్లాకులను సింగరేణికి కేటాయించాలంటూ అసెంబ్లీలో తీర్మానం చేయాలి
- ప్రయివేటీకరించబోమంటూ కిషన్‌రెడ్డి తప్పుడు ప్రచారం
- వేలం పాటను ఆపాలంటూ కేంద్రం వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య డిమాండ్
- బస్సుయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

3లో..



ఆగస్టు 2 డెడ్‌లైన్



అంతలోపు కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోయాలి

లేదంటే 50 వేల మంది రైతులతో కలిసి మేమే పంప్‌లు ఆన్ చేస్తాం :కేటీఆర్

13లో

కేటీఆర్ పేరు మార్చుకుంటే బెటర్

ఎన్‌డీఎస్‌ఏ చెప్పిందే పాటిస్తాం

కేసీఆర్, కేటీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

కాళేశ్వరంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం

కమీషన్లకు కక్కుర్తిపడి ప్రాణహితను ఆపేశారు

ఎల్లంపల్లి నుంచే పంపింగ్ చేస్తాం : మంత్రి ఉత్తమ్

13లో



ఆరంభం అదిరింది



అబ్బురపరచిన లేజర్ షో

త్రివర్ణ పతాకధారి శరత్ కమల్

ఒలింపిక్స్ చరిత్రలో తొలిసారి నదిలో ప్రారంభ వేడుకలు

వివరాలు 14లో..

నేడు నీటి ఆయోగ్ పాలకమండలి భేటీ


ఎనిమిది మంది సీఎంలు దూరం

వివరాలు 3లో..

ఇక పిండుడే..!

సామాజిక రంగాలకు కేంద్రం రిక్తహస్తం

- బడ్జెట్ కేటాయింపుల్లో కోతలే కోతలు
- పేదల సంక్షేమానికి తూట్లు
- రైతన్న నెత్తిన శఠగోపం



న్యూఢిల్లీ : ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌లో వ్యయానికి సంబంధించిన గణాంకాలు పలు పత్రికల పతాక శీర్షికల్లో కన్పించాయి. అయితే ఇందులో దేశంలోని పేదల కోసం చేసిన కేటాయింపులను పరిశీలిస్తే మాత్రం ఆశాభంగం చెందక తప్పదు. అనేక అణగారిన సమాజాలు ఆధారపడుతున్న పథకాలు, అత్యవసర కార్యక్రమాలకు కేంద్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపు తగ్గిపోయింది. ఇక్కడ గమనించాల్సిన మరో ముఖ్యమైన విషయమేమంటే అట్టడుగు వర్గాల వారు ఏ వ్యవస్థలపై ఆధారపడి జీవిస్తున్నారో ఆ వ్యవస్థలను బలహీనపరిచే ప్రమాదం కూడా కన్పిస్తోంది.

అన్నీ కోతలే

ఇటీవలి సంవత్సరాల్లో ప్రభుత్వం చేస్తున్న మొత్తం ఖర్చులో సామాజిక రంగాల పద్దుల వాటా క్రమేపీ తగ్గిపోతోంది. కొన్ని పద్దులు చిక్కిపోగా మరికొన్నింటిలో పెరుగుదల కన్పించడం లేదు. కొన్ని పద్దులు మాత్రం స్వల్పంగా పెరిగాయి. 2015-16తో పోలిస్తే భారీగా కోత పడిన పద్దుల్లో ఆహార సబ్సిడీ, సాంఘిక సంక్షేమం, విద్య, ఆరోగ్యం, ఎరువుల సబ్సిడీ ఉన్నాయి. ఉదాహరణకు 2015-16లో ఆహార సబ్సిడీకి బడ్జెట్‌లో 7.79 శాతం కేటాయించగా 2024-25 బడ్జెట్ అంచనాల్లో అది 4.26 శాతానికి తగ్గిపోయింది. అదే విధంగా సాంఘిక సంక్షేమానికి ...2లో

43 మంది సైబర్ నేరగాళ్ల అరెస్టు

న్యూఢిల్లీ : కంప్యూటర్లలో సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తామనే పేరుతో విదేశీయుల్ని మోసగించిన గురుగ్రామ్ కాల్ సెంటర్ కేసును సీబీఐ ఛేదించింది. సైబర్ నేరస్థులుగా అనుమానిస్తున్న 43 మందిని అరెస్టు చేసినట్లు సీబీఐ అధికారులు శుక్రవారం వెల్లడించారు. ఈ కేసు విచారణలో భాగంగా గురుగ్రామ్‌లోని డీఎల్ఎఫ్ సైబర్ సిటీలో ఉన్న ఇన్నోసెంట్ టెక్నాలజీ (ఒపిసి) ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయంపై సీబీఐ దాడులు నిర్వహించింది. విదేశీయుల్ని మోసం చేయడానికి లైవ్ కాల్స్ చేస్తున్న అనేక మంది ఏజెంట్లను సిబిఐ గుర్తించింది. ఢిల్లీ, గుర్గావ్, నోయిడాతో సహా ఏడు ప్రాంతాల్లో దాడులు చేసినట్లు సీబీఐ తెలిపింది. అంతర్జాతీయ సైబర్ నేరాల కోసం ఉద్దేశించిన కేంద్రాలను గురుగ్రామ్‌లోని కాల్ సెంటర్ సమన్వయం చేస్తుందని తమ సోదాల్లో వెల్లడైందని సిబిఐ అధికారులు తెలిపారు. సైబర్ నేరంలో బాధితుల్ని తమ కంప్యూటర్లలో హానికరమైన సాఫ్ట్‌వేర్లను డౌన్‌లోడ్ చేసుకునేలా ప్రేరేపించేవారని సిబిఐ పేర్కొంది. ఈ తరువాత బాధితుల కంప్యూటర్లలో సాంకేతిక సమస్యలు పరిష్కారం, నెట్‌వర్క్ పునరుద్ధరణ కోసం వారి వద్ద నుంచి భారీ మొత్తంలో కాల్‌సెంటర్ వసూలు చేసేదని సిబిఐ తెలిపింది.

ఉగ్రవాదానికి మద్దతుపై తగిన సమాధానం చెబుతాం

- పాక్‌కు ప్రధాని మోడీ హెచ్చరిక



కార్గిల్ : ఉగ్రవాదానికి మద్దతు, జమ్ముకాశ్మీర్‌లో పరోక్ష యుద్ధానికి పాల్పడుతున్న పాకిస్తాన్‌కు తగిన సమాధానం చెబుతామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హెచ్చరించారు. శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ 25వ వార్షికోత్సవం సందర్భంగా కార్గిల్ జిల్లాలోని ద్రాస్‌లోని కార్గిల్ వార్ మెమోరియల్ వద్ద సైనికులకు మోడీ నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ 'పాకిస్తాన్ గతంలో చేసిన అన్ని నీచ ప్రయత్నాల్లోనూ విఫలమయింది. అయినా పాకిస్తాన్ చరిత్ర నుంచి ఏమీ నేర్చుకోలేదు. ఉగ్రవాదానికి మద్దతును, పరోక్ష యుద్ధాన్ని కొనసాగిస్తోంది. వారికి నా గొంతు స్పష్టంగా వినపడే ప్రదేశం నుంచి మాట్లాడుతున్నాను. ఉగ్రవాదాన్ని పోషించే వారి దుర్మార్గపు ఉద్దేశాలు ఎప్పటికీ ఫలించవు. ఉగ్రవాదాన్ని మన సైనికులు పూర్తిగా అణిచివేస్తారు. శత్రువులకు తగిన సమాధానం ఇస్తారు' అని తెలిపారు. 'భారత్ శాంతిని కోరుకుంటుంది.

కార్గిల్ యుద్ధంలో కఠినమైన పరిస్థితులు ఎదురైనా మన దళాలు విజయవంతంగా ఆపరేషన్‌ను నిర్వహించాయి' అని అన్నారు. 25 ఏళ్ల క్రితం ధైర్యవంతులు చేసిన అత్యున్నత త్యాగాలకు కార్గిల్ భూమి సాక్షి అని అన్నారు. జమ్ముకాశ్మీర్ అభివృద్ధికి ఆటంకం కలిగించే ప్రతీ సవాల్‌ను భారత్ ఓడిస్తుందని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. 2019 ఆగస్టు 5న ఆర్టికల్ 370 రద్దు చేసిన తరువాత నుంచి జమ్ముకాశ్మీర్ ప్రాంతం అభివృద్ధి దిశగా సాగుతోందని మోడీ అన్నారు. ఆర్టికల్ 370 రద్దు తరువాత కాశ్మీర్‌లో సినిమా హాళ్లు మళ్లీ తెరుచుకున్నాయని, మూడున్నర దశాబ్దాల తరువాత శ్రీనగర్‌లో షియా ముస్లింలు తొలిసారిగా ఉరేగింపు నిర్వహించారని చెప్పారు. సాయుధ బలగాల్లో ప్రవేశపెట్టిన అగ్నిపథ్ పథకాన్ని మోడీ సమర్థించారు.

అగ్నిపథ్ పథకం యొక్క లక్ష్యం సైన్యాన్ని ఎల్లప్పుడూ యంగ్‌గా ఉంచడం, నిరంతరం యుద్ధానికి సన్నద్ధంగా ఉంచడం అని మోడీ తెలిపారు. అలాగే, మోడీ శుక్రవారం మోడీ షింకున్ లా టన్నెల్ ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో భాగంగా మొదటి పేలుడును నిర్వహించారు. ఈ సొరంగాన్ని నిము-పాడుమ్- దర్చా రోడ్‌లో 4.1 కిమీ పొడవుతో దాదాపు 15,800 అడుగుల ఎత్తు నిర్మిస్తున్నారు. హిమాచల్ ప్రదేశ్‌ను లేహ్‌ను అనుసంధానించే ఈ సొరంగం ప్రపంచంలోనే ఎత్తయిన సొరంగం.కార్గిల్ వార్ మెమోరియల్ వద్ద మోడీతో పాటు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ విఆర్ చౌదరి, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి కూడా అమర వీరులకు నివాళులర్పించారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఇతర నాయకుల నివాళి

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ఈ యుద్ధంలో అమరులైన సైనికులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నివాళులర్పించారు. సైనికుల ధైర్యం, అసాధారణ పరాక్రమాన్ని ప్రశంసించారు. సైనికుల త్యాగం, శౌర్యం నుంచి స్ఫూర్తి పొందాలని దేశ ప్రజలను కోరారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆమె పోస్టు చేశారు. న్యూఢిల్లీ జాతీయ యుద్ధ స్మారక చిహ్నం వద్ద అమర వీరులకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నివాళులర్పించారు. కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కూడా ఎక్స్‌లో పోస్టు ద్వారా నివాళిలర్పించారు. కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కూడా ఎక్స్ పోస్టులో నివాళులు తెలిపారు. 1999లో పాకిస్థాన్ ఉగ్రవాదులు, సైనికులు చొరబాటును విజయవంతంగా తిప్పి కొట్టిన ఆపరేషన్ విజయ్ విజయాన్ని స్మరించుకుంటూ ప్రతీ ఏటా జూలై 26న కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

ఇంగ్లీష్‌లో మాట్లాడాలన్నందుకు స్కూల్ ప్రిన్సిపాల్‌పై ఎఫ్ఐఆర్

- మధ్యప్రదేశ్‌లో హిందూత్వ శక్తుల అరాచకం

భోపాల్ : ఇంగ్లీష్‌లో మాట్లాడాలని ఒక విద్యార్థికి సూచించినందుకు స్కూల్ ప్రిన్సిపాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన అరాచకం బిజెపి ప్రభుత్వ పాలనలోని మధ్యప్రదేశ్‌లో చోటుచేసుకుంది. ఆర్ఎస్ఎస్ విద్యార్థి విభాగం ఏబీవీపీ ఒత్తిడితో పోలీసులు ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

గుణ పట్టణంలోని వందన కాన్వెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ కేథరిన్ వటోలీపై కొత్వాలీ పోలీస్ స్టేషన్‌లో బిఎన్ఎస్ సెక్షన్ 196, సెక్షన్ 229 కింద కేసు నమోదు చేశారు. ఈ సంఘటన గురించి స్థానికులు, పాఠశాల సిబ్బంది వెల్లడించిన వివరాల ప్రకారం ఇటీవల విద్యార్థులతో అసెంబ్లీ నిర్వహించారు. నలుగురు హౌస్ కెప్టెన్లలో ఇద్దర్ని తమ నాయకత్వ నైపుణ్యాలను ప్రదర్శించే విధంగా ప్రసంగించాలని ఉపాధ్యాయులు సూచించారు. ఒక విద్యార్థి హిందీలో తన ప్రసంగాన్ని ప్రారంభించాడు. సిస్టర్ కేథరిన్ ఇంగ్లీష్‌లో ప్రసంగించాలని విద్యార్థికి తెలిపారు. ఇది పాఠశాలలో గతంలో ఇచ్చిన సూచనే. ఈ సూచనతో విద్యార్థి ప్రసంగించకుండా తమ తరగతికి వెళ్లిపోయాడు.

'హిందీలో మాట్లాడినందుకు విద్యార్థుల నుంచి మైక్ లాక్కున్నారు' అనే శీర్షికతో ఒక హిందీ పత్రిక వార్త వచ్చింది. మతపరమైన మనోభావాలను దెబ్బతీశారని, హిందీని అవమానించారని ఎబివిపి కార్యకర్తలు పాఠశాల ముందు ఆందోళనకు దిగారు. పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రిన్సిపాల్‌పై వచ్చిన ఆరోపణలను పాఠశాల సీనియర్ సిబ్బంది ఒకరు ఖండించారు. ఇంగ్లీష్‌లో మాట్లాడాలని మాత్రమే చెప్పినట్లు వివరణ ఇచ్చారు. తమ సంస్థ ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తుందని చెప్పారు.

నామమాత్రపు ఫీజులు, నాణ్యమైన విద్య కారణంగా అనేకమంది తల్లిదండ్రులు తమ పాఠశాలను ఎంచుకుంటారని తెలిపారు. ఈ వందన కాన్వెంట్ స్కూల్‌ను మహిళలే నిర్వహిస్తుంటారు. ఇటీవలే 50వ వార్షికోత్సవాన్ని జరుపుకున్న ఈ పాఠశాల పూర్వ విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నతస్థానాల్లో సేవలందిస్తున్నారు.

ఇంజినీరింగ్‌లో అదనంగా 7,024 సీట్లకు అనుమతి

- మొదటి విడతలో మిగిలిన ఖాళీలు 22,753
- రెండో విడత కౌన్సెలింగ్‌లో అందుబాటులో 29,777 సీట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరంలో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం శుక్రవారం నుంచి రెండో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. రెండో విడతలో ఇంజినీరింగ్ కోర్సులకు సంబంధించి అదనంగా 7,024 సీట్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎప్‌సెట్ ఇంజినీరింగ్ మొదటి విడత కౌన్సెలింగ్‌లో 78,694 సీట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. 75,200 మంది అభ్యర్థులకు సీట్లు కేటాయించామని తెలిపారు. వారిలో 55,941 మంది ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేశారని పేర్కొన్నారు.

మొదటి విడతలో 22,753 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. రెండో విడత కౌన్సెలింగ్‌లో మొత్తం 29,777 సీట్లు అభ్యర్థులకు అందుబాటులో ఉన్నాయని వివరించారు. శనివారం ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని పేర్కొన్నారు. శని, ఆదివారాల్లో వెబ్‌ఆప్షన్లను నమోదు చేసేందుకు అవకాశముందని తెలిపారు. ఈనెల 31న రెండో విడత సీట్ల కేటాయింపు ఉంటుందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు https://tgeapcet. nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

ఇక పిండుడే..!

(మొదటిపేజీ తరువాయి)

కేటాయింపులు 1.7 శాతం నుంచి 1.1 శాతం, విద్యకు 3.75 శాతం నుంచి 2.61 శాతం, ఆరోగ్యానికి 1.91 శాతం నుంచి 1.85 శాతం, ఎరువుల సబ్సిడీకి 4.04 శాతం నుంచి 3.4 శాతానికి తగ్గిపోయాయి.

పెన్షన్ పద్దుకు కేటాయింపు మాత్రం ఎదుగూ బొదుగూ లేకుండా బడ్జెట్ వ్యయంలో 5.05 శాతంగానే ఉండిపోయింది. దీనికి భిన్నంగా వ్యవసాయం, అనుబంధ రంగాలకు కేటాయింపులు 1.3 శాతం నుంచి 3.1 శాతం, గ్రామీణాభివృద్ధికి 5.04 శాతం నుంచి 5.5 శాతానికి పెరిగాయి.

ఇవేనా ప్రభుత్వ ప్రాధాన్యతలు?

పేదల జీవితాలకు ఎంతగానో ఉపయోగపడుతున్న కీలక రంగాలకు కేటాయింపులను కుదించడాన్ని చూస్తుంటే ప్రభుత్వ బడ్జెట్ ప్రాధాన్యతలేమిటో అర్థమవుతుంది. దేశంలోని అత్యంత బలహీనులైన ప్రజలకు కీలకంగా ఉన్న మద్దతు వ్యవస్థలను బలహీనపరచడం ఆందోళన కలిగించే విషయం. ప్రభుత్వ సాయం అంతకంతకూ తగ్గిపోతుండడంతో సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. కీలక పద్దులకు కేటాయింపుల్లో ప్రభుత్వం పెడుతున్న కోతలను పరిశీలిస్తే అనేక కఠోర వాస్తవాలు కన్పిస్తాయి.

ఏ రంగానికైనా తగ్గుదలే

ఒకప్పుడు గ్రామీణ జనాభాకు ఉపాధి హామీ చట్టం మూలస్తంభంగా ఉండేది. 2015-16 బడ్జెట్‌లో దీనికి 2.09 శాతం నిధులు కేటాయించగా 2024-25 బడ్జెట్ అంచనాల్లో అది కేవలం 1.78 శాతంగానే ఉంది. ఇక వృద్ధాప్య పెన్షన్ పథకం, ఇందిరాగాంధీ జాతీయ దివ్యాంగ పెన్షన్ పథకం, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, అన్నపూర్ణతో కూడిన జాతీయ సామాజిక సహాయ కార్యక్రమానికి (ఎన్ఎస్ఏపీ) కూడా కేటాయింపులు 0.48 శాతం నుంచి 0.20 శాతానికి తగ్గిపోయాయి. ఎస్ఎస్ఏ, ఆర్ఎంఎస్ఏ, ఉపాధ్యాయ విద్యతో కూడిన సమగ్ర శిక్షా అభియాన్ కార్యక్రమానికి కేటాయింపులు 1.46 శాతం నుంచి 0.78 శాతానికి పడిపోయాయి.

అన్నదాతకు లభించని ఆసరా

మధ్యాహ్న భోజన పథకం స్థానంలో తీసుకొచ్చిన పీఎం పోషణ్ కార్యక్రమానికి 2015-16 బడ్జెట్‌లో 0.51 శాతం నిధులు కేటాయించగా 2024-25 బడ్జెట్ అంచనాల్లో అది 0.26 శాతానికి తగ్గింది.

రైతులకు సబ్సిడీపై ఎరువులు అందించేందుకు ఉద్దేశించిన పథకానికి కేటాయింపులు 1.23 శాతం నుంచి 0.93 శాతానికి, అన్నదాతకు ఎంతో కీలకమైన యూరియా సబ్సిడీని 2.82 శాతం నుంచి 2.47 శాతానికి తగ్గించారు.

అయితే దేశంలో రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్న నేపథ్యంలో వారికి ఆర్థికంగా భద్రత కల్పించే విషయంలో చేదోడువాదోడుగా నిలుస్తున్న పంటల బీమా పథకానికి కేటాయింపులను మాత్రం స్వల్పంగా 0.17 శాతం నుంచి 0.30 శాతానికి పెంచారు. రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం అందించేందుకు 2019లో ప్రారంభించిన పీఎం కిసాన్ కార్యక్రమానికి 2019-20లో 1.8 శాతం బడ్జెట్ కేటాయింపులు జరపగా 2024-25లో 1.2 శాతం మాత్రమే కేటాయించారు.

ఆరోగ్యం, ఉపాధి కల్పనకు కూడా...

ఆరోగ్య రక్షణకు ఉద్దేశించిన ప్రధానమంత్రి స్వాస్థ్య యోజన పథకానికి కూడా కేటాయింపులు 0.09 శాతం నుంచి 0.05 శాతానికి తగ్గాయి. దేశంలో నిరుద్యోగ రేటు పెరుగుతున్నప్పటికీ ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమానికి బడ్జెట్ కేటాయింపులను 0.07 శాతం నుంచి 0.05 శాతానికి కుదించారు.

ప్రధాని మాత్రం లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పించామని చెప్పుకుంటున్నారు.

ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్నా అవకాశమివ్వండి

- స్థానిక సంస్థల్లో పోటీకి అనుమితించకపోవడం సరిగాదు
- మంత్రి సీతక్కకు 1995 చట్టం రద్దు కమిటీ అధ్యక్షులు అభిమాన్ గాంధీ నాయక్ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలున్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలనీ, దానికి అడ్డుగా ఉన్న 1995 చట్టాన్ని రద్దు చేయాలని 1995 చట్టం రద్దు కమిటీ అధ్యక్షులు అభిమాన్ గాంధీ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి దనసరి అనసూయ(సీతక్క)కు గాంధీనాయక్ వినతిపత్రం అందజేశారు. మున్సిపాల్టీల్లో ప్రత్యేక జీవో ద్వారా ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్న వారిని పోటీచేసేందుకు అనుమతి ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. గ్రామపంచాయతీల్లోనూ దాన్ని అమలు చేయాలని కోరారు. అపారమైన రాజకీయ అనుభవం ఉన్నప్పటికీ ఆ చట్టం వల్ల తాము రాజకీయాలకు దూరమవుతున్నామని వాపోయారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తానని సీతక్క వారికి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇట్టడి లింగారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, గొడిశాల నవీన్, రాజ్‌కుమార్, కొండ సమ్మయ్య, కిషన్‌నాయక్, బుక్యా వెంకట్, బిచ్చ, తదితరులు పాల్గొన్నారు.

SOUTHERN MAGNESIUM AND CHEMICALS LIMITED
CIN: L27109TG1985PLC005303
Regd. Off: Deccan Chambers, 5th Floor, 6-3-666/B, Somajiguda, Hyderabad - 500 082.
30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు (రూ. లక్షల్లో)

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	31.03.2024 ఆడిట్‌చేసినవి	30.06.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31.03.2024 ఆడిట్‌చేసినవి
I	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	600.88	274.97	141.93	981.09
II	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపు ఐటెంలకు ముందు)	237.59	101.75	65.84	444.74
iii.	మినహాయింపుగల ఐటంలు	-	-	-	-
iv.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్నుకు ముందు మినహాయింపుగల ఐటంల తరువాత)	237.59	101.75	65.84	444.74
	ప్రస్తుత పన్ను వ్యయాలు	59.92	25.88	18.32	112.12
	గతించిన సంవత్సరాలకు సంబంధించినది	-	-	-	-
	వాయిదా పన్ను	(0.13)	(0.50)	(0.01)	(0.42)
v.	కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	177.80	76.37	47.53	333.04
vi.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	177.80	76.37	47.53	333.04
vii.	ఈక్విటీ వాటా మూలధనం	30,00,000	30,00,000	30,00,000	30,00,000
viii.	ఈక్విటీ వాటా ఒక్కింటికి రాబడి-(వార్షికం కానిది) ఎ) బేసిక్:	5.93	2.55	1.58	11.10
	బి) డైల్యూటెడ్:	5.93	2.55	1.58	11.10

గమనికలు:
పై ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 26.07.2024న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
... www.bseindia.com ... www.southernmagnesium.com ...
బోర్డు ఆఫ్ డైరెక్టర్ల కొరకు & తరఫున
Southern Magnesium & Chemicals Ltd
సం/-
ప్రదేశం: హైదరాబాద్
తేది: 26-07-2024



ఐయామ్ వాట్ ఐయామ్ పుస్తకాన్ని ఆవిష్కరించిన సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రముఖ సంఘసేవకురాలు, ప్రజ్వల సేవా సంస్థ నిర్వాహకురాలు డాక్టర్ సునీతా కృష్ణన్ రాసిన 'ఐయామ్ వాట్ ఐయామ్' పుస్తకాన్ని మంత్రి సీతక్క ఆవిష్కరించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బేగంపేటలో గల పార్క్ గ్రీన్ హోటల్‌లో జరిగిన పుస్తకావిష్కరణ సభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ..హ్యూమన్ ట్రాఫికింగ్‌లో చిక్కుకున్న అమ్మాయిలను కాపాడిన సునీతా కృష్ణన్ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శనీయమని కొనియాడారు. లైంగిక దాడులకు గురైన వారు కుంగిపోకుండా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపడం సునీతా కృష్ణన్ గొప్పతనమని ప్రశంసించారు. ఆమెను తాను స్ఫూర్తిగా తీసుకుంటానన్నారు. ఎంతో మంది అమ్మాయిలకు కొత్త జీవితాన్ని ఇచ్చి ఆమె పలు అంతర్జాతీయ, జాతీయ సంస్థలకు రోల్‌మోడల్‌గా ఎదిగిన తీరును గుర్తుచేశారు. ఆమె పోరాటాలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ కూడా పాల్గొన్నారు.

మరో 30వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్

- ఇప్పటికే 30 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలిచ్చాం
- ఫైర్‌మెన్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి
- జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాల భర్తీ
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తాం
- సహేతుకమైన సమస్యలు పరిష్కరిస్తామని హామీ
- నిరసనలు, ఆందోళనలు వద్దని హితవు



నవతెలంగాణ-గండిపేట్

రాష్ట్రంలో ఏడాదిలోపు 60వేల ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగుల పట్ల తమ చిత్తశుద్ధిని చాటుకుంటామని, ప్రభుత్వం ఏర్పడిన 90 రోజుల్లోనే 30వేల ఉద్యోగాలకు నియామకపత్రాలు అందజేశామని, మరో 30వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చినట్టు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రతి ఖాళీని జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందని మరోమారు స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నార్సింగి మున్సిపాలిటీ గౌలిదొడ్డిలోని తెలంగాణ ఫైర్ సర్వీసెస్ అండ్ సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో శుక్రవారం నిర్వహించిన ఫైర్‌మెన్ పాసింగ్ అవుట్ పరేడ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా సీఎం గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు.

గతంలో 30 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు అందుకున్న వారిలో 483 మంది ఫైర్‌మెన్లు, 155 మంది డ్రైవర్ ఆపరేటర్స్ ఉన్నారని, వారిప్పుడు కఠిన శిక్షణ కూడా పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారికి సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. నిరుద్యోగ యువకుల్లో విశ్వాసం కల్పించడమే ప్రాధాన్యతగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. యువత పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా ప్రాణాలను లెక్కచేయకుండా అగ్నిమాపక సిబ్బంది ముందుండి ప్రజలను కాపాడతారని కొనియాడారు. ఉద్యోగాల్లో 90 శాతం మంది గ్రామీణ ప్రాంతాల వారు ఉండటం సంతోషకరమన్నారు. నిరుద్యోగుల సహేతుకమైన సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని, మంత్రులు, ఉన్నతాధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని అన్నారు. ఎవరూ నిరసనలు, ఆందోళనలు చేయాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా వైద్యా రంగాలకు పెద్దపీట వేశామన్నారు.

వ్యవసాయ రంగాన్ని మరింత పటిష్టం చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగానే వ్యవసాయం, విద్యా రంగాలను అధిక నిధులు కేటాయించినట్టు చెప్పారు. ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం యజమానిగా ఉంటుందన్నారు. వారి బాగోగులను చూసుకోవడానికి ప్రతి నెలా మొదటి తేదీనే జీతాలు పడేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, పోలీసు, అగ్నిమాపక శాఖ ఉన్నతాధికారులు, సింగిల్ విండో చైర్మెన్ రామ్ దాస్‌ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు నాయకులు మలాకి రత్నం, మల్లేష్ యాదవ్, ఆంజనేయులు, సాగర్‌గౌడ్, యాదగిరి, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) సింగరేణి పరిరక్షణ యాత్ర

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేణికి నేరుగా కేటాయించాలనీ, వేలం పాటను ఆపాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈనెల 29 నుంచి సింగరేణి పరిరక్షణ యాత్రను చేపడుతున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య చెప్పారు. ఆదేరోజు ఉదయం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో తమ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం యాత్రను ప్రారంభిస్తారని అన్నారు. వచ్చేనెల ఐదో తేదీ వరకు ఎనిమిది రోజులపాటు ఈ బస్సుయాత్ర కొనసాగుతుందనీ, కొత్తగూడెంలో ముగింపు సభ ఉంటుందని వివరించారు. ఈ యాత్రకు తాను నాయకత్వం వహిస్తాననీ, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, పి ఆశయ్య సభ్యులుగా ఉంటారని చెప్పారు. సింగరేణి పరిరక్షణ యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం హైదరాబాద్‌లోని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి జ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా సింగరేణి ప్రాంతంలోని శ్రావణపల్లి బొగ్గుబ్లాకుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వేలంపాట నిర్వహిస్తున్నదని చెప్పారు. కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి దాన్ని ప్రారంభించారని అన్నారు. బొగ్గు గనుల తవ్వకాల కోసమే సింగరేణి సంస్థ ఏర్పడిందని గుర్తు చేశారు. చౌకగా విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగపడే బొగ్గును ఇస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వనరులను సమకూరుస్తున్నదని వివరించారు. సింగరేణి సంస్థను నీరుగార్చి, దాన్ని దెబ్బతీసేలా బొగ్గుబ్లాకులను వేలంపాటను నిర్వహిస్తున్నారని విమర్శించారు. ప్రయివేటు సంస్థలకు బొగ్గుబ్లాకులను కేటాయిస్తే సింగరేణి నిర్వీర్యమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రావణపల్లి బొగ్గు బ్లాకును నేరుగా సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో రెండు బొగ్గుబ్లాకులను ప్రయివేటువారికి అప్పగించారని చెప్పారు. కార్మికులను, ప్రజలను చైతన్యవంతం చేయడానికే సింగరేణి పరిరక్షణ యాత్రను చేపడుతున్నామని వివరించారు.

సింగరేణి ప్రయివేటీకరణ దిశగా ప్రభుత్వాల నిర్ణయాలు

తెలంగాణకు చెందిన కిషన్‌రెడ్డి కేంద్ర గనుల శాఖ మంత్రిగా ఉండడం వల్ల సింగరేణిని కాపాడుకోవడం సులభమని అందరూ భావిస్తారని వీరయ్య అన్నారు. రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలున్నారని చెప్పారు. వారంతా ప్రజల ఆశలను అడియాశలు చేశారని విమర్శించారు. మోడీని మోయడానికే ఉన్నారు తప్ప ఓట్లేసిన ప్రజల ప్రయోజనాలను కాపాడ్డం లేదన్నారు. సింగరేణిని ప్రయివేటీకరించబోమంటూ కిషన్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. కేంద్రానికి 49 శాతం, రాష్ట్ర ప్రభుత్వానికి 51 శాతం వాటా ఉందన్నారు. కానీ కేంద్రం ఏకపక్షంగా సింగరేణికి బొగ్గు బ్లాకులను కేటాయించకుండా ప్రయివేటు వారికి అప్పగించేందుకు వేలం పాటను నిర్వహిస్తున్నదని వివరించారు. దాని వల్ల సింగరేణి నష్టాలబాట పడుతుందనీ, ఉద్యోగులకు జీతాలివ్వలేని పరిస్థితి దాపురిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా అలాగే ఉన్నా సింగరేణి సంస్థ మూతపడుతుందని వివరించారు. ఆ సంస్థ నడవాలంటే ప్రయివేటు సంస్థలకు అప్పగించాలంటూ ప్రభుత్వాలు నిర్ణయం తీసుకుంటాయని అన్నారు. సింగరేణి ప్రయివేటుపరం అవుతుందనీ, కార్మికులు రోడ్డున పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. పోరాట చరిత్ర ఉన్న తెలంగాణ ప్రజలు, కార్మికులు కన్నెర్రజేసి సింగరేణిని కాపాడుకోవాలని కోరారు. శ్రావణపల్లి బొగ్గుబ్లాకును సింగరేణికి కేటాయించాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రాన్ని కోరుతున్నారని చెప్పారు. ఇంకోవైపు వేలంపాటలో రాష్ట్ర ప్రభుత్వం పాల్గొంటున్నదనీ, సాక్షాత్తూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరయ్యారని గుర్తు చేశారు. ఇంతకంటే అన్యాయం మరొకటి లేదనీ, వేలంపాటలో పాల్గొనడం నేరమని విమర్శించారు. ఈ తప్పును రాష్ట్ర ప్రభుత్వం సరిదిద్దుకోవాలని సూచించారు. వేలంపాటను రద్దు చేయాలనీ, శ్రావణపల్లి బొగ్గుబ్లాకును సింగరేణికే కేటాయించాలంటూ కేంద్రం వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు.

కోర్టుల్లో పెండింగ్‌లో 5 కోట్లకు పైగా కేసులు

- యూపీ దిగువ కోర్టులలో గరిష్టంగా 1.18 కోట్లు
- కేంద్రం సమాచారం



న్యూఢిల్లీ : భారత్‌లోని న్యాయస్థానాల్లో కోట్లాది కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. లోక్‌సభలో కేంద్రం ఇచ్చిన లిఖితపూర్వక సమాధానం ప్రకారం.. దేశవ్యాప్తంగా వివిధ కోర్టుల్లో ఐదు కోట్లకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. యూపీలోని సబార్డినేట్ కోర్టులలో గరిష్టంగా 1.18 కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. సుప్రీంకోర్టులో 84,045 కేసులు పెండింగ్‌లో ఉండగా, వివిధ హైకోర్టుల్లో 60,11,678 పెండింగ్‌లో ఉన్నాయని న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తెలిపారు. జిల్లా, సబార్డినేట్ కోర్టులలో అత్యధికంగా 4,53,51,913 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి తెలిపారు. ఫిజికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సపోర్టింగ్ కోర్ట్ స్టాఫ్ లభ్యత, ఇమిడి ఉన్న వాస్తవాల సంక్లిష్టత, సాక్ష్యాధారాల స్వభావం, బార్, ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీలు, సాక్షులు, లిటిగేట్‌లతో సహా వాటాదారుల సహకారంతో సహా అనేక కారణాలు కేసుల పెండింగ్‌కు దారితీస్తున్నాయని మేఘవాల్ చెప్పారు. కేసుల పరిష్కారంలో జాప్యానికి దారితీసే ఇతర అంశాలు వివిధ రకాల కేసుల పరిష్కారానికి కోర్టులు నిర్దేశించిన కాలపరిమితి లేకపోవటం, తరచూ వాయిదాలు వేయటం, విచారణ కోసం పర్యవేక్షించటానికి, ట్రాక్ చేయటానికి, కేసులను పర్యవేక్షించటానికి తగిన ఏర్పాట్లు లేకపోవటమని మంత్రి తెలిపారు.

ధరణి స్థానంలో కొత్త చట్టం

- శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు
- రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత సంప్రదింపులు
- సమస్యల అధ్యయనానికి పైలట్ ప్రాజెక్టుగా ఓ మండలం ఎంపిక : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"ధరణితో తలెత్తుతున్న సమస్యల శాశ్వత పరిష్కారానికి మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరముంది. ఎన్నో ఏండ్లుగా ఉన్న ఈ సమస్యను సులభంగా పరిష్కరించలేం. భూ సమస్యలు నానాటికీ ఎక్కువవుతున్న నేపథ్యంలో విస్తృత సంప్రదింపులు, అఖిలపక్ష భేటీ తర్వాత సమగ్ర చట్టం రూపొందిస్తాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ధరణి సమస్యలు, పరిష్కార మార్గాలపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఒకప్పు డు గ్రామ స్థాయిలో అందుబాటులో ఉండే రికార్డుల మార్పు క్రమంగా మండల, జిల్లా కేంద్రాలకు ఆ తర్వాత రాష్ట్ర స్థాయికి బదలాయించడంతో భూ సమస్యల పరిష్కారానికి అప్పీలు చేసుకునే అవకాశం లేకుండా పోయిందని సీఎం అన్నారు. గత సర్కార్ చేపట్టిన ధరణి పోర్టల్‌తో గ్రామ, మండల స్థాయిలో ఏ సమస్యకు పరిష్కారం లేకుండా పోయిందని అభిప్రాయపడ్డారు. భూమికి సంబంధించిన మొత్తం అధికారాలు జిల్లా కలెక్టర్లకు అప్పగించడంతో సమస్యలు పరిష్కారం కావడం లేదని పేర్కొన్నారు. కలెక్టర్లు తీసుకునే ఏ నిర్ణయాన్ని ప్రశ్నించే అవకాశం లేకుండా ధరణిని రూపొందిం చారని సీఎం వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో భూ సమస్యల పరిష్కారా నికి ధరణి కమిటీ ఆధ్వర్యంలో విస్తృత సంప్రదిం పులు, ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిం చనున్నట్టు తెలిపారు. అలాగే రాష్ట్రంలోని అన్ని పార్టీలతో అఖిలపక్ష భేటీ ఏర్పాటు చేసిన తర్వాతే సమగ్ర చట్టం తీసుకురానున్నట్టు సీఎం పేర్కొ న్నారు. భూదాన్, పోరంబోకు, బంచరాయి, ఇనాం, కాందిశీకుల భూ సమస్యలున్న ఓ మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసి అధ్యయనం తర్వాత సమగ్ర నివేదిక రూపొందిస్తే వాటిపై పూర్తి స్పష్టత ఏర్పడుతుందని అభిప్రాయ పడ్డారు. అవసరమైతే వీటన్నింటిపై శాసనసభలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, మాజీ మంత్రి జానా రెడ్డి, ధరణి కమిటీ సభ్యులు కోదండరెడ్డి, సునీల్ కుమార్, రేమండ్ పీటర్, మధుసూదన్, పాల్గొన్నారు.

నేడు నిటి ఆయోగ్ పాలకమండలి భేటీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులతో నేడు (శనివాం ్ం) నిటి ఆయోగ్ తొమ్మిదో గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలకు చెందిన ఎనిమిది మంది ముఖ్యమంత్రులు దూరంగా ఉండను న్నారు. కేంద్ర బడ్జెట్‌లో వివక్ష చూపడం, రాష్ట్రాల హక్కులు కాలరాయడాన్ని నిరసిస్తూ ఆయా రాష్ట్రాల సీఎంలు ఈ నిర్ణయం తీసుకున్నారు. కాగా ఈ సమావేశానికి ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలకు చెందిన ఏడుగురు ముఖ్యమంత్రులు హాజరు కావడం లేదని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ తీరును తప్పుపడుతూ వారు ఈ నిర్ణయం తీసుకు న్నారు. అయితే హాజరు కాలేమని ప్రకటించిన వారిలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్య మంత్రులు ఏ.రేవంత్ రెడ్డి (తెలంగాణ), సిద్ద రామయ్య (కర్నాటక), సుఖ్వీందర్ సింగ్ సుఖ్ (హిమాచల్‌ప్రదేశ్) ఉన్నారు. అలాగే తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ కూడా నీటి ఆయోగ్ సమావేశానికి రావడం లేదని ప్రకటించారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ మద్యం స్కాం కేసులో తీహార్ జైల్‌లో ఉండటం వల్ల హాజరుకాలేరు. అలాగే పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిటి ఆయోగ్ సమావేశానికి హాజరుకారని వార్తాలు వచ్చాయి. ఆమె మాత్రం తాను నిటి ఆయోగ్ సమావేశానికి హాజరు అవుతానని, సమావేశంలోనే నిరసన తెలుపుతానని ప్రకటించారు.విక్షిత్ భారత్ ఏ2024 విజన్‌ని ముందుకు తీసుకెళ్లేందుకు నిటి ఆయోగ్ తొమ్మిదో పాలక మండలి సమావేశం శనివారం రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరగనుంది. 'ఈజ్ ఆఫ్ లివింగ్ పై దష్టి సారించి, భవిష్యత్తు అభివృద్ధిపై దృష్టి పెట్టండి' అనే నినాదంతో ఈ సమావేశం జరగనుంది. విక్షిత్ భారత్ ఏ 2047లో విజన్ డాక్యుమెంట్ కోసం అప్రోచ్ పేపర్‌పై గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం చర్చిస్తుంది. ఈ సమావేశం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య భాగస్వామ్య పాలన, సహకారాన్ని పెంపొందించడం. ప్రభుత్వ జోక్యాల మెకానిజమ్‌లను బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ, పట్టణ జనాభా రెండింటికీ జీవన నాణ్యతను మెరుగుపరచడానికి ఉపయోగడుతుంది' అని నిటి ఆయోగ్ పేర్కొంది. ఈ సమావేశంలో విక్షిత్ భారత్ ఏ2047 లక్ష్యాన్ని సాధించడంలో రాష్ట్రాల పాత్రపై వివరణాత్మక చర్చలు కూడా జరుగుతాయని తెలిపింది.దేశం జీడీపీ 5 ట్రిలియన్ల అమెరికన్ డాలర్లు దాటడం, 2047 నాటికి 30 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను చేరుకోవాలనే ఆకాంక్షతో ప్రపంచంలోని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే మార్గంలో ఉంది. 2047 నాటికి 'విక్షిత్ భారత్' విజన్‌ను సాధించడానికి కేంద్ర, రాష్ట్రాల మధ్య సహకార విధానం అవసరం. 9వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం ఈ విజన్ కోసం రోడ్‌మ్యాప్‌ను రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్రం, రాష్ట్రాల మధ్య టీమ్‌వర్క్‌ను 'టీమ్ ఇండియా'గా ప్రోత్సహిస్తుందని నిటి ఆయోగ్ పేర్కొంది.నిటి ఆయోగ్ పాలక మండలి 2023 డిసెంబర్ 27-29 మధ్య జరిగిన మూడో జాతీయ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల కాన్ఫరెన్స్ సిఫార్సులపై దష్టి సారిస్తుంది. 'ఈజ్ ఆఫ్ లివింగ్' అనే విస్తృతమైన థీమ్ కింద, ప్రధాన కార్యదర్శుల మూడో జాతీయ సదస్సులో సిఫారసులు చేయబడ్డాయి.

నిటి ఆయోగ్ ఎజెండా

- **తాగునీరు** : యాక్సెస్, పరిమాణం, నాణ్యత
- **విద్యుత్**: నాణ్యత, సామర్థ్యం, విశ్వసనీయత
- **ఆరోగ్యం**: యాక్సెసిబిలిటీ, స్థోమత, సంరక్షణ నాణ్యత
- **పాఠశాల విద్య** : అందుబాటులో, నాణ్యత
- **భూమి, ఆస్తి** : యాక్సెసిబిలిటీ, డిజిటలైజేషన్, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్

అలాగే సైబర్ సెక్యూరిటీ, వెనుకబడిన జిల్లాలు, బ్లాక్‌ల కార్యక్రమం, రాష్ట్రాల పాత్ర, పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ (ఏఐ) గురించి చర్చించడానికి ప్రత్యేక సెషన్‌లు కూడా నిర్వహించామని నిటి ఆయోగ్ తెలిపింది. వీటిని ప్రధాన కార్యదర్శుల 3వ జాతీయ సదస్సులో కూడా చర్చించారు. నిటి ఆయోగ్‌కి ప్రధానమంత్రి చైర్‌పర్సన్‌గా ఉన్నారు.

భూసమస్యను పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్

- కూలీల భరోసాకు నిధులు లేని రాష్ట్ర బడ్జెట్
- అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం: ప్రధాన కార్యదర్శి బి.వెంకట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భూమిలేని పేదలకు ప్రభుత్వ భూములను, పోడు భూములను పంపిణీ చేయడం ఇళ్ల స్థలాలు కేటాయించడం వంటి భూ సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో విస్మరించాయని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ విమర్శించారు. వ్యవసాయ కూలీలకు సంబంధించి ఆర్భాటంగా ప్రచారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్లో నామమాత్రపు నిధులను కేటాయించటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.



ప్రజా పంపిణీ వ్యవస్థను నీరుగార్చారని వెంకట్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ఉపాధికి కేంద్రం అదనపు నిధులు కేటాయించేలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మ్యాచింగ్ గ్రాంట్‌గా 10 శాతం నిధులను కేటాయించాల్సి ఉన్నా... ఒక్క పైసా కేటాయించకపోవడం దారుణమన్నారు. కేంద్రం కేటాయించిన నిధుల్లో ఎక్కువ భాగం గత బకాయిలకే పోయే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా నాలుగు నెలలకు పైగా చేసిన పనికి కూలీలకు బకాయిలు చెల్లించ లేదని గుర్తుచేశారు. పని దినాలను పెంచుతామనీ, రోజు కూలీ కూడా రూ. 400 ఇస్తామన్నారు. నియోజకవర్గానికి 3,500 చొప్పున రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇండ్లు కట్టిస్తామని చెప్పిన ప్రభుత్వం అందుకోసం బడ్జెట్లో కేటాయించిన రూ. 8,424 కోట్లు ఏ మూలకు సరిపోవని విమర్శించారు. వ్యవసాయ కూలీలకు కూలి భరోసా కింద రూ.902 కోట్లు బడ్జెట్లో చూపారని రాష్ట్రంలో ఎంతమంది వ్యవసాయ కార్మికులు ఉన్నారనే లెక్క ప్రకటించలేదని తప్పుపట్టారు. పింఛన్లను రూ.4 వేలకు పెంచుతామని వాగ్దానం చేసి బడ్జెట్లో ఒక పైసా కేటాయించలేదనీ, కౌలు రైతులకు రూ.15 వేలు భరోసా ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ బడ్జెట్లో వారి పేరే ఉచ్చరించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద నీతికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. మహిళలకు 2500 రూపాయలు ప్రకటనకే పరిమితం చేశారని ఎద్దేవా చేశారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే లోపల ఈ అంశాలపై పునర్‌పరిశీలన చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు పాల్గొన్నారు.

భారత్‌లో మైనారిటీల మీద హింస, వివక్షపై యూఎన్ మానవ హక్కుల సంఘం ఆందోళన

న్యూఢిల్లీ : ఐక్యరాజ్యసమితి(యూఎన్) మానవ హక్కుల కమిటీ భారత్‌లో ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులతో సహా మైనారిటీ సమూహాలు ఎదుర్కొంటున్న హింస, వివక్ష గురించి ఆందోళన వ్యక్తం చేసింది.

వారిపై అటువంటి వివక్షను నిషేధించటానికి సమగ్ర చట్టం కోసం పిలుపునిచ్చింది. అలాగే, భారత్‌లో షెడ్యూల్డ్ కులాలు(ఎస్సీ), షెడ్యూల్డ్ తెగ(ఎస్టీ)లు, ఎల్జీబీటీఐ ప్రజల పైనా జరుగుతున్న వివక్ష, హింస గురించి యూఎన్ కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. క్రొయేషియా, హొండురాస్, ఇండియా, మాల్దీవులు, మాల్టా, సురినామ్, సిరియన్ అరబ్ రిపబ్లిక్‌లపై తన తాజా సెషన్‌లో ఏడు దేశాలను పరిశీలించిన తర్వాత నిపుణుల సంఘం ఒక నివేదికలో ఈ వ్యాఖ్యలు చేసింది. పౌర, రాజకీయ హక్కులపై అంతర్జాతీయ ఒడంబడిక అమలుపై నిపుణుల సంఘం ఆందోళనలు, సిఫారసులు, ఇతర అంశాలతోపాటు, దేశాలలో ఈ నివేదిక తెలియజేస్తుంది.

వివక్షను నిషేధించే సమగ్ర చట్టాన్ని, సాధారణ ప్రజలలో అవగాహన పెంచటానికి, పౌర సేవకులు, చట్టాన్ని అమలు చేసే అధికారులు, న్యాయవ్యవస్థ, సమాజ నాయకులకు వైవిధ్యం పట్ల గౌరవాన్ని పెంపొందించటానికి శిక్షణ ఇవ్వాలని నిపుణుల సంఘం భారత్‌కు పిలుపునిచ్చింది.



భారతదేశ సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం, ఇతర తీవ్రవాద వ్యతిరేక చట్టాలలోని కొన్ని నిబంధనలు ఒడంబడికకు అనుగుణంగా లేవని కూడా ఆందోళన వ్యక్తం చేసింది. ఈ చట్టం ప్రస్తుతం జమ్మూ కాశ్మీర్, నాగాలాండ్, మణిపూర్, అసోం, అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో అమలులో ఉంది. యునైటెడ్ స్టేట్స్ స్టేట్ డిపార్ట్‌మెంట్ 2023 ఇంటర్నేషనల్ రిలిజియస్ ఫ్రీడమ్ రిపోర్ట్‌ను విడుదల చేసిన దాదాపు ఒక నెల తర్వాత ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిటీ నివేదిక వచ్చింది. ఇది భారత్‌లోని మతపరమైన సంఘాల అణచివేతను హైలెట్ చేసింది.

త్వరలో ఎల్బీ స్టేడియంలో సీఎంకు కృతజ్ఞత సభ

- పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులతో నిర్వహణ
- వేం నరేందర్‌రెడ్డితో ఉపాధ్యాయ సంఘాల సమావేశం
- ఆగస్టు 15 తర్వాత డీఏ విడుదల
- విద్యాశాఖ అధికారులతో ప్రాధాన్యతల వారీగా సమస్యలపై చర్చ
- ఆ తర్వాత రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పదోన్నతులు పొందిన సుమారు 20 వేల మంది టీచర్లతో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రికి కృతజ్ఞత సభ, ఉపాధ్యాయుల సమ్మేళనాన్ని నిర్వహించాలని ప్రభుత్వం సూచన ప్రాయంగా నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖలో ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులను చేపట్టిన విషయం తెలిసిందే. వారితో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞత చెప్పే సమ్మేళనాన్ని నిర్వహించాలని భావించింది. సీఎం అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన తర్వాత దీన్ని నిర్వహించే అవకాశమున్నది. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రొఫెసర్ కోదండరామ్‌తో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ), ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో), తెలంగాణ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీటీజేఏసీ) ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు సమావేశమయ్యారు. ఉపాధ్యాయుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. వచ్చేనెల మూడున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు వెళ్లడానికి ముందే బదిలీలు, పదోన్నతులు సజావుగా నిర్వహించడంపై ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కలిసి ధన్యవాదాలు తెలుపుతారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించి విద్యాశాఖ అధికారులతో ముందు చర్చించాలని నిర్ణయించారు. ప్రాధాన్యతల వారీగా సమస్యలను క్రోడీకరించి అమెరికా పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వాటిని పరిష్కరించాలని కోరే అవకాశమున్నది.

ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేస్తాం : వేం నరేందర్‌రెడ్డి

రైతు రుణమాఫ పూర్తయిన వెంటనే ఆగస్టు 15 తర్వాత ఉపాధ్యాయ, ఉద్యోగులకు బకాయి ఉన్న డీఏ ప్రకటిస్తామని ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో వేం నరేందర్‌రెడ్డి వెల్లడించారు. ఒకటి లేదా రెండు డీఏలకు సంబంధించి సీఎం నిర్ణయం తీసుకుంటారని వివరించారు. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు సజావుగా నిర్వహించినందుకు ప్రభుత్వానికి ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు అభినందనలు తెలిపారు. బదిలీలు, పదోన్నతుల్లో ఏర్పడిన సమస్యలపై ఉన్న అప్పీళ్లను సత్వరమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వాటిని పరిష్కరించాలంటూ అధికారులను ఆదేశిస్తామని నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలని విజ్ఞప్తి చేయగా, వెంటనే డీజీపీకి విషయం చెప్పి కేసులను ఉపసంహరించాలంటూ ఆదేశించారని వివరించారు. పరిమిత సంఖ్యలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, అధికారులు సమావేశాన్ని నిర్వహించి సాధ్యాసాధ్యాలపై చర్చించాల్సి ఉంటుందని తెలిపారు. ఆ తర్వాత ముఖ్యమంత్రితో సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించుకుందామని వివరించారు. త్వరలోనే ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు చెప్పటానికి అపాయింట్‌మెంట్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. పాఠశాలల్లో పారిశుధ్య పనులు చేసేందుకు మహిళా సంఘాల వారి నుంచి నియమించి సరైన గౌరవ వేతనం చెల్లించాలని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కోరారు. పీఆర్సీపై కొంత సమయం తీసుకుని ఆర్థిక పరిస్థితిని చూసి ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేశారు.

పాఠశాలలకు ఉచిత విద్యుత్ పథకం వర్తింపజేయాలని సూచించారు. 317 జీవో బాధితుల సమస్య పరిష్కారం దిశగా మంత్రివర్గం చూస్తుందని వేం నరేందర్‌రెడ్డి వివరించారు. కోర్టు ఆటంకాలను తొలగించి మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలను చేయిస్తామనీ, వాటిలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కోసం సీఎం చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సమావేశంలో యూఎస్‌పీసీ, జాక్టో, టీటీజేఏసీకి చెందిన 40 ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సంపాదకీయం

పద్దులపై సుద్దులు...



మెరిసేదంతా బంగారం కాదన్న సంగతి అందరికీ తెలిసిందే. పాలకుల విధానాలు, వారు చెప్పే మాటలకు ఇది సరిగ్గా సరిపోతుంది. గత పదేండ్ల బీఆర్ఎస్ ఏలుబడి అయినా.. ఇప్పటి పాలన అయినా ఇందుకు మినహాయింపేమీ కాదు. ఇంకా చెప్పాలంటే దశాబ్దకాలంగా దేశాన్ని ఏలుతూ మొన్నటి బడ్జెట్‌లో తెలంగాణకు చిల్లి గవ్వ కూడా ఇవ్వని మోడీ సర్కార్‌కు పైసామెత నూటికి రెండొందలపాళ్లు అతుకుతుంది.

'బడ్జెట్ అనేది కేవలం అంకెల సమాహారం కాదు.. అది మన విలువల, ఆశల వ్యక్తీకరణ కూడా...' 2024 -25 ఆర్థిక సంవత్సరానికి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భంగా విత్తమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్య ఇది. నిజమే... ఉమ్మడి రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో అన్యాయం జరిగిందని తెలం గాణ ప్రజలు భావించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగానే స్వరాష్ట్రం ఏర్పాటైంది. పదేండ్ల కాలం గడిచిపోయింది. మరి నిజంగా ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాయా?

ఏకకాలంలో రుణమాఫీ చేస్తాం, రైతుబంధు(భరోసా)ను పెంచుతాం, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకూ ఆర్థిక సాయమందిస్తాం, పింఛన్లను రూ.4వేలకు పెంచుతామంటూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ గట్టిగానే మాటలు చెప్పింది. కానీ భట్టి గారి బడ్జెట్ ప్రసంగంలో మాత్రం ఆయా అంశాలకు కేటాయింపులు సరిగా లేకపోవటం గమనార్హం. పైగా అప్పులు, వాటికి వడ్డీలు, పేరుకు పోయిన బకాయిలు, కొత్త పథకాలకు నిధుల గురించి అడిగితే...'ఏం చెయ్య మంటారు మరి..?' అంటూ ఉప ముఖ్యమంత్రి ఉసూరుమంటూ సమాధాన మివ్వటం ఆశ్చర్యకరమే.

అని ఎవరికి వారు ప్రశ్నించుకోవాల్సిన సమయమిది. నియామకాలకు సంబంధించి అనేకానేక అక్రమాలు, అవకతవకలు చోటు చేసుకోవటంతో రాష్ట్రంలోని నిరుద్యోగ యువత గులాబీ పార్టీని ఇంటికి సాగనంపింది. నీళ్ల విషయంలో జరిగిన గోల్‌మాల్ అంతా కాళేశ్వరం నుంచి అసెంబ్లీ దాకా వరదై తాకింది. ఇప్పుడు మనం బడ్జెట్ ఊపులో ఉన్నాం కాబట్టి... నిధుల గురించి లోతైన విశ్లేషణ చేయాల్సిన అవసర ముంది. బడ్జెట్‌ను ప్రతిపాదించిన ప్రభుత్వ విధానాలను, దాంట్లో ఏమీ లేదంటూ కొట్టిపారేసిన ప్రతిపక్ష నేతల తీరునూ ప్రశ్నించాల్సిన ఆవశ్యకత ఉంది.

గత పదేండ్ల కాలంలో ఉన్నతాధికారులు చెప్పినా వినకుండా మనది ధనిక రాష్ట్రం, మిగులు రాష్ట్రమంటూ ఊదరగొట్టిన గులాబీ బాస్ ఆఖరికి సుమారుగా ఏడు లక్షల కోట్ల అప్పును మన నెత్తిన పెట్టిపోయారు. వాటికి వడ్డీల రూపంలో నెలకు మరో రూ.18 వేల కోట్లను అంటగట్టారు. సుమారు రూ.40 వేల కోట్ల మేర వివిధ రంగాలు, శాఖలకు బకాయిలు పేరుకుపోతే... వాటి గురించి కిమ్మనకుండా 'మీ సావు మీరు చావండం'టూ 'కారు' దిగి నెమ్మదిగా జారుకున్నారు. ఇప్పుడదే 'కారు సారు...' ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో 'ఠాఠ్.. బడ్జెట్ లేదు, గిడ్జెట్ లేదు.. ఇదంతా పొలిటికల్ స్పీచ్, ఒట్టి గ్యాస్, అంతా ట్రాష్...' అంటూ శాసనసభ మీడియా పాయింట్ వేదికగా ఒంటికాలి మీద శివాలెత్తారు. ఒకవైపు ఆర్థిక మంత్రి సభలో పద్దును ప్రతిపాదిస్తుండగానే, ఆయన చదవటం పూర్తి కాకుండానే నిబంధనలకు విరుద్ధంగా మాజీ సీఎం ఈ విధంగా 'మీడియా పాయింటెక్కటం' చూసి రాజకీయ విశ్లేషకులు విస్తుపోతున్నారు. గతంలో ఇదే తరహాలో అప్పటి ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ నేతలు మీడియాతో మాట్లాడేందుకు ప్రయత్నిస్తే పోలీసులు అడ్డుకున్నారు. వారిని అడుగు కూడా ముందుకు కదలనీయకుండా ఆపేశారు. ఈ నియమాలన్నీ ఈనాటి ప్రతిపక్ష నేతకు తెల్వదా..? ఇవన్నీ ఒక ఎత్తయితే బడ్జెట్‌ను చీల్చి చెండాడుతాం, విశ్వరూపం చూపిస్తాం, ప్రళయ గర్జన చేస్తామంటూ సినిమాల్లో బాలయ్యబాబులా డైలాగులు కొట్టటం మరీ విడ్డూరం. సుదీర్ఘ అనుభవమున్న రాజకీయ నాయకుడిగా, పదేండ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన నేతగా బడ్జెట్‌లోని అంశాలను శాస్త్రీయంగా, సహేతుకంగా, అర్థవంతంగా వివరించి, ప్రభుత్వ డొల్లతనాన్ని బయటపెట్టాల్సిన పెద్ద మనిషి బాహుబలి డైలాగులు కొడితే ఏం లాభం? ఇక్కడ కావాల్సింది విశ్వరూపాలు, ప్రళయ గర్జనలు కాదు.. అర్థవంతమైన చర్చలు, సమస్యలకు పరిష్కారాలు.

ఇక పద్దును ప్రవేశపెట్టిన సర్కారేమీ తక్కువేం తినలేదు. వివిధ రంగాలకు కేటాయింపులు భారీగానే ఉన్నా, ఖర్చు ఏ మేరకు ఉంటుందోనన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వివిధ వర్గ, ప్రజాసంఘాలు తమ తమ రంగాలకు కేటాయింపుల పట్ల పెదవి విరవడమే కాదు, ఆందోళనలకు పిలుపునివ్వటం గమనార్హం. ఏకకాలంలో రుణమాఫీ చేస్తాం, రైతుబంధు(భరోసా)ను పెంచుతాం, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకూ ఆర్థిక సాయమందిస్తాం, పింఛన్లను రూ.4వేలకు పెంచుతామంటూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ గట్టిగానే మాటలు చెప్పింది. కానీ భట్టి గారి బడ్జెట్ ప్రసంగంలో మాత్రం ఆయా అంశాలకు కేటాయింపులు సరిగా లేకపోవటం గమనార్హం. పైగా అప్పులు, వాటికి వడ్డీలు, పేరుకు పోయిన బకాయిలు, కొత్త పథకాలకు నిధుల గురించి అడిగితే...'ఏం చెయ్య మంటారు మరి..?' అంటూ ఉప ముఖ్యమంత్రి ఉసూరుమంటూ సమాధాన మివ్వటం ఆశ్చర్యకరమే. పదేండ్ల తెలంగాణ ఆర్థిక స్థితి గతులు, రుణ భారాల గురించి తెలుసుకోకుండానే కాంగ్రెస్ నేతలు ఇబ్బడి ముబ్బడిగా హామీలు ఇచ్చారని భావించాలా? అంటూ జనం బుగ్గలు నొక్కుకుంటున్నారు.

గులాబీ, హస్తం పార్టీల తీరిలా ఉంటే...ఢిల్లీ గద్దెనెక్కిన కమలనాథుల రీతి మరీ దుర్మార్గంగా ఉంది. 'చిన్నప్పుడు చింతకాయలమ్మి బతికినోడు, పెద్దయ్యాక ఆ కాయలేంటి వంకరటింకరగా ఉన్నాయంటూ' వంకలు పెట్టాడంట. ఆ తరహాలో దేశాన్ని అప్పుల ఊబిలో దింపి, జనంపై ఆర్థిక భారాలు మోపి, ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్ముతూ, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలంటూ ఊదరగొట్టి, వాటి సంగతే మరిచిన బీజేపీ నేతలు బండి సంజయ్, కిషన్‌రెడ్డి, ఏలేటి మహేశ్వరరెడ్డి రాష్ట్ర బడ్జెట్‌పై విశ్లేషణలు చేస్తూ విరుచుకుపడటం గురివింద చందంగా ఉంది. అందుకే సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చెప్పినట్టు 'నేతా నహీ.. నీతి బదలావో...' అంటే నేతలను కాదు, వారి విధానాలను మార్చాలి. తెలంగాణ కొంగు బంగారం సింగరేణి రక్షణకు సీపీఐ(ఎం) సన్నద్ధమవడం దాంట్లో భాగమే.

మెయిల్ @ నవతెలంగాణ

'మూడెకరాల భూపంపిణీ' ముందుకు సాగేనా!?

దళితుల జీవన స్థితిగతుల్లో మార్పు తేచ్చేందుకని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'దళితులకు మూడెకరాల భూపంపిణీ' మూన్నాళ్ల ముచ్చటగా మారింది. మూడెకరాల భూమిచ్చి విద్యుత్, బోరుబావులు ఏర్పాటు చేసి నిమ్న వర్గాల ఆత్మగౌరవాన్ని పెంచుతామని ప్రకటించిన పథకం ఆటకెక్కింది.గత సర్కార్ చెప్పినట్టు మెరుగైన సమాజం పక్కనబెడితే దళితుల జీవితాల్లో పెద్దగా మార్పులేమీ రాలేదు. గతంలోనే ఈ పథకం సరిగా అమలు చేయకపోవడం పట్ల అనేక విమర్శలు వచ్చాయి. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకంపై తన వైఖరిని ప్రకటించలేదు. తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల్లో దళితుల జనాభా ఎనభై లక్షల పైమాటే. మొత్తం రాష్ట్ర జనాభాలో దళితుల జనాభా ఇరవై మూడు శాతం. అరవై కులాలకు పదిహేను శాతం రిజర్వేషన్లు అమలవుతోంది. అయితే రాష్ట్రం ఆవిర్భవించాక అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా ఆరు వేల 242 కుటుంబాలకు 15వేల ఎకరాల భూమిని మాత్రమే పంపిణీ చేసినట్టు గణాంకాలను బట్టి తెలుస్తోంది.ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల్లో సాగుకు యోగ్యమైన భూమి కొనుగోలు చేసి ఇవ్వాలని ఉన్నప్పటికీ అందుకు భిన్నంగా సగానికి పైగా సాగుకు అనుకూలంగా లేని రప్పలు, రాళ్లు, బీడు భూములు పంపిణీ చేశారు.దీంతో దళితులు సాగు చేయకుండా పడావు పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. విభజనతో పది జిల్లాలు కాస్త ముప్పై మూడు జిల్లాలు ఏర్పాటు కావడంతో అమాంతం భూముల ధరలు అనూహ్యంగా పెరిగిన క్రమంలో దళితులకోసం భూములు కొనుగోలు చేయలేమని తెలంగాణ ఎస్సీ కార్పోరేషన్ ప్రకటించింది. దీంతో అట్టహాసంగా ప్రారంభించిన దళితులకు మూడెకరాల భూపంపిణీ అర్ధాంతరంగా ఆగిపోయింది. కాంగ్రెస్ అధికారం చేపట్టి ఏడు నెలలు కావస్తోంది. దళితులకు మూడెకరాలు భూపంపిణీపై నేటికీ ఒక విధాన ప్రకటన చేయలేదు. ఈ పథకం కొనసాగుతుందా? లేదా అనే విషయమై దళితుల్లో ఆందోళన నెలకొంది.

-గుర్రం రాంమోహన్ రెడ్డి,
7981018644

ఇంకెన్నాళ్లీ... నినాదాలు?



జి.తిరుపతయ్య

రాబోయే పంద్రాగస్టు 'థీం' (నినాదం)ను 'వికసిత్ భారత్'గా కేంద్రం తీర్మానించింది. గత వారం రోజుల ముందు 'ఒకల్ ఫర్ లోకల్' నినాదాన్ని బలంగా వినిపించాలని ఆర్థిక శాఖ యోచిస్తున్నట్లు కూడా తెలియవచ్చింది. కవులు, రచయితలు, మేధావులిచ్చే నినాదాలను స్ఫూర్తిగా తీసుకొని పాలకులు విధానాలను రూపొందించాలి, వాటిని సఫలీకృతం చేయాలి. పాలకులే నినాదాలు ఇస్తూపోతే ఇక ప్రజల కడుపుకిందికి నీళ్లెవరు తోస్తారు? గతంతో పోలిస్తే ప్రస్తుతం ఏర్పడిన ప్రభుత్వానికి మెజారిటీ తగ్గడానికి ప్రధాన కారణం ప్రజల సమస్యల పట్ల సరైన స్పందన లేదనేది స్పష్టం. ఇది గుర్తించకుండా ఇంకా నినాదాలతో కాలం గడపాలనుకోవడం మోసపూరితం, వారి నిస్సాహాయత. భారత్ వికసిస్తోందని నమ్మే వారు కింది అంశాలను కాస్త పరిశీలించాలి.

నెలసరి 20 వేలలోపు ఆదాయానికి అవకాశమున్న 2200 ఎయిర్‌పోర్ట్ హమాలీ (లోడింగ్ అన్‌లోడింగ్) పోస్టులకు 25వేల మంది అభ్యర్థులు ఎగబడ్డారు. దేశం నలుమూలల నుండి ముంబై ఎయిర్‌పోర్టుకు వీరందరూ తరలి వెళ్లారు. సదరు ఉపాధికి కావలసిన అప్లికేషన్ ఫారం కోసం గంటల తరబడి క్యూ లైన్‌లో నిలబడి తిండి నీరు లభించక అనేకమంది సొమ్మసిల్లి పోయారు. అయినా పట్టు వదలకుండా ఊపిరి బిగపట్టుకుని అప్లికేషన్ ఫారం కోసం క్యూ లైన్‌లో ముందుకు నడుస్తూ ఆర్గనైజర్ల నిర్లక్ష్యం వలన పెద్ద ఎత్తున తొక్కిసలాట జరిగి అనేకమంది ఆసుపత్రి పాలయ్యారు. అత్యంత పదునైన యువతలో నిరుద్యోగం తాండవిస్తోందనడానికి ఇది ఉదాహరణగా సరిపోదా? ఇలాంటి సమస్యను నివారించడానికి ప్రయత్నించకపోగా యూనియన్ హోమ్ మినిస్టర్ సమక్షంలోనే మధ్యప్రదేశ్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే "యువత డిగ్రీ సర్టిఫికెట్ల కోసం ప్రయత్నించకుండా మోటార్ సైకిల్ పంక్చర్ దుకాణం పెట్టుకుంటే బాగుపడతారని" ఎద్దేవా చేస్తూ సలహా ఇచ్చారు. పంక్చర్ల షాపులు పెట్టుకోవడం తప్పేమీ కాదు. కానీ



చదువుకోవాల్సిన అవసరం లేదని ప్రజాప్రతినిధి సలహా ఇస్తున్నారంటే అది వారి తెలివి తక్కువ తనమా, లేక ఉపాధి కల్పనలో తమ చేతగానితనాన్ని బయట పెట్టుకుంటున్నట్టా? చదువుకున్న వాళ్లలో డిగ్రీ స్థాయికి చేరలేని వాళ్లు 70 శాతం మంది ఉన్నారు. వీరంతా విరామమెరుగని ఉపాధికి ఆమడ దూరంలో ఉన్నారు. అలాంటి వారికి పంక్చర్ షాపు, సమోసా బండి లాంటి అనేక ప్రత్యామ్నాయ ఉపాధిని సూచించండి. దానికోసం ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయండి. కానీ డిగ్రీ స్థాయికి చేరుకోవడం కూడా తప్పే అనే అభిప్రాయాన్ని వ్యక్తపరిస్తే ఈ దేశ యువతను ఏ రకంగా ప్రోత్సహించినట్లౌతుంది? ఇలాంటి నినాదాలతో భారత్‌ను వికసింప చేయాలని చూస్తున్నారా?

18వ లోక్‌సభ కొలువు తీరగానే ప్రధానమైన ఎనిమిది క్యాబినెట్ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఉపాధి కల్పనపై ప్రతి సందర్భంలోనూ ఒక కమిటీ ఏర్పడుతుంది. ఈసారి ఉపాధి కల్పనపై ఏర్పడే కమిటీ పేరు మారుస్తూ 'నైపుణ్యం మరియు బతుకుదెరువు' (స్కిల్ అండ్ లైవ్లీ హుడ్) అనే పదాలను జోడించారు. ఇది అభినందనీయం. ఎందుకంటే భారత దేశంలో పెరుగుతున్న మానవ వనరులలో స్కిల్ డెవలప్‌మెంట్ సరిగా లేదని, దాని వలన బతుకుదెరువు కష్టమవుతుందన్న అంశాన్ని ఒప్పుకున్నందుకు. అయితే ఈ పేరు మార్పు కమిటీకే పరిమితం కాకుండా విద్యా విధానంలో, నైపుణ్యాలను ఒనగూర్చే విభాగాలలో విధానాలను రూపొందించినప్పుడే అది సాధ్యమవుతుంది.

యువతలో కొరవడిన నైపుణ్యం

18వ లోక్‌సభ కొలువు తీరగానే ప్రధానమైన ఎనిమిది క్యాబినెట్ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఉపాధి కల్పనపై ప్రతి సందర్భంలోనూ ఒక కమిటీ ఏర్పడుతుంది. ఈసారి ఉపాధి కల్పనపై ఏర్పడే కమిటీ పేరు మారుస్తూ 'నైపుణ్యం మరియు బతుకుదెరువు' (స్కిల్ అండ్ లైవ్లీ హుడ్) అనే పదాలను జోడించారు. ఇది అభినంద నీయం. ఎందుకంటే భారత దేశంలో పెరుగుతున్న మానవ వనరులలో స్కిల్ డెవలప్ మెంట్ సరిగా లేదని, దాని వలన బతుకుదెరువు కష్టమవుతుందన్న అంశాన్ని ఒప్పుకున్నందుకు. అయితే ఈ పేరు మార్పు కమిటీకే పరిమితం కాకుండా విద్యా విధానంలో, నైపుణ్యాలను ఒనగూర్చే విభాగాలలో విధానాలను రూపొందించినప్పుడే అది సాధ్యమవుతుంది. ఏటా 15 లక్షల మంది ఇంజినీరింగ్ పట్ట భద్రులు తయారవుతున్నారు. వీరందరిలో అత్యధికులకు క్యాంపస్ ప్లేస్మెంట్‌లు దొరకడం లేదు. చాలా ఆశ్చర్యకరమైన విషయమేమంటే 2022-23 సంవత్సరానికి ఇంజినీరింగ్ పట్టా పొందిన ఐఐటి ఉత్తీర్ణుల్లో 37 శాతం మందికి క్యాంపస్ ప్లేస్మెంట్లు రాలేదు! ఒక మూస పద్ధతిలో భారత యువతకు నైపుణ్యాభివృద్ధి చొప్పించబడుతుంది అని ఈ ఫలితాలు చెప్పకనే చెబుతున్నాయి. దీన్ని రివ్యూ చేసే కమిటీ తక్షణం కావాలి మనకి. ఇదిలా ఉండగా మెడికల్ 'పీజీ' ఎంట్రన్స్‌కు సంబంధించిన నీట్ పరీక్ష పత్రాలు లీకవడం, ఇదివరకే నిర్వహించవలసిన పరీక్ష వాయిదా పడటం, విద్యార్థులను వారి తల్లిదండ్రులను కలవరపెట్టడమే కాకుండా ఇంతటి ప్రతిష్టాత్మకమైన పరీక్ష నిర్వహణలో ఏర్పడుతున్న వైఫల్యాలు దేశ ప్రతిష్టను మసక బారుస్తున్నాయి. సాక్షాత్తు సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసి నిందితుల వివరాలు అడిగితే తప్ప అరెస్టులు జరగలేదు.

గొల్ల, కురుమల సంక్షేమానికి బడ్జెట్లో నిధులు కేటాయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గొర్రెల పెంపకం దారులకు, గొల్ల కురుమలకు మొండి చేయి చూపిందని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం (జీఎంపీఎస్) విమర్శించింది. ఈమేరకు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ ఒక ప్రకటన విడుదల చేశారు. రూ. 2.90 కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో గొల్ల కురుమలు, గొర్రెల పెంపకందార్లకు నయా పైస నిధులు కేటాయించలేదని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో రెండో విడత గొర్రెల పంపిణీని పూర్తి చేస్తామంటూ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చి ఆరు నెలలు గడిచినా పంపిణీ ప్రారంభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్లో నిధులు కేటాయించి ప్రారంభిస్తారనే ఆశతో ఎదురుచూస్తున్న వారికి మొండి చేయి చూపిందని విమర్శించారు. యాదవ కార్పొరేషన్‌కు రూ.50 కోట్లు కేటాయించినట్టు చూపుతున్నప్పటికీ ఆ నిధులు ఎలా ఖర్చు చేస్తారనే వివరణ లేదని తెలిపారు. ప్రస్తుతం పశుసంవర్ధక శాఖకు (పశుపోషణ, మత్స్యశాఖకు కలిపి) రూ.1,980 కోట్లు కేటాయించిందనీ, ఆ నిధులను ఆ శాఖల ఉద్యోగులు, సిబ్బంది వేతనాలకే పోతాయని గుర్తు చేశారు. మిగిలిన వాటిలో వెటర్నరీ యూనివర్సిటీకి, శాఖలోని సాధారణ నిర్వహణ ఖర్చులకు, పశువుల మందుల కొనుగోలుకు కూడా ఈ నిధులు సరిపోయే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. కొత్త పశువుల దావఖానాల నిర్మాణానికి నిధులు కేటాయించలేదని తెలిపారు. ఇక పశువులను ఏ విధంగా సంరక్షిస్తారో చెప్పాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులకు సవరణలు చేసి గొల్ల కురుమల సంక్షేమానికి పశుసంవర్ధక శాఖకు సరిపడా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గొర్రెల పంపిణీ పథకానికి కావాల్సిన నిధులు ఇచ్చి ఎప్పటి నుంచి ప్రారంభిస్తారో ఈ సమావేశాల్లోనే స్పష్టతనివ్వాలనీ, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

వీలైనంత త్వరగా ప్రమోషన్లు ఇవ్వండి

- మంత్రి కొండా సురేఖకు దేవాలయ ఉద్యోగుల సంఘం వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రూల్స్‌ను సవరించినందుకుగానూ దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండాసురేఖకు తెలంగాణ దేవాదాయశాఖ దేవాలయ ఉద్యోగుల సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రంగారెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు మంత్రి సురేఖని జూబ్లీహిల్స్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి, ప్రసాదాన్ని అందించి, వేదాశీర్వచనం చేశారు. సీనియారిటీ లిస్టును వీలైనంత త్వరగా సిద్ధం చేసి, ప్రమోషన్లు ఇవ్వాలని మంత్రిని కోరారు. తమ విన్నపానికి మంత్రి సురేఖ సానుకూలంగా స్పందించారనీ, త్వరలోనే ప్రమోషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

పార్కు పనులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-వనస్థలిపురం

బి.యస్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీలో జరుగుతున్న పార్కు పనులను కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పర్యవేక్షించారు. జీహెచ్ఎంసీ డీఈ దామోదర్ రావు, ఏఈ నరేందర్ తేజ, కాలనీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, విట్టల్ రెడ్డి, సికిందర్ రెడ్డి, బాకారం నరసింహారెడ్డి, సూర్య వర్ధన్ రెడ్డి, పద్మా రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అరవిం ద్ రెడ్డి, ముత్యంరావు, ప్రభాకర్ రెడ్డి, జంగయ్య, పురుషోత్తం రెడ్డి, సంజీవరెడ్డి, చంద్రయ్య, నారాయణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలను చుట్టిన తిప్పతీగ



నవతెలంగాణ-కొత్తపేట్

కొత్తపేట్ న్యూ మారుతి నగర్ నుంచి సత్యా నగర్ వెళ్లే దారిలో రోడ్ నెంబర్ 12 వద్ద గల విద్యుత్ స్తంభాలకు, విద్యుత్ తీగలకు తిప్పతీగ చుట్టేసింది. దీనివలన మాటిమాటికి కరెంటు పోవడం, ట్రిప్ అవ్వడం ట్రాన్స్ఫార్మర్ పేలడం జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. అలాగే వర్షాకాలం కారణంగా చుట్టు పక్కల సర్క్యూట్ అయ్యే అవకాశం చాలా ఉందని, కావున అధికారులు పట్టించుకోవాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎక్కడపడితే అక్కడే పార్కింగ్..





- ట్రాఫిక్ సమస్యతో వాహనదారుల ఇబ్బందులు

నవతెలంగాణ-నాగోల్

నాగోల్ ప్రాంతంలో ఎల్బీనగర్ నుంచి ఉప్పల్ వెళ్లే రహదారిలో ఉన్న వ్యాపార సంస్థల ముందు అడ్డగోలుగా రోడ్లపైనే కొందరు వాహనాలను పార్కింగ్ చేస్తూ ట్రాఫిక్ సమస్యలకు సృష్టిస్తున్నారు. అయితే దీనిపై సంబంధిత అధికారులు చోద్యం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న కార్ల షోరూం లు, రెస్టారెంట్లు, షాపింగ్ మాల్ లోకి వచ్చే వినియోగదారులకు సంబంధిత వ్యాపార సంస్థల యాజమాన్యాలు సరిపడా పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయడం లేదని తెలుస్తోంది. దాంతో వినియోగదారులు వారి వాహనాలను రోడ్లపై నిలిపి ఆయా వ్యాపార సంస్థలలోకి వెళ్లి గంటలకు తరబడి వారి పనులను చూసుకుంటున్నారు. దీంతో ప్రధాన రహదారి అయిన ఎల్బీనగర్ ఉప్పల్ ప్రధాన రహదారిలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. వివిధ ప్రాంతాలకు సకాలంలో వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాహనదారులు చెబుతున్నారు. నాగోలు ఫ్లైఓవర్ నుంచి బండ్లగూడ వెళ్లే రహదారిలో మరియు అల్కాపూర్ నుండి ఫ్లైఓవర్ వైపు వరకు ఇరువైపులా కార్ల షోరూంలు ఉండడంతో వారు కేటాయించిన పార్కింగ్ స్థలంలోనే కాకుండా సర్వీసింగ్, ఇతర మరమ్మతుల కోసం వచ్చిన కార్లతో పాటు డెమో కార్ల ను సైతం రోడ్లపై నిలుపుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సామాన్యులు ఎవరైనా వాహనాలను రోడ్లపై నిలిపితే ఆగమేఘాల మీద వచ్చి చలాన్ వసూలు చేసే ట్రాఫిక్ పోలీసులకు నాగోల్ ప్రాంతంలో ఉన్న వ్యాపార సంస్థల ముందు రోడ్లపై అక్రమంగా నిలుపుతున్న వాహనాల తీరు కనిపించడం లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నాగోల్ ప్రాంతంలో రోడ్లకు ఇరువైపులా ఉన్న వ్యాపార సంస్థల ముందు అక్రమంగా పార్కింగ్‌ను అరికట్టి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని నాగోల్ డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

దీనిపై ఎల్బీనగర్ ట్రాఫిక్ సిఐ జగదీష్ వివరణ కోరగా నాగోల్ ప్రాంతంలో కార్ల షోరూంలు ఉండడం పట్ల రోడ్లపై కార్లను నిలపడం వాస్తవమేనని తెలిపారు. ఇప్పటికి ఎన్నో మార్లు వారికి చెప్పడం జరిగిందని అప్పటికీ వినకపోతే నోటీసులు కూడా జారీ చేశామని తెలిపారు. వ్యాపార సంస్థల ముందు అక్రమంగా వాహనాలను నిలిపితే ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ రోడ్లపై వాహనాలను నిలపకుండా చర్యలు చేపట్టి ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూస్తామని అన్నారు.

'నిజ నిర్ధారణ' కమిటీతో ప్రయోజనం లేదు



నవతెలంగాణ-మలక్ పేట్

మాలక్‌పేట అంధత్వ బాలికల వసతి గృహంలో బాలికపై జరిగిన లైంగికదాడి ఘటనపై ప్రభుత్వం నియమించిన నిజ నిర్ధారణ కమిటీ వల్ల ప్రయోజనం లేదని వికలాంగుల హక్కుల పోరాట సమితి వైస్ చైర్మెన్ అందే రాంబాబు అన్నారు. సంఘటన జరిగిన వసతి గృహాన్ని శుక్రవారం వికలాంగుల సంక్షేమ సంఘ నాయకులు సందర్శించారు. మిగిలిన బాలికల తల్లి దండ్రులతో మాట్లాడారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మంత్రి సీతక్క వెంటనే స్పందించి కమిటీ నియమించటం హర్షణీయం అని అన్నారు. అయితే ఈ కమిటీలో అదే శాఖకు చెందిన అధికారులు ఉండడంతో నిందితులకు శిక్ష పడే అవకాశం ఉండదని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విశ్రాంత న్యాయమూర్తితో విచారణ జరిపిస్తే బాలికకు న్యాయం జరుగుతుందన్నారు. జాతీయ కోర్ కమిటీ చైర్మెన్ గోపాల్ రావు మాట్లాడుతూ వసతి గృహాల పట్ల ఉన్నత అధికారులు పర్యవేక్షణ లోపించటంతోనే లైంగికదాడి జరిగిందని పేర్కొన్నారు. బాధ్యులైన అధికారులందరిని విధులనుంచి తొలగించిన నాడే మరొక తప్పు జరగటానికి అవకాశం ఉండదని చెప్పారు. బాలికలు ఉండేచోట పురుషుల చేత పని చేయించటం అంటే కచ్చితంగా అధికారులు వైఫల్యమే అన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాడతామని తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా తాత్కాలిక సిబ్బందికి బాధ్యతలు అప్పగిస్తే ఇలాంటి తప్పులే జరుగు తాయని అన్నారు. రాష్ట్ర సంఘ అధ్యక్షులు జంగయ్య వివిధ కమిటీ సభ్యులు తీవ్రంగా ఖండించారు. గతంలో నూ ఇలాంటి సంఘటన జరిగినా అధికారుల్లో మార్పు రాలేదని వికలాంగుల స్నేహపూర్వక వాతావరణ చైర్మెన్ గంగారాం అన్నారు.

1978 లోనే పోరాటాలు చేసి వసతి గహం ఏర్పాటుకు ఎంతో కృషి చేసినట్టు చెప్పారు. గతంలో జరిగిన సంఘటనలో అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో తాను ఒక సభ్యుడిగా ఉన్నానని నిజాలను బయటికి రాకుండా అణిచి వేశారని ఆరోపించారు. ఇప్పటికైనా బాధ్యులను వీధులనుంచి తొలగిస్తేనే తప్పు ఇలాంటి పునరావృతం కావని తెలిపారు. వసతి గహం లోని మిగిలిన బాలికల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారన్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

మైనర్ డ్రైవింగ్ చాలా ప్రమాదకరం



నవతెలంగాణ-చంపాపేట్

వాహనాల రాకపోకలు సాగించే మార్గాలలో నిర్లక్ష్యంగా ఉండకూడదని, మైనర్ డ్రైవింగ్ చాలా ప్రమాదకరమని, బేగంపేట టీటీఐ ఏసీపీ జి శంకర్ రాజు అన్నారు. మలక్ పేట్ నియోజకవర్గం పరిధిలో సాకేత్ జూనియర్ కళాశాలలో సిబ్బంది ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలు వాహనాలు నడపరాదన్నారు. అలా వాహనాలు నడిపినచో వాహన యజమానికి రూ.25,000, వారికి 3 సంవత్సరాల జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉందన్నారు. దీనితో పాటు, వాహనం రిజిస్ట్రేషన్ ఒక సంవత్సరం పాటు రద్దు చేస్తారని తెలిపారు. ఈ సంవత్సరం 690 మంది మైనర్లకు వారి తల్లిదండ్రుల సమక్షంలో టీటీఐ బేగంపేటలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగిందని చెప్పారు. యువత మత్తుపదార్థాలకు, మద్యానికి అలవాటపడి వారి అమూల్యమైన భవిష్యత్తును కోల్పోతున్నారని చెప్పారు. కళాశాలలో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చట్ట రీత్యా నేరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 150 మంది విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయుల ఐరన్ సుభద్ర, గణేష్, భాస్కర్ గౌడ్, ప్రభాకర్ పద్మజ సహకారంతో సిబ్బందితో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు ఏసీపీ జి.శంకర్ రాజుకు అభినందించారు.

ఎలక్ట్రికల్ లైట్ల పంపిణీ



నవతెలంగాణ-హస్తినాపురం

బోనాల పండుగ నేపథ్యంలో హస్తినాపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీ లలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన ప్రతి చోటా విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని స్థానిక కార్పొరేటర్ బాణోత్ సుజాత నాయక్ అన్నారు. శుక్రవారం పలు కాలనీ లలో ఎలక్ట్రికల్ లైట్లను పంపిణీ చేశారు.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ బోనాల పండుగ ను ఆహ్లాదకర వాతవరణంలో జరుపుకోవాలని, ముందస్తుగా డివిజన్ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా వుండే ప్రదేశాల్లో లైట్లను అమర్చాలని,సుజాతా నాయక్ అన్నారు. జి. హెచ్. ఎం.సి ఎలక్ట్రికల్ ఏ.ఈ జగన్నాథం,ఇంజనీరింగ్ ఏ.ఈ హేము నాయక్ స్థానిక నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,కష్టానగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాదగిరి, హనుమాన్ నగర్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,అరుణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి.శివకుమార్



నవతెలంగాణ-తుర్కయంజాల్

విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనేది కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో విద్యారంగానికి కేటాయించిన నిధులను చూస్తే అర్థమవుతుందని ఇది ముమ్మాటికి విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వమేనని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి శివకుమార్ గౌడ్ ప్రభుత్వాన్ని విమర్శించారు. శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 7.3 శాతం నిధులు కేటాయించడంలోనే విద్యారంగం పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తు శుద్ధి ఉందని తెలిసింద న్నారు. యూనివర్శిటీలు అభివృద్ధి కోసం 1000 కోట్లు, పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజు రీయంబర్స్ గురించి ప్రస్తావన లేదన్నారు. ఇంటిగ్రేటెడ్ గురుకులాలు, ఇంటర్నేషనల్ పాఠశాలలు, స్వంత భవనాల నిర్మాణానికి నిధులు లేవన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారం గానికి అధిక నిధులు కేటాయించాలని కోరారు. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

నాగార్జున స్కూల్‌లో శాకాంబరీ ఉత్సవాలు



నవతెలంగాణ - మీర్ పేట్

మీర్ పేట్‌లోని నాగార్జున మంటెస్సోరి ఐఐటి ఒలంపియాడ్ స్కూల్‌లో శుక్రవారం శాకాంబరీ ఉత్సవాలు ఘనంగానిర్వహించారు. వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని అలంకరించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యాసంస్థల చైర్మెన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండ్లు, కూరగాయలు మానవాళికి అందించిన గొప్ప వరం అని అన్నారు. వివిధ రకాల కూరగాయలు, పండ్లు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. రోగనిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. విద్యార్థులకు కూరగాయలు, పండ్లు తినడంపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమం చేశామని తెలియజేశారు. జంక్ ఫుడ్ తినకుండా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డి మహేష్, ఇంఛార్జిలు దుర్గా, సంధ్య, ప్రశాంతి, రాధిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యకు తక్కువ బడ్జెట్ కేటాయించడం దుర్మార్గం



నవతెలంగాణ - హస్తినాపురం

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు తక్కువ బడ్జెట్ కేటాయించడం దుర్మార్గమని కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మెన్ చెన్నోజు శ్రీనివాసులు అన్నారు.శుక్రవారం హస్తినాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యా వ్యవస్థ ను నిర్వీర్యం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని, బడ్జెట్‌లో విద్యకు కేటాయించిన బడ్జెట్ అధ్యాపకుల వేతనాలకే సరిపోవడం లేదన్నారు. ఇంకా మౌలిక సదుపాయల వసతులకు నిధులే లేవని, విద్యా వ్యవస్థలో మార్పులు ఇవేనా అని ప్రశ్నించారు. స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లయినా లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెడుతున్నా విద్యా వ్యవస్థ పట్ల ప్రభుత్వాలకు సవతితల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నారని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యపై చేసిన వాగ్దానాలకు కట్టుబడి ఉండాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొట్టు రమేష్, చేపూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దిల్‌సుఖ్‌నగర్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-చైతన్యపురి

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ఐ ఎల్బీనగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు కానుగుల అరుణ్, మీసాల స్టాలిన్ లు అన్నారు. విద్యా రంగానికి తక్కువ నిధులు కేటాయించడానికి నిరసనగా దిల్‌సుఖ్‌నగర్ సిగ్నల్ దగ్గర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడ్జెట్‌లో విద్యా రంగానికి కేవలం 7.3 శాతం మాత్రమే నిధులు కేటాయించడం గత ఓటాన్ బడ్జెట్ కేటాయింపు కంటే తక్కువ అన్నారు. గత బడ్జెట్‌లో విద్యా రంగానికి రూ.21,389 కోట్లు కేటాయిస్తే, ఈ సారి రూ. 21,292 కోట్లు మాత్రమే కేటాయించినట్టు తెలిపారు. ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్య ఏ మాత్రం అభివృద్ధి కాదన్నారు. ఆరేండ్ల నుంచి పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయంబర్స్ మెంట్స్‌కు నిధులు కేటాయించలేదన్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటన చేసినా స్పష్టమైన నిధులు లేవు అన్నారు. ఎస్ఎఫ్ఐ ఎల్బీనగర్ డివిజన్ కమిటీ సభ్యులు నవీన్, ఉదయ్, శ్రీకాంత, మల్లేష్, పథ్వి, గణేష్ పాల్గొన్నారు.

గ్రేటర్ ఈస్ట్‌లో నిర్మాణ రంగానికి అనుకూల అవకాశాలు



- ఐజీబీసీ శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-చైతన్యపురి

గ్రేటర్ ఈస్ట్ లో నిర్మాణ రంగానికి అనుకూల అవకాశాలు ఉన్నాయనిఐజీబీసీ శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్కే పురంలోని టీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో గ్రేటర్ ఈస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ యూత్ వింగ్ లాంచింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఐజీబీసీ శేఖర్ రెడ్డి, తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు ప్రభాకర్ రావు, సాగర్, క్రెడాయ్ ఈసీ మెంబర్ మురిశెట్టి శ్రీనివాస్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణ రంగంలో కొత్తగా వస్తున్న సెకండ్ జనరేషన్ వారికి యూత్ వింగ్ లాంచ్ ద్వారా అనేక విషయాలు తెలుసుకొని నిర్మాణ రంగంలో వస్తున్న మార్పులు కనుగుణంగా వారు కష్టపడితే మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు. అతి తక్కువ ధరలోనే నాణ్యమైన నిర్మాణాలు వినియోగదారులకు అందించేందుకు ఇలాంటి ప్లాట్‌ఫారం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నిర్మాణ రంగంలోకి కొత్తగా వచ్చే వారికి సిమెంట్, స్టీల్ లాంటి ధరలు తేడాలో వ్యత్యాసం ఉండి నష్టపోకుండా ఉండేందుకు ఈ యూత్ వింగ్ లాంచ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఒకరి అనుభవాలు మరొకరు పంచుకునేందుకు ఈ ప్లాట్ఫారం తోడ్పడుతుం దని తెలిపారు. అనంతరం యూత్ వింగ్ అధ్యక్షునిగా టి.విక్రమ్, జనరల్ సెక్రటరీగా మేఘన, ట్రెజరర్ గా అక్షయ్ సాధును ఎన్నుకున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రేటర్ ఈస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మెన్ టీఎస్ఆర్ గ్రూప్ టి.నరసింహారావు, అధ్యక్షుడు మారం సతీష్ కుమార్, జనరల్ సెక్రెటరీ మల్కాజ్గిరి రవీంద్ర కుమార్, ట్రెజరర్ పి.ఉపేందర్, ఉపాధ్యక్షులు బి.పాండు రంగారెడ్డి, ఎం.శ్రీకాంత్, సి.శ్యామ్ కిరణ్, సత్యం రెడ్డి పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఆర్యవైశ్యులను ఏకం చేయడమే లక్ష్యం



- ఉప్పల శ్రీనివాస్ గుప్త

నవతెలంగాణ-నాగోల్

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులను ఏకం చేయడమే లక్ష్యం అని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. దుబాయ్‌లో ఘనంగా అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ 11వ వార్షికోత్సవ వేడుకలు రమడ హెూటల్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఉప్పల శ్రీనివాస గుప్తా, దుబాయ్ విభాగం ఇన్‌చార్జి రాజేష్ సోమా, ప్రముఖ టెక్స్ బిజినెస్ చంద్రశేఖర్, విశిష్ట అతిథులుగా గోల్డ్ బిజినెస్ వ్యాపారస్తుడు కిషన్ హాజరయ్యారు. ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులందరూ అన్ని రంగాల్లో రాణించాలని సమిష్టి కషితో తమ హక్కులను కాపాడుకోవాలని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఎన్నో ఏండ్ల కల అయిన ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.అలాగే రాజేష్ సోమ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు దుబాయ్‌లో కూడా వివిధ రంగాల్లో రాణిస్తున్నట్టు తెలిపారు. ఆర్థికంగా బాగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న , ఐవీఎఫ్ మహిళ ప్రధాన కార్యదర్శి మంజుల, నంగునూరీ సత్యనారాయణ, టూరిజం ఇన్‌చార్జి పరమేష్, దుబాయ్ ఐవీఎఫ్ ప్రతినిధులు, ఐవీఎఫ్ తెలంగాణ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



నవతెలంగాణ-చైతన్యపురి

చైతన్యపురి డివిజన్‌లోని మున్సిపల్ కాలనీలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ, సీఐటీయూ, రజక సంఘం వత్తిదారుల సంఘం, మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ హాజరై వారి చేతుల మీదుగా పంపిణీ చేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్య రంగానికి నష్టం వచ్చేలా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు నోట్స్ బుక్స్ ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. సీఐటీయూ సరూర్ నగర్ సర్కిల్ కన్వీనర్ మల్లెపాక వీరయ్య ,కేవీపీఎస్ రాష్ట్ర సహకార దర్శి జి.మనోహర్, క్షవర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెన్నారం మల్లేష్, రజక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేష్, రంగారెడ్డి జిల్లా ప్రయివేటు ఆటో ట్రాన్స్‌పోర్ట్ అధ్యక్షులు కే.రాములు, మత్స్య, కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా సహకార్యదర్శులు సీహెచ్ వెంకన్న, కె.శ్రీనివాస్ ,ఎస్ఎఫ్ఐ నాయకులు స్టాలిన్, అరుణ్, నవీన్, ఉదయ్‌లు పాల్గొన్నారు.

వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థ పరిశీలన



- జేఎన్‌టీయూహెచ్‌ను సందర్శించిన 18 దేశాల ప్రతినిధులు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్‌టీయూహెచ్‌లో నిర్వహించిన వినూత్న వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలను శ్రీలంక, నేపాల్, కాట్మండు, కంబోడియా తదితర 18 దేశాల ప్రతినిధులు శుక్రవారం సందర్శించారు. గచ్చిబౌలిలోని పర్యావరణ రక్షణ శిక్షణ, పరిశోధనా సంస్థ (ఈపీటీఆర్ఐ)లో "వాతావరణ మార్పు, సుస్థిర అభివృద్ధి" అనే అంశంపై ఈ నెల 23 నుంచి ఆగస్టు 5వ తేది వరకు రెండు వారాల పాటు జరిగే శిక్షణా కార్యక్రమంలో వారు పాల్గొన్నాలన్నారు. ఈ సందర్భంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటిని పొదుపు చేసేందుకు వర్షపు నీటి సంరక్షణ అవసరాన్ని నీటి వనరులు, రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డా. ఎం.వి.ఎస్.ఎస్. గిరిధర్ వివరించారు. జేఎన్‌టీయూహెచ్ క్యాంపస్‌ను జీరో డిశ్చార్జ్, జీరో మెయింటెనెన్స్ రెయిన్‌వాటర్ స్ట్రక్చర్‌లుగా మార్చడానికి రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ యొక్క వినూత్న ఆలోచనను డా. ఎం.వి.ఎస్.ఎస్. గిరిధర్ తెలిపారు. డా. గిరిధర్ చేసిన గొప్ప పనిని ప్రతినిధులు ప్రశంసించారు. ఇదే విధానాన్ని తమ దేశాల్లో అమలు చేస్తామని తెలిపారు. అనంతరం రెక్టర్, రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్, సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ హెడ్ డా. గిరిధర్‌ను అభినందించారు.

బోనాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



- ఫలకనుమా ఇన్‌స్పెక్టర్ ఆది రెడ్డి

నవతెలంగాణ-చంపాపేట్

జంగంమెట్ ప్రాంతంలో ఫలకనుమా పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఆది రెడ్డి జంగంమెట్, ఫలకనుమ నగర్, రవీందర్ నాయక్ నగర్ కాలనీలలో బంగారు మైసమ్మ, తుల్జా భవాని, ఓటీజడల మైసమ్మ, ఎల్లమ్మ, తదితర ఆలయాలను సందర్శించారు. ఆలయాల ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులను కలసి బోనాల పండుగ, తోటల ఊరేగింపు, పోతరాజు ఊరేగింపు కార్యక్రమం విషయలు తెలుసుకున్నారు. ప్రశాంతమైన వాతావరణంతో పాటు భక్తీ శ్రద్ధలతో జరుపుకోవాలని ఇన్‌స్పెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఎస్సై నాగరాజు, రవీందర్ నాయక్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ ఏ. కష్ణ నాయక్, శ్రీను రాజేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
శనివారం | జూలై 27, 2024 | www.navatelangana.com

అదనపు కలెక్టర్ రాధిక గుప్తాకు శుభాకాంక్షలు

- కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి



నవతెలంగాణ-జవహర్ నగర్

మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాధిక గుప్తాను జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డిలు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్‌కు పూలబొకే అందజేసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

మెదడు వాపు వ్యాధి నివారణకు టీకాలు వేయించాలి

- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి



నవతెలంగాణ-కీసర

మెదడు వాపు వ్యాధి సోకకుండా చిన్నారులు టీకాలు వేయించాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీలో శుక్రవారం జేఈ వ్యాక్సిన్ క్యాంపింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. వ్యాక్సిన్ మెదడు వాపు వ్యాధి రాకుండా కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమం 25 జులై 2024 నుంచి 14 ఆగస్టు వరకు కొనసాగుతుందన్నారు. జేఈ వ్యాక్సిన్ 9 నెలల నుండి 15 ఏండ్లలోపు పిల్లలందరూ వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కుమార్, ఏఎన్ఎం రంగనాయకమ్మ, మాధవి, ఆశా, వాణి, రమాదేవి, స్వరూప పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పచ్చదనాన్ని పరిరక్షించాలి



నవతెలంగాణ-పోచారం

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పచ్చదనాన్ని సంరక్షించాలని పోచారం మున్సిపల్ చైర్మెన్ కొండల్ రెడ్డి అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పోచారం గ్రామంలో ఇంటింటికి ఐదు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. గతంతో పోలిస్తే ప్రస్తుతం అడవుల శాతం గణనీయంగా తగ్గిందని, ఫలితంగా ప్రకృతి వైపరీత్యాలు, కరువు పరిస్థితులు నెలకొంటున్నాయని అన్నారు. ఈ పరిస్థితి మెరుగుపడి భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి అందాలంటే ప్రతి వ్యక్తి మొక్కలు నాటే బాధ్యతను తీసుకోవాలని కోరారు. ఇంటింటికీ అందజేసిన ఐదు మొక్కలను సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వేమన రెడ్డి, కౌన్సిలర్ మమతారాణి, ఏఈ మహిపాల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వాణి, నాయకులు బుచ్చిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బాల్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వీధి కుక్కల స్వైర విహారాన్ని నివారించండి



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీ రాంపల్లి గ్రామంలో వీధి కుక్కలు పెద్ద ఎత్తున స్వైర విహారం చేస్తుండటంతో చిన్నారులు, వృద్ధులు, మహిళలు భయాందోళనకు గురవుతున్నారని, కుక్కలను గ్రామంలో తిరగకుండా చొరవ తీసుకోవాలని రాంపల్లి గ్రామ యూత్ సభ్యులు శుక్రవారం నాగారం మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాంపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున వీధి కుక్కలు తిరుగుతుండడంతో ప్రజలు రోడ్లపై నడవాలంటేనే భయాందోళన గురవుతున్నారని కమిషనర్‌కు వివరించారు. వీధి కుక్కల సమస్యకు పరిష్కారం చూపాలని కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు రామరం వినోద్ గౌడ్, రామారం గిరిగౌడ్, ఎలసాని నాగరాజు యాదవ్, భాస్కర్ రెడ్డి, శ్రీహరి, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పరిశీలన



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ నగర్ కాలనీలో రూ.42 లక్షల వ్యయంతో కొనసాగుతున్న కమ్యూనిటీ హాలు పనులను కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీ వాసుల సూచనల మేరకు పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ రూప, ఏఈ శ్రవంతి, స్థానిక కాలనీవాసులు మల్యాయ్య, వెంకటరెడ్డి, రాజు, వీఎస్ఎన్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఫైళ్ల ప్రవీణ్, చిగుళ్ల మల్లేష్, మెండ రఘు తదితరులు పాల్గొన్నారు.

బోనాలను శాంతియుతంగా జరుపుకోవాలి



నవతెలంగా-కాప్రా

మల్లాపూర్, నాచారం ప్రాంతాల్లో ఈ నెల 28న నిర్వహించే బోనాల పండుగను శాంతియుతంగా నిర్వహించుకోవాలని నాచారం సీఐ రుద్వీక్ కుమార్ అన్నారు. నాచారం పోలీస్ స్టేషన్‌లో అయా ఆలయ బాధ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాలు, తొట్టెల ఊరేగింపుపై పలు సూచనలు చేశారు. ఉత్సవాల పేరుతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బి. వెంకటయ్య, నాచారం, మల్లాపూర్ ఆలయాల కమిటీ సభ్యులు ఉన్నారు.

వికలాంగులకు 5శాతం నిధులు కేటాయించాలి



- వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కే. వెంకట్

నవతెలంగాణ-కాప్రా

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమం కోసం ఎలాంటి నిధులు కేటాయించలేదని, బడ్జెట్‌ను సవరించి వికలాంగుల కోసం 5శాతం నిధులు కేటాయించాలని వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కే. వెంకట్ అన్నారు.బడ్జెట్‌లో వికలాంగులకు, ఆసరా పెన్షన్లకు నిధులు కేటాయించకపోవడంతో శుక్రవారం వికలాంగుల సంఘం మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో పలువురు వికలాంగులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రూ.2,91,159 కోట్ల బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమం కోసం ఎలాంటి నిధులు కేటాయించలేదని విమర్శించానెరు. రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రసంగంలో 137 అంశాలను అసెంబ్లీలో మాట్లాడారని, అందులో వికలాంగుల ప్రస్తావన లేదన్నారు. 12.02 శాతం ఉన్న వికలాంగులపై ప్రభుత్వం చిత్తశుద్ధి ఏపాటిదో అర్థం అవుతుందని తెలిపారు. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖకు రూ.29,816 కోట్లు కేటాయించారని, ఈ కేటాయింపూలతో ఆసరా పెన్షన్స్ పెంపు, కొత్త పెన్షన్స్ ఎలా సాధ్యమన్నారు. వికలాంగులకు రూ.6వేలు, ఇతర పెన్షన్ రూ.4వేలు పెంచేందుకు నిధులు ఎందుకు కేటాయించలేదుని ప్రశ్నించారు. వికలాంగుల రుణాలు, సహాయ పరికరాలు, స్కాలర్ షిప్స్ వంటి వాటికి నిధులు ఇవ్వకపోవడం దారుణం అన్నారు. ఆదాయాన్ని తగ్గించుకునేందుకు సంస్కరణలు అమలు చేస్తామని ఆర్థిక మంత్రి చెప్పడం అంటే సంక్షేమ పథకాలను రద్దు చేయాలనే కుట్ర దాగి ఉందని ఆరోపించారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు రూ.3836 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. దీంతో వికలాంగులకు అంత్యోదయ రేషన్ కార్డులు ఇవ్వడం సాధ్యం కాదని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో నిధుల కోత జరిగిందన్నారు. వికలాంగులకు సమ సమాజంలో జీవించే హక్కు లేదా అని వాపోయారు. తక్షణమే బడ్జెట్‌ను సవరించి వికలాంగులకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాలయ్య, షైన్ బేగం, రమేష్‌శివ, మేఘమాల, నవ్య, శేఖర్, శ్రీను, కోటయ్య, ఐలయ్య, భాను, నరసింహ, అనిల్, నాగరాజు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

రాచకొండ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం



- రాచకొండ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ రెండో సర్వసభ్య సమావేశంలో సీపీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాచకొండ పోలీస్‌కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. శుక్రవారం నేరెడ్ మెట్‌లోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో రాచకొండ కమిషనరేట్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ రెండో సర్వసభ్య సమావేశం-2024 జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. రాచకొండ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సిబ్బంది సంక్షేమం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలు, సిబ్బంది అవసరాలను పరిష్కారానికి కషి చేస్తున్నామన్నారు. ఈ సంవత్సరం ఎజెండాలో ప్రతిపాదించిన పలు అంశాలను పరిగణలోకి తీసుకుని వాటి అమలుకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. ఉన్నతాధికారులకు, సభ్యులకు మధ్య వారధిగా ఉంటూ సిబ్బంది సంక్షేమం కోసం పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని సొసైటీ సిబ్బందికి సూచించారు. సొసైటీ సభ్యులు తమ అకౌంట్ సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు సులువుగా తెలుసుకునేలా 'వైకే ఇన్ఫోసాఫ్ట్ సంస్థ' ద్వారా ఒక నూతన మొబైల్ ఆప్ అందుబాటులోకి తెస్తామని కమిషనర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో నూతన అంశాలను సభ్యులు ప్రతిపాదించారు. సభ్యుల మరణానంతరం అంత్యక్రియలకు అందించే డబ్బును యాభై వేల నుండి అరవై వేలకు పెంచడం జరిగింది. పదవీ విరమణ సమయంలో అందించే డబ్బును ముప్పై వేల నుండి నలభై వేలకు పెంచారు. సొసైటీ సభ్యుల పిల్లలకు అందించే మెరిట్ స్కాలర్‌షిప్‌లను విభాగాల వారీగా పెంచనున్నారు. అంతేకాకుండా వడ్డీరేట్లు తగ్గించారు. ఎక్స్‌ప్రెస్ లోన్ సదుపాయం తదిర ప్రతిపాదనలు చేశారు. ఈ సమావేశంలో సొసైటి వైస్ ప్రెసిడెంట్ డీసీపీ అడ్మిన్ ఇందిర, సొసైటి సెక్రెటరి ఏసీపీ ఎస్బి శ్రీధర్ రెడ్డి, సొసైటి ట్రెజరర్ కే. బాలరాజ్‌తోపాటు డైరక్టర్లు జంగయ్య, రవిందర్ రెడ్డి, వలరాజు, మహిపాల్, సువర్ణ, లక్ష్మి ప్రసన్న, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు జీహెచ్ భద్రా రెడ్డి, కష్ణా రెడ్డి, ప్రసాద్ బాబుతోపాటు తదితరుల సొసైటి సభ్యులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భాగస్వామ్యంతోనే టీబీ నివారణ



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా క్షయ నియంత్రణ అధికారి శ్రీదేవి

నవతెలంగాణ-సిటీబ్యూరో

క్షయవ్యాధి నిర్మూలనలో కమ్యూనిటీ భాగస్వామ్యం ఎంతో అవసరమని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా క్షయవ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీదేవి అన్నారు. చర్లపల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఆఫీసులో శుక్రవారం చర్లపల్లిలోని వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కాప్రా సర్కిల్‌లో ఉన్న వివిధ మహిళా సంఘల లీడర్స్‌కు క్షయవ్యాధిని గుర్తించే తీరుపై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం, ఎన్‌టీఈపీ, టీవీ అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించారు. శిక్షణ పొందిన వారంత తాము పని చేస్తున్న ప్రదేశాలు, నివాసం ఉంటున్న ఏరియాలు, బంధువుల్లో క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారికి తగిన సలహాలు, సూచనలు ఇచ్చి దగ్గరలో ఉన్న ప్రభుత్వాస్పత్రుల్లో పరీక్షలు, చికిత్స తీసుకునేలా ప్రోత్సహించాలని శ్రీదేవి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టీఈపీ, టీవీ అలెర్ట్ ఇండియా పతినిధులు పురుషోత్తం, రాజు పటేల్, కిషోర్, జ్యోతి, క్రిస్టోఫర్ పాల్గొన్నారు.

బోడుప్పల్ అభివృద్ధికి బృహత్తర ప్రణాళికలు



- రూ.6.96 కోట్లతో పలు అభివృద్ధి పనులకు తీర్మానం
- కౌన్సిల్ సమావేశంలో మేయర్ తోటకూర అజయ్ యాదవ్

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ అభివృద్ధికి బృహత్తర ప్రణాళికలతో అందరూ ఐక్యంగా ముందుకు సాగుతున్నామని మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. శుక్రవారం మేయర్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో కార్పొరేషన్ పరిధిలోని వివిధ అభివృద్ధి పనులకు రూ.5.40 కోట్లతో తీర్మానం చేసినట్టు తెలిపారు.

బోడుప్పల్ అభివృద్ధికి బృహత్తర ప్రణాళికలు

బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధి విషయంలో మాకంటూ ఒక లక్ష్యం ఉందని, తమ పాలక వర్గంపై నమ్మకంతో ఉన్న బోడుప్పల్ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన అందిస్తామని మేయర్ అజయ్ యాదవ్ అన్నారు. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న డివిజన్లలో వివిధ అభివృద్ధి పనుల కోసం రూ.6.96 కోట్ల నిధుల కేటాయించినట్టు తెలిపారు. వ్యర్థాల సేకరణ కోసం ఏజెన్సీని నియమించుటకు కౌన్సిల్ తీర్మానం చేసినట్టు పేర్కొన్నారు. నగర పరిధిలో ఇప్పటి వరకు అమల్లో ఉన్న తై బజార్‌ను పూర్తి స్థాయిలో రద్దు చేస్తున్నామని కౌన్సిల్‌లో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

బోనాల ఏర్పాటు పటిష్ట ఏర్పాట్లు

బోడుప్పల్ కౌన్సిల్‌లో జరిగే బోనాల పండుగ ఉత్సవాలకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని మేయర్ తెలిపారు. బోడుప్పల్ బోనాల సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా ఆలయాల సమీపంలో ఎవరూ వంద మీటర్ల దూరంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయోద్దని తీర్మానం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామలింగం, డిప్యూటీ మేయర్ కొత్త శ్రవంతి కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు విరమణ తప్పదు : ఎమ్మెల్యే





నవతెలంగాణ-కాప్రా

ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చర్లపల్లి డివిజన్‌లోని శివ సాయి నగర్ కాలనీకి చెందిన విజయ్ కుమార్ చర్లపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి శుక్రవారం ఉద్యోగ విరమణ పొందారు. చర్లపల్లిలోని సిరి గార్డెన్‌లో నిర్వహించిన ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

విజయ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన శ్రీదేవి

విజయ్ కుమార్ ఉద్యోగ విరమణ కార్యక్రమానికి చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

గుంతలు పడిన రోడ్డుకు మరమ్మతులు



నవతెలంగాణ-మల్కాజిగిరి

వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ లిటిల్ పల్స్ స్కూల్ వద్ద రోడ్డుపై గుంతలు పడడంతో స్థానిక కార్పొరేటర్ రాజ్యలక్ష్మి శుక్రవారం మరమ్మతులు చేయించారు. గుంతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని బోనాల పండుగకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగొద్దని సంబంధిత అధికారులతో కలిసి రోడ్డుకు మరమ్మతులు చేయించినట్టు కార్పొరేటర్ రాజ్యలక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ లౌక్య, ఏఈ సత్య లక్ష్మి, వర్క్ ఇన్‌స్పెక్టర్ సాగర్, వెంకటేష్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు ప్రకాష్, ఉపాధ్యక్షులు సాయి సురేష్, శివ పాల్గొన్నారు.

పీవీ స్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ సెరిమణి



- విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి
- ఏసీపీ వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని పాపారాయ విద్యా నికేతన్ స్కూల్‌లో శుక్రవారం ఇన్వెస్టర్ సెరమణి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్, కౌన్సిల్ సభ్యులను ఎంపిక చేసి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుదేశిస్తూ ఏసీపీ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండే మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. పెద్దలు, తల్లిదండ్రుల పట్ల గౌరవం కలిగి ఉండాలని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి నిలబెట్టాలన్నారు. ఏరోజు చదువును అదే రోజు చదవాలని సూచించారు. అదేవిధంగా లైసెన్స్ లేకుండా ఎవరూ వాహనాలు నడపరాదన్నారు. ఎవరైనా అలా వాహనాన్ని నడిపి ఏదైనా ప్రమాదం చేసినట్లయితే మైనర్లకు మూడేండ్లు, వాహన యజమానులకు పదేండ్లు జైలు శిక్ష పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, ప్రయివేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, నరసింహులు గౌడ్, ఆంజనేయులు, ఎస్కేఎమ్ పాఠశాల రెస్పాండెంట్ లవకుమార్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా శక్తి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



- మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి
- డ్వాక్రా భవన్‌లో ఆర్పీలకు అవగాహన

నవతెలంగాణ - జవహర్ నగర్

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న మహిళా శక్తి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డ్వాక్రా భవన్‌లో ఆర్పీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీధి కుక్కల వలన కలిగే ముప్పు, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. వీధి కుక్కల నివారణకు ప్రత్యేకమైన హెల్ప్ లైన్ ఏర్పాటు చేశామని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త వ్యర్థాలను చెత్త ఆటోలోనే వేయాలని ఇటువంటి విషయాలను ఆర్పీలు ప్రజలకు వివరించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్షాకాలం దృష్ట్యా దోమల బెడద, ఈగల బెడద నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తద్వారా ఆరోగ్య జవహర్ నగర్ గా కార్పొరేషన్‌ను రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్స్ సభ్యురాలు శోభా రెడ్డి, మెప్మా సీఓ భార్గవి, ఆర్పీలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- ఫ్రైడే డ్రైడే గా పాటించాలి
- మేయర్ శాంతి కోటేష్ గౌడ్



నవతెలంగాణ-జవహర్ నగర్

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్‌లో ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు నిల్వ ఉండకుండా వారానికి ఒక రోజు క్లీన్ చేసుకోవాలన్నారు. మురిగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ కృష్ణప్ప, డాక్టర్ హరిత, ఉద్యోగ విస్తరణ అధికారి షౌకత్ అలీ, ఆశా వర్కర్లు స్వరూప, సువర్ణ, మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

సీఐటీయూలో చేరిన ఇండ్లలో పని చేసే మహిళలు



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఓల్డ్ మల్కాజిగిరి, మహంకాళి టెంపుల్ ప్రాంతాల్లో ఇండ్లలో పని చేసే పలువురు మహిళలు సీఐటీయూ యూనియన్‌లో చేరారని సీఐటీయూ మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఇండ్లల్లో పని చేసే మహిళలు తీవ్ర వివక్షకు గురైతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వారిని కార్మికులుగా గుర్తించాలన్నారు. కార్మిక, సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. అనంతరం ఓల్డ్ మల్కాజిగిరి డివిజన్ డొమెస్టిక్ వర్కర్స్ సీఐటీయూ (అనుబంధ) యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షురాలిగా ఎర్రోళ్ల సుమిత్ర, అధ్యక్షురాలు కె.మీనా, ఉపాధ్యక్షురాలిగా కె. పద్మ, ఇక్రా బేగం, బి.సునీత, ప్రధాన కార్యదర్శిగా యోగిత, సహాయ కార్యదర్శులుగా జి. లక్ష్మి , బి. సురేఖ, కె. స్వప్న, ఆర్గనైజర్‌గా మహేశ్వరీ, జి.అనిత, వై. వెంకటలక్ష్మి, కమిటీ మెంబెర్స్‌గా ఎస్.రాములమ్మ, జి. గురువమ్మ, సరోజ, బి. అంజమ్మ, జి. సావిత్రమ్మ, జి.స్వాతి, కె. అరుణ, ఎస్.రేణుక, పి. రాజేశ్వరి, జి. నవనీత, పి. లలిత, రేఖ, సత్య, కౌసల్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎర్రోళ్ల సుమిత్ర, సాయి, సరోజ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి



- బీసీ కులాల ఐక్య వేదిక అధ్యక్షులు కామల్ల ఐలన్న

నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరిలో ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీసీ కులాల ఐక్య వేదిక మల్కాజిగిరి నియోజక వర్గ అధ్యక్షులు కామల్ల ఐలన్న అన్నారు. శుక్రవారం బీసీ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలను పరిష్కరించాలని పార్టీలకు అతీతంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాల సీజన్ కావడంతో ప్రజలు దోమకాటుకు గురై మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వ్యాధులకుతో ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ పరిధిలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని వాపోయారు. వృద్ధులు, మహిళలు, పిల్లలు కుక్కల భయానికి బయటకు రాలేకపోతున్నారని తెలిపారు. కుక్కల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. వర్షాలతో రోడ్లు గుంతలమయం కావడంతో పాదాచారులు, వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రోడ్లపై ఉన్న మ్యాన్ హోల్స్‌కు కవర్లు సరి చేసి గుంతలు పూడ్చాలన్నారు. బస్తీ దవాఖానాకు వచ్చే రోగులకు నాణ్యమైన చికిత్స అందించాలన్నారు. ఆస్పత్రి అడ్రస్ తెలిసేలా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పై సమస్యలను పరిష్కరించాలని మలాజిగిరి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ జి.రాజుకు వినతి పత్రం అందజేశామని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని డిప్యూటీ కమిషనర్ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ప్రధాన కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి, పిట్టల శ్రీనివాస్, గద్వాల వంశీ ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్, బత్తిని నర్సింహా గౌడ్, కార్యదర్శిలు నాగరాజు, రామ్ మోహన్ కురుమ, నవీన్ నేత, సాంబరాజు ముదిరాజ్, భాస్కర్ నేత, సి.ఎచ్ సుధాకర్, కె.జయలక్ష్మి, భిక్షపతి తదితరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శనివారం | జులై 27, 2024 | www.navatelangana.com



దర్బార్ మైసమ్మ ఆలయం వద్ద ఆదివారం నిర్వహించనున్న బోనాల సందర్భంగా హెల్త్ క్యాంపు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న హైదరాబాద్ జిల్లా డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ వెంకటి, పానీపూర క్లస్టర్ ఎస్‌పిహెచ్‌ఓ డాక్టర్ శశికళ, కార్వాన్ టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామ్ చందర్, డాక్టర్ పూర్ణిమ, శివ, ఆలయ చైర్మెన్ అమరదీప్, ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఎమ్మెల్యే సొంత డబ్బుతో రోడ్డు మరమ్మతు పనులు



నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట నియోజకవర్గం గోల్నాక డివిజన్ ఎస్సీ హాస్టల్ వద్ద రోడ్డు మరమ్మతులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తన సొంత నిధులతో చేయిం చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ బోనాల పండుగ సందర్భంగా ఎమ్మెల్యేని అడగడం వల్ల ఆయన తక్షణమే స్పందించి కాలనీవాసులు రోడ్డు గుంతలుగా ఉండడం వల్ల ఇబ్బందులు పడుతుండడం దృష్ట్యా తన సొంత డబ్బులతో రూ.50వేల ను సంతోష్‌కు ఇచ్చి వెంటనే రోడ్డు మరమ్మతు పనులు చేయించాలన్నారు. ఈ సందర్భం గా కాలనీవాసులు అందరూ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తాం

- తపస్య విద్యాసంస్థ డైరెక్టర్ ఎం.శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రమా రవి



నవతెలంగాణ-ముషీరాబాద్

మా తపస్య విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని తపస్య విద్యాసంస్థ డైరెక్టర్ ఎం. శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రమా రవి తెలిపారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తపస్య డిగ్రీ కాలేజ్ నారాయణగూడ బ్రాంచ్ విద్యాసంస్థల ఆధ్వర్యం లో విద్యార్థులకు ఓరియంటేషన్ అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సదస్సులో ప్రముఖ మోటివేటర్ ఎం. శ్రీనివాస్, డైరెక్టర్ ఎం.శ్రీనివాస్, కో డైరెక్టర్ శ్రీహరి, నారాయణగూడ బ్రాంచ్ కృష్ణమూర్తి, ప్రిన్సిపాల్ రమారవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తపస్య విద్యాసంస్థల ఓరియంటేషన్ అవగాహన సదస్సులో విద్యార్థులకు విద్యా వ్యవస్థలో ఉన్న మార్పులను యూనివర్సి టీలో మార్పులపై ప్రత్యేకంగా అవగాహన కల్పించామని తెలిపారు. డిగ్రీలో విద్యార్థులకు ఉద్యోగ అవకాశా లపై ప్రత్యే క శిక్షణ ఇస్తూ ప్రతి ఏడు అవగాహన సదస్సులు నిర్వహిస్తు న్నామని తెలిపారు. కొన్ని ప్రయివేటు విద్యాసంస్థ ల్లో అర్హత గల అధ్యాపకులు లేకపోవడంతో విద్యార్థులకు తాము చదివే సబ్జెక్టులపై అవగాహన లేకుండా పోయింద న్నారు. విద్యా వ్యవస్థలో అనూహ్యమైన మార్పుకు తపస్య విద్యాసంస్థలు ఎల్లప్పుడూ కృషి చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో జీహెచ్‌ఎంసీకి రూ. 3,065 కోట్ల కేటాయింపుపై హర్షం

సీఎంకు పాలాభిషేకం చేసి మేయర్, కార్పొరేటర్ల సంబరాలు





నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో జీహెచ్‌ఎంసీకి రూ.3,065 కోట్లు కేటాయించడంపై జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డితో పాటు పలువురు కార్పొరేటర్‌లు పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్య వాదాలు తెలుపుతూ బాణా సంచ కాల్చి, మిఠా యిలు పంచి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో హైదరాబాద్ నగరాభివృద్ధికి సుమారు రూ. 10 వేల కోట్ల రూపాయలు కేటాయించ డం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యంగా జీహెచ్‌ఎంసీకి రూ.3,065 కోట్లు కేటాయించి న ముఖ్యమంత్రికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. జలమండలికి రూ. 3385 కోట్లు కేటాయింప తో నగరంలో అతి ముఖ్యమైన మంచినీరు, డ్రయినేజీ సమస్యలు పరిష్కారమవుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న జనాభా కు అనుగుణంగా నగరం మౌలిక సదుపాయా ల కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. మెట్రో విస్తరణ, మూసీ అభివృద్ధి, ఔటర్ రింగ్ రోడ్డు వరకు జీహెచ్ ఎంసీ విస్తరణకు హైడ్రా ఏర్పాటు, నగరాభి వృద్ధికి ఎంతో ఉపయుక్తం అవుతుందన్నారు. ఈ సందర్భంగా మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్‌లు నగరాభివృద్ధికి నిధులు కేటా యించిన ముఖ్యమంత్రికి, ఆర్థిక శాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

అన్ని రంగాల్లో అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర బడ్జెట్



- కాంగ్రెస్ అధికార ప్రతినిధి గౌరీ సతీష్

నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని కాంగ్రెస్ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గౌరీ సతీష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమ ఆర్థిక సామాజిక కోణాలను ఆలోచించి అన్ని రంగాలకు అభివృద్ధి ప్రథమ లక్ష్యంగా పెట్టినటువంటి బడ్జెట్ యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న టువంటి సంక్షేమ బడ్జెట్‌గా యావత్ తెలంగాణ ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత కల్పిస్తూ అత్యధిక నిధులు కేటాయించిం దన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్యకు 21,592 కోట్లు బడ్జెట్ కేటాయించి వైద్యానికి 11,652 కోట్లు కేటాయించి రాష్ట్రంలో విద్యా వైద్యానికి ప్రధానమైనటువంటి కేటాయింపులు చేసి అగ్రభాగాన నిలిపి ప్రజా ప్రభుత్వంగా వెలిసిందన్నారు. రైతే దేశానికి వెన్నెముక కాబట్టి 72 లక్షల కోట్ల రూపాయలను ఈ ప్రభుత్వం రైతుల కోసం కేటాయిం చినటువంటి ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు దక్కుతుంద న్నారు. తెలంగాణ ప్రజల తరపున కాంగ్రెస్ తరపున వారికి ధన్యవాదాలు అభినందనలు తెలియజేశారు.

డీఎస్సీలో ఘనంగా దుర్గామాత బోనాలు

- పాల్గొన్న టీఎన్జీవోస్ అధ్యక్ష, కార్యదర్శులు జగదీశ్వర్, ముజీబ్





నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్(డీఎస్సీ) సైఫాబాద్‌లోని దుర్గామాత ఆలయ ప్రాంగణంలో బోనాలు పండుగను ఘనంగా నిర్వహించారు. దుర్గామాత ఆలయ కమిటీ సభ్యులు, టీఎన్జీవోస్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ సిటీ యూనిట్ ప్రెసిడెంట్ ఫణి రాజ్, సెక్రటరీ, దుర్గా రాణి, అసోసియేట్ ప్రెసిడెంట్ కృష్ణ మోహన్ రెడ్డి, ట్రెజరర్ వెంకటేష్, సత్యమూర్తి, ఇతర సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన బోనాల జాతరకు టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్), అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం. సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి అధ్యక్షులు బి.రవి, ఇతర నాయకులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ సిటీ ప్రెసిడెంట్ శ్రీకాంత్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్‌కుమార్, స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ జిల్లా కార్యదర్శి ఎం.భాస్కర్, ఉపాధ్యక్షులు ఎం.రవి, రుగేష్, జాయింట్ సెక్రటరీ, జయంతి రెడ్డితో పాటు కార్యవర్గ సభ్యులు శశిరత్న, యోగి, శివజ్యోతి రెడ్డి, దేవీ ప్రసాద్, జాంబయ్య, శ్రీనివాస్, రతన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

'బడ్జెట్‌లో ముదిరాజ్‌లకు తీవ్ర నిరాశ'

- తెలంగాణ ముదిరాజ్ మహా సభ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ముదిరాజ్ ల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఫైనాన్స్ కార్పొరేషన్ నిధుల్లో తీవ్ర నిరాశ పరిచిందని తెలంగాణ ముదిరాజ్ మహా సభ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు గుర్రాల మల్లేశం ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ శు క్రవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ముదిరాజ్ కార్పొరేషన్‌కు బడ్జెట్‌లో పెద్దపీట వేస్తారని ఆశించామని, కానీ కేవలం రూ.50 వేల కోట్లు మాత్రమే కేటాయించడం దారుణమన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల జనాభా లో అత్యధికంగా ఉండి అత్యంత పేదరికంలో ఉన్న ముది రాజ్‌ల సంక్షేమం, అభివృద్ధి కోసం ఈ నిధులు ఏ మాత్రం సరిపోవని తెలిపారు.రాష్ట్ర జనాభాలో 10 శాతంకు పైగా ముదిరాజ్ సామాజిక వర్గం ఉందని పలు సభలు, సమా వేశాల్లో మాట్లాడిన సీఎం ఎ.రేవంత్ రెడ్డి బడ్జెట్ విషయంలో కేవలం రూ.50 వేల కోట్లు మాత్రమే కేటాయించి తీరని అన్యాయం చేశారని భావిస్తున్నామన్నారు.అనేక ఉద్యమాలు చేసి సుమారు రూ.1,000 కోట్ల బడ్జెట్ కేటాయించాలని కోరుతుంటే అందని ద్రాక్షలాగే తక్కువ నిధులు కేటాయించి ఈ వర్గాలను ప్రభుత్వం అవమాన పరిచిందన్నారు.ఈ విషయంలో సీఎం ఎ.రేవంత్ రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క పునరాలోచించి రూ.1,000 కోట్లు కేటాయించి ముదిరాజ్ ల అవసరాలను తీరుస్తూ తమ ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

బోనాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి


- ఫలకనుమా ఇన్‌స్పెక్టర్ ఆది రెడ్డి



నవతెలంగాణ-ధూల్‌పేట్

బోనాల పండుగ ప్రశాంత వాతావరణంలో జరుపు కోవాలని ఫలకనుమా ఇన్‌స్పెక్టర్ ఆది రెడ్డి అన్నారు. ఈ నెల 27న పాత నగరం బోనాల పండుగ సందర్భంగా జంగంమ్మెట్ ప్రాంతంలో ఫలకనుమ నగర్, రవీందర్ నాయక్ నగర్ కాలనీలో బంగారు మైసమ్మ, తుల్జా భవాని, ఓటీజడల మైసమ్మ, ఎల్లమ్మ టెంపుల్ తదితర ఆలయాలను ఆయన పర్యటించారు. ఆలయాల ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులకు కలసి బోనాల పండుగ, తోటల ఊరేగింపు, పోతరాజు ఊరేగింపు కార్యక్రమం విషయాలు తెలుసుకున్నారు. ప్రశాంతమైన వాతావ రణంతో పాటు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆలయ కమిటీ ఆర్గనైజేషన్ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, రవీందర్ నాయక్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ ఏ. కృష్ణ నాయక్, శ్రీను, రాజేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చెప్పన్ బోగ్ అవతారంలో బేల మాతేశ్వరి ముత్యాలమ్మ అమ్మవారు



నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

అమ్మవారి అలంకరణలో భాగంగా శు క్రవారం బేలా మహేశ్వరి ముత్యాలమ్మ అమ్మ వారిని ఆలయ కమిటీ చైర్మెన్ సదానంద్ యాదవ్ చేతుల మీదుగా అమ్మ వారిని 56 రకాల మిఠాయిలతో రకరకాల డ్రైఫ్రూట్స్‌తో అందంగా అలంకరించి కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగ ణంలో వందలాది మంది శ్రీమూర్తులతో అమ్మ వారికి కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పొటెల్ రాము యాదవ్, పొటెల్ శ్రీనివాస్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'హామీలకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులు లేవు'

- ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్ లో కేటాయింపులు లేవని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఒక ప్రకటనలో విమర్శించారు. గత పది సంవత్సరాల నుండి నిరాశలో ఉన్న రాష్ట్ర ప్రజలకు ఎన్నో ఆశలు చూపి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు నిరాశే మిగిల్చిందని, ఏ ఒక వర్గానికీ సరిగ్గా న్యాయం జరగలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో నిరుద్యోగులు, మహిళలు, అసంఘటిత కార్మికులు, కుల వృత్తిదారులకు తదితర వర్గాలకు తగిన కేటాయింపులు లేవని, ముఖ్యంగా యూత్ డిక్లరేషన్, రెండు లక్షల ఉద్యోగాల కల్పన, నాలుగు వేల నిరుద్యోగ భృతి ప్రస్తావన లేదని, రూ.1,000 కోట్ల నిధులతో రూరల్ యూత్ ఫైనాన్సు కార్పొరేషన్, మహిళల ఆర్థికాభివృద్ధి, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలు కోసం నిధుల కేటాయింపులపై స్పష్టత లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుతో పాటు విద్య, వైద్యం కోసం బడ్జెట్‌లో మరింత నిధులు కేటాయించాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు.

విశిష్ట అలంకరణతో ఉప్పుగూడ మహంకాళి అమ్మవారు





- విజయవాడ కనకదుర్గ అమ్మవారి నుంచి పట్టువస్త్రాల సమర్పణ

నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

ఆషాఢ మాసం బోనాల కార్యక్రమంలో భాగంగా ఉప్పుగూడ మహాకాళి అమ్మవారికి ముత్తైదువుల ధరించే గాజులతో విశిష్టమైన అలంకరణ చేసి అమ్మవారిని పెద్ద ముత్తయిదువుగా అలంకరించారు. రంగు రంగు గాజు లతో అలంకరి ంచిన అమ్మవారిని చూసిన భక్తులు తరించిపోయారు. శుక్రవారం విజయవాడ కనకదుర్గ ఆలయం చైర్మెన్ సత్యనారాయణ, రమేష్ బాబు ఏఈ అమ్మవారికి పట్టు వస్త్రాలు, గాజులు, పసుపు, కుంకుమా, వడి బియ్యం అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ కనకదుర్గ ఆలయ కమిటీ సభ్యులు కుటుంబరావు ఏ.ఈ పి.సునీత, సూపరిడెంట్ ఆర్.శ్రీనివాస్, సెక్రటరీ వేద పండిత్, ఉండి శ్రీనివాస్, అర్చకులు ఉప్పుగూడ మహంకాళి అమ్మవారి దేవాల యం చైర్మెన్ జనగామ మధుసూదన్ గౌడ్, సురేందర్ ,సతీష్, ప్రదీప్, ఆనంద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'కార్గిల్ విజయ్ దివాస్ సైనిక దళాల అసాధారణ పరక్రమానికి నిదర్శనం'

- కార్గిల్ యుద్ధం విజయోత్సవం 25 ఏండ్లు సందర్భంగా ర్యాలీ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

కార్గిల్ విజయ్ దివస్ సైనిక దళాల అసాధారణ పరాక్రమానికి నిదర్శనమని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతమ్ రావు అన్నారు. తెలం గాణ సిటిజన్ కౌన్సిల్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శు క్రవారం నారాయణగూడలోని రాజా బహదూర్ వెంకట్ రామారెడ్డి మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులు, వారి కుటుంబాలకు దేశ ప్రజలు ఎల్లప్పుడూ రుణ పడి ఉంటారన్నారు. అనంతరం బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం కన్వీనర్ టి.రాజశేఖర్ రెడ్డి, లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పన్ డైరెక్టర్ లయన్.ప్రేమ్ చంద్ జైన్ మాట్లాడుతూ 1999 సంవత్సరంలో కార్గిల్ యుద్ధం జరిగి 2024 సంవత్సరానికి 25 ఏండ్లు పూర్తి అయ్యిందని, భారత సైనికుల విజయానికి అంకితం చేయబడిందన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రొమీల సీతా రాం మాట్లాడుతూ కార్గిల్ యుద్ధం విజయం సైనికుల పరా క్రమానికి దేశ గౌరవానికి చిహ్నమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అంబర్ పేట్ అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ ఎం.శ్యామ్ ముదిరాజ్, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ పాతబస్తీ అధ్యక్షులు ఎస్.రామకృష్ణ శాస్త్రి, మహంకాళీ ఓబీసీ ప్రెసిడెంట్ సాలాద్రి శ్రీనివాస్ యాదవ్, రిషిక కుమారి తదితరులు పాల్గొన్నారు.

'అగ్నిపథ్' పథకాన్ని ఉపసంహరించుకోవాలి

- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

భారత రక్షణ రంగాన్ని ప్రయివేటు పరం చేసే 'అగ్నిపథ్' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసం హరించుకోవాలని ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. 1999 నాటి కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ దళాలపై సాధించిన విజయాన్ని కాంక్షిస్తూ, భారతదేశ వీర సైనికుల త్యాగాలను స్మరించుకుందాం పేరిట అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న యుద్ధ ట్యాంక్ ఎదుట ఉగ్రవాదం నశించాలి, లాంగ్ లివ్ ఇండియన్ ఆర్మీ అంటూ నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్రలు మాట్లాడుతూ 1999 నాటి కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ దళాలపై సాధించిన విజయాన్ని స్మరించుకోవడానికి భారతదేశం ప్రతి సంవత్సరం జూలై 26న కార్గిల్ విజయ్ దివస్ ను జరుపుకుంటామన్నారు. అగ్నిపథ్ పథకం నిప్పులబాట పథకమని విమర్శించారు. మోడీ విధానాలు సైనికుల త్యాగనిరతిని దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. గతంలో సైనిక ఉద్యోగమంటే దేశభక్తితో కూడుకున్నదని, డ్యూటీలో మరణిస్తే అది వీరమరణం అవుతుందని, రిటైర్‌మెంట్ తర్వాతి జీవితానికి భరోసా ఉంటుందనే నమ్మకంతో సంవత్సరానికి 75 వేల మంది యువత సైన్యంలో చేరేవారని, అలాంటి ఆలోచనలకు పూర్తిగా భిన్నమైంది ఈ 'అగ్ని పథ్' పథకమన్నారు.అమెరికాలో అమలవుతున్న వాలంటరీ టూర్ ఆఫ్ డ్యూటీ (నిర్దిష్ట ప్రాంతంలో నిర్దిష్ట సైనిక సేవలు) అనే విధానం నుండి ఈ 'అగ్ని పథ్' పథకాన్ని రూపొందించారని ఆరోపించారు. సర్వరోగ నివారిణిగా ప్రచారం చేసిన ప్రయివేటీ కరణ ఇప్పటికే అనేక రంగాల్లో సర్వరోగాల నిలయంగా మారిందన్నారు.ఇప్పుడు సైన్యంలోకి ఈ రోగం విస్తరించిం దని, పౌర జీవితంలో రగిల్చే మత విద్వేషాలను మరింత పెంచిపోషించేం దుకు సైనిక రంగానికి కాషాయ రాజకీయాలు విస్తరిస్తున్నాయన్నారు. సైన్యంలోకి ప్రవేశ పెట్టిన కాంట్రాక్టీకరణ, కాషాయీకరణ విధానాలను అడ్డుకోవడం దేశ పౌరులందరి కర్తవ్యమని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు టి.సత్య ప్రసాద్, ఎం.శ్రీమాన్, హైదరా బాద్ జిల్లా అధ్యక్షులు ఆర్.బాలకృష్ణ, హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, రాష్ట్ర నేతలు మాజీద్ అలీ ఖాన్, రాజ్ కుమార్, శేఖర్, వంశీ, అనీల్ కుమా ర్, బాలు, మహేష్, మురళీ, కిరణ్, ధీరజ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేయడంలో ప్రభుత్వం విఫలం'



- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ 'వై' జంక్షన్ వద్ద ప్లకార్డులతో నిరసన ప్రదర్శన

నవతెలంగాణ-హిమాయత్ నగర్

3.Smt.Ganga Sundari W/o.Gade Ramamurty R/o.H.No.3-6-226, Flat No.303, Krishna Ratnam Apart ments, Street No.6, Himayath nagar,Hyderabad-5000 29.
4.Sri.Adavi Rama Rao S/o Late. A.S.Panthulu, R/o A-208, Nagarjuna Residency. Gachibowli, K.V.Ranga Reddy-5000 32.
5.Smt.Ivatury Venkata Lakshmi Sundari W/o.Ivaturi Subrahmanyam, R/o.E-1104 Adarsh Rhydhm, 71, Panduranga Nagar, Bannergatta, Bangalore 560076.
6.Sri.Chandra Shekhar Adavi S/o.Late.Adavi Ramachandra Rao Permanent R/o.H.No.1-3-1024/8/D/102, High Rise Apartments, Lower Tank Bunda Road, Marriot Courtyard Hotel,Kavadiguda, Musheerabad, Hyd-80.,Presently staying at U.S.A
7.Smt.Adavi Venkata Lakshmi Madhavi D/o.Late.A.Satyanarayana, W/o.Praveen. R/o.Flat No.688, Jains Insell Park, Near Hindusthan University, VTC Padur, Kanchipuram District, Tamil Nadu-603103.
8.Sri.Adavi Venkata Chaitanya, S/o.late.Satyanarayana,R/o.Flat No.B-108,Whisting Woods Apart ments, Kokapet, R.R.District.
9.Smt.Adavi Geeta Ramachandra Rao W/o.Late.Adavi Ramachandra Rao R/o.H.No.1-3-1024/8/D/102, High Rise Apartments, Lower Tank Bunda Road, Marriot Courtyard Hotel Kavadiguda, Musheerabad, Hyderabad-5000 80. ...Petitioners
AND
1.All Concerned
2.M/s.Axis Bank Ltd., Rep by its Manager Having its branch at Himayath Nagar
3.M/s.Canara Bank, Rep by its Manager Having its branch at Basheerbagh, Hyderabad. ...Respondents

Whereas the Petitioners namely Sri.Adavi Sunder Rao and others have filed the above OP for granting of Succession Certificate for declaring them as successors of Late Sri Adavi Krishna Rao under Indian Succession Act in respect of the securities mentioned in the Schedule of the OP against M/s. Axis bank and M/s. Canara Bank etc., The Hon'ble Court was pleased to order for publication to all concerned. Therefore All concerned who have any claim or objection against the petitioners claim are hereby summoned to appear before the Hon'ble I Senior Civil Judge, City Civil Courts, at: Hyderabad., in person or through a pleader **on 13-08-2024 at 10.30 A.M** and further you are hereby directed to file your objections/ claims and to produce the relevant documents in your support, otherwise the above case will be heard and determined on merits and in your absence. Hence this Court Notice.

(BY ORDER OF THE HON'BLE COURT)
M/s. K. KONDALA RAO,
Advocates,
Flat No.103, Dr.K.L.Rao Residency,Vidyanagar, Hyderabad-500 044.
Mobile No 9848274789

IN THE COURT OF THE HON'BLE PRL., DISTRICT JUDGE AT: BHONGIR
A.S. NO. 37 OF 2024

Between:
Bandlapally Jalajakshi, ...*Appellant*
AND
Shanker Gangaram Chennuri & another .....*Respondents*

To
(R-1)Shanker Gangaram Chennuri, S/o: Gangaram Chennuri, aged about 56 years, Occ: Business, R/o: Plot No.41, P&T Colony, Gandhi Nagar, Kawadiguda, Hyderabad-80
(R-2) Chennuri Tapasvi, S/o: Dammaiah, aged: about 53 years, Occ: Business, R/o: Flat No.307, Samyukta Apartments, Street No.4, Habsiguda, Hyderabad.

NOTICE

Please take notice, that the above named Appellant has filed the above appeal against you as the respondents No. 1 and 2 on the aggrieved by the decree and judgment passed on 31-01-2024 in O.S.No. 79/2018, on the file of Prl., Junior Civil Judge, at Bhongir in respect of the lands in Sy. No.393/B admg Ac.1-00 gts is situated at Laxmi Thanda, Cheekatimamidi village, Bommalaramaram Mandal, Yadadri Bhuvanagiri district and the said appeal is posted to 07-08-2024 for your appearance. Therefore you may appear in person or through an Advocate by 10-30 A.M. on 07-08-2024. In case of your absence on the said date and time before the said court, the matter will be decided in ex-parte.

//BY ORDER OF THE HON'BLE COURT//
PAILLA LINGA REDDY
Place: Bhongir, Date: 26-07-2024 Advocate, Bhongir, Cell: 98480 26024

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు,
శ్రీకాకుళం.
O.S. No. 6 / 2010

Between:
Jami Rajasekhar ..... Plaintiff
And:
1) Jami Rama Rao (died)
2) Gurugubelli Suryanarayana (died)
3) Vibuti Prabhakara Rao @ Siddanthi (died)
4) Jami Chandrasekhar and others .....Defendants

To,
Sivalanka Ramadevi @ Devisri W/o Late Kondala Rao, Hindu, aged 61 years, Household duties, r/o Raju Colony, Maseed Galli, Balanagar, Hyderabad, State of Telangana ... Defendant No. 15

పై నెంబరు **O.S. No. 6/2010** దావాలో మీరు 15వ డిఫెండెంటుగా యున్నారు. మీ అమ్మగారైన లేటు విభూతి సత్యవతమ్మ W/o ప్రభాకరరావు గారు (Defendant No. 8) చనిపోయినందున ఆయన వారసులుగా 15 నుండి 22 డిఫెండెంట్లుగా చేరియున్నారు. సదరు **O.S. No. 6/2010** లో మీకు ఎన్నిమార్లు నోటీసులు కట్టిన మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోనందున సదరు పై కోర్టువారు పబ్లికేషన్ ఆర్డర్ చేసియున్నారు. కావున సదరు కోర్టువారు తే.05.08.2024దీన మీ హాజరు నిమిత్తం వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజున మీరు స్వయంగా గాని మీ వకీలు ద్వారా గానీ హాజరై మీ అక్షేపనలు తెలియజేస కొనవలెను. లేనియెడల మీకు పరోక్షంగా తీర్పు చెప్పబడును.

శీర శంకరరావు,
న్యాయవాది
శ్రీకాకుళం, శ్రీకాకుళం జిల్లా,
ఆంధ్రప్రదేశ్
సెల్: 9182012843

IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
O.S.NO.336 OF 2023

BETWEEN:
SMT. BHEEMIDI SABITHA REDDY AND OTHERS ...PLAINTIFFS
AND
SMT.GURRAM RADHIKA AND OTHERS ...DEFENDANTS

To
D-7.Indus Towers Limited, a company incorporated under the Companies Act 1956, having its circle office at 3 rd Floor, Usha Jubilee Town, Road No.36, Jubilee Hills, Hyderabad- 500033 and registered office at Aravali Crescent-I, Nelson Mandela Road, Vasant Kuni, Phase-II, New Delhi, 110070, through its Authorized signatory, Mr, Ashish Sharma.
D-9.Smt, B.Kalpana, W/o B.Rajesh Goud, Aged about 39yrs, Occ: Agriculture, R/o H.No. 18-1-337/21 9/25, Shankarbagh, Uppuguda, Hyderabad

NOTICE

The Plaintiffs had filed the above suit for Partition and Separate Possession against the Defendants which includes you in respect of Suit Schedule Property. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted **to 23.08.2024 at 10.30 a.m.** Therefore you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.

Sd/-
P.ACHUTHAM REDDY,
G.RAJENDER REDDY,
ADITYA VARDHAN REDDY
Advocates,
H.No.1-8-732/16,
1st Floor, Bhagyanagar Jr.College Building, Vegetable Market Road, Nallakunta, Hyderabad.
Phone: 9848896888

జిల్లా విద్యాధికారినికి శుభాకాంక్షలు వెల్లువ..



నవతెలంగాణ-కూకట్‌పల్లి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూకట్‌పల్లిలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ 1927 మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వీఎస్ఎస్ శర్మ ఆధ్వర్యంలో.. రాష్ట్రంలోని భాషా పండితుల పీఈటీల పదోన్నతులు నిర్విఘ్నంగా పూర్తి చేస్తూ, పదోన్నతులు కల్పించడంలో భాషా పండితులకు న్యాయం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. జిల్లా విద్యాధికారి విజయ కుమారికి పదోన్నతులు పొందిన వారు కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. డీఈఓ విజయ కుమారిని శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా పదోన్నతులు రాని భాషా పండితులకి త్వరలో అప్గ్రేడేషన్ పూర్తి అయ్యే విధంగా సహకారం అందించాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శర్మతో పాటు, ఏఎంఓ రవీంద్ర, రాజు, మాణిక్యం, సుజాత, కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శివరాత్రి యాదగిరికి శుభాకాంక్షల వెల్లువ..



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అక్షరయోధులు, ట్రస్మా రాష్ట్ర కార్యానివాహక అధ్యక్షులు, చైతన్య విద్యానికేతన్ పాఠశాలల చైర్మెన్, జగద్గిరిగుట్ట జేఏసీ చైర్మెన్, శివరాత్రి యాదగిరి జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం నియోజకవర్గ గ్రేటర్ కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి, చింతల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ రఫీలు శివరాత్రి యాదగిరి దంపతులను పాఠశాల ప్రాంగణంలో శాలువాతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శివరాత్రి మంగ యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు గూడ సంతోష్, పి.సతీష్ రెడ్డి, గణేష్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో ఎన్నికల నగారా..!

- 'స్థానిక' పోరుకు సర్కార్ కసరత్తు..!
- సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో నిర్వహణ
- పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు
- ఆశావాహుల ఎదురుచూపులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

గడువు తీరిన గ్రామపంచాయతీ పాలకవర్గాల ఎన్నికలకు ముహూర్తం కుదిరింది. త్వరలోనే పల్లెల్లో ఎన్నికల నగారా మోగనుంది. మరో రెండు, మూడు నెలల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తున్నట్టు సమాచారం. శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రి సీతక్క, పంచాయతీరాజ్ అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికలపై సమావేశం నిర్వహించి, పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు తెలుస్తోంది. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలనేది ఆగస్టు 1వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నట్టు సమాచారం. జూన్‌లోనే ఎన్నికలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి గతంలో ప్రకటించినా.. ఆ దిశగా అడుగులు పడకపోవడంతో ఫిబ్రవరి 2వ తేదీ నుంచి పల్లెల్లో ప్రత్యేకాధికారుల పాలన విధించారు.

పాత రిజర్వేషన్ల ప్రకారమే..

పాత రిజర్వేషన్ల ప్రకారమే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం కనిపిస్తోంది. కులగణన చేయడానికి ఐదు నెలల సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. దీంతో కేంద్ర నుంచి వచ్చే నిధులు వెనక్కి పోతాయని భావిస్తున్న ముఖ్యమంత్రి, ఆలోపే ఎన్నికలు నిర్వహించేందుకు సుముఖంగా ఉన్నట్టు తెలుస్తోంది. 2019లో జీపీ ఎన్నికల సందర్భంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 గ్రామపంచాయతీ చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారమే నాడు ఎన్నికలు నిర్వహించారు. దీని ప్రకారం రిజర్వ్‌డ్ పంచాయతీలకు పదేండ్లపాటు ఒకే రిజర్వేషన్ ఉంచి ఎన్నికలు నిర్వహించే వెసులుబాటు కల్పించేలా చట్టంలో పొందుపర్చారు. దీంతో ఈ పర్యాయం కూడా పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ రెడీ అవుతున్నట్టు సమాచారం.

ఆరు నెలలుగా 'ప్రత్యేక' పాలన..

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మొత్తం 61 గ్రామ పంచాయతీలు, 600కు పైగా వార్డులు ఉన్నాయి. వీటికి 2019లో ఎన్నికలు నిర్వహించారు. అదే ఏడాది ఫిబ్రవరి 2వ తేదీన పంచాయతీ పాలకవర్గాలు కొలువు దీరాయి. ఐదేండ్లపాటు పాలక వర్గాలు గ్రామాల్లో అభివద్ధి కార్యక్రమాలు నిర్వహించాయి. పాలకవర్గాల పదవీ కాలం ఈ ఏడాది ఫిబ్రవరి 1వ తేదీతో ముగిసింది. ఆ మరుసటి రోజు నుంచి ప్రత్యేకాధికారులు పాలనా బాధ్యతలు చేపట్టారు. ఆరు నెలలుగా వీరి పర్యవేక్షణలోనే గ్రామాల్లో పాలన సాగుతోంది.

ఎన్నికలకు ఏర్పాట్లు చేసినా..

గతేడాది డిసెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు కూడా నిర్వహించాలని భావించింది. పార్లమెంట్ ఎన్నికల అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కలెక్టర్లకు ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఆదేశాలు సైతం జారీ చేసింది. ఈ మేరకు జిల్లా అధికారులు ఏర్పాట్లు కూడా చేశారు. కానీ ఎలాంటి కార్యాచరణ ముందుకు సాగలేదు.

సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో ఎన్నికలు..!

ఈ ఏడాది జనవరి 31వ తేదీతో గ్రామపంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం ముగిసింది. దీంతో ఆగస్టు 1వ తేదీ నాటికి ఆరు నెలలు పూర్తవుతుంది. ప్రస్తుతం పల్లెల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. ఆరు నెలలు దాటితే కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన గ్రాంట్స్ ఆగిపోనున్నాయి. దీంతో ఆఘమేఘాల మీద పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఆగస్టు 15వ తేదీ వరకు రూ.2లక్షల వరకు రుణమాఫీ కూడా పూర్తికానుంది. దీంతో రైతుల్లో ఆనందం ఉండే అవకాశాలు ఉన్నాయి. ఈ సమయంలో పంచాయతీ ఎన్నికలకు సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో వెళ్తే కాంగ్రెస్‌కు లబ్ది చేకూరే అంశాలు ఉన్నట్టుగా ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. త్వరలోనే నోటిఫికేషన్ కూడా విడుదలయ్యే ఆవకాశం ఉంది.

ఆశావహుల ఎదురుచూపు..

గ్రామస్థాయి నేతలు పంచాయతీ ఎన్నికల సమరం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ జూన్‌లో ఎన్నికలు ఉంటాయనే ఉద్దేశంతో పోటీకి ఆయా పార్టీల నేతలు అన్నీ సిద్ధం చేసుకున్నారు. అయితే ఎన్నికలు ఆలస్యం కావడంతో ఎప్పుడు జరుగుతాయోనని ఆరు నెలలుగా ఆరా తీస్తున్నారు. గతంలో సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులుగా ఉన్న వారితోపాటు కొత్త వారు కూడా ఈ సారి పోటీకి ఉవ్విళ్లూరుతున్నారు. దీంతో 'స్థానిక' బరిలో నిలబడేందుకు రాజకీయ పార్టీల మద్దతు కోసం ఆశావహులు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.

బోనాల సందర్భంగా.. అమ్మవారి ఆలయంలో పూజలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆషాడ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా..కూకట్‌పల్లిలోని పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో... కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , ఎమ్మెల్సీ కె.నవీన్ కుమార్, స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, కార్పొరేటర్ రోజా దేవి రంగారావు, అమ్మవారి ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

స్మితా సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలి



- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సభ్యులు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

దివ్యాంగులను కించపరిచే విధంగా ట్విట్టర్లో వ్యాఖ్యలు పోస్ట్ చేసిన ఐఏఎస్ అధికారిని స్మిత సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సభ్యులు(ఎన్.పి.ఆర్.డి) డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సైబరాబాద్ కమిషనరేట్ బాలనగర్ జోన్ పరిధి, జగద్గిరిగుట్ట సిఐ. కే.క్రాంతికుమార్‌కు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు జంగిటి మల్లేష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. వికలాంగుల హక్కుల చట్టం 2016 సెక్షన్ 92 సైబర్ చట్టం(ఆర్.పి.డి.)ప్రకారం ఆమెపై చర్య తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు ఆదర్శ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పటిష్టానికి కృషి చేయాలి



- ఎమ్మెల్యే అరెకేపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ పటిష్టానికి కృషి చేయాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ సూచించారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి ఎనక్లేవ్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాషా ఎమ్మెల్యే గాంధీ నివాస కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీలో చేరగా.. ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి సాదరంగా ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత చూపు కాంగ్రెస్ వైపు అని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందిస్తున్న ప్రజాపాలన చూసి ఆకర్షితులై.. చాలా మంది బీఆర్ఎస్ పార్టీ ని విడి కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్‌లో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కలిపిస్తామని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయలని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంను ఎంతగానో అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని, కాంగ్రెస్‌కి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని పేర్కొన్నారు. కార్యకర్తలే పార్టీకి శ్రీరామ రక్ష అని, యువత అంతా కాంగ్రెస్ వైపే ఉంది అని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటూ కంటికి రెప్పలా చూసుకుంటామని తెలియచేసారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. అందరికి మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటామని, ప్రతి ఒక్కరం కష్టపడాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. మియాపూర్ డివిజన్ అభివృద్ధికి మీరు, నేను అందరం కలిసి సమిష్టి కృషి చేయాలని తెలిపారు. తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయని, మియాపూర్ డివిజన్ లో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మోహన్ ముదిరాజు, గంగాధర్, డిఎస్ఆర్ కె.ప్రసాద్, మహేందర్, గిరి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కార్గిల్ వీరుల త్యాగాలు మరువలేనివి..



- జేఎన్‌టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు రాహుల్ నాయక్, బ్రహ్మం గౌడ్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన సైనికుల త్యాగాలను మరువలేనివని జేఎన్‌టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు రాహుల్ నాయక్, బ్రహ్మం గౌడ్ లు అన్నారు. కార్గిల్ విజయ్ దివస్ సంధర్బంగా శుక్రవారం జేఎన్‌టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో.. జేఎన్‌టీయూహెచ్ క్యాంటీన్ నుంచి ప్రధాన ధ్వారం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్గిల్ యుద్ధంలో ప్రాణాల ను కోల్పోయిన సైనికులకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యావత్ దేశం అంతా కార్గిల్ విజయ్ దివస్‌ను గత 25 సంవత్సరాలుగా ఘనంగా జరుపుకుంటున్నదన్నారు. 1999 లో కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ దాడిని భారత సైన్యం ప్రతిఘటించి మన దేశానికి ఘన విజయాన్ని సాధించిందన్నారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడారన్నారు. కార్గిల్ యుద్ధం సమయంలో మన దేశ సైనికులు చూపించిన ధైర్యం, సమర్పణా భావం , త్యాగం యావత్ భారతావనికి గర్వకారణమన్నారు. భారత సైన్యం చేసిన ప్రతిజ్ఞ, దేశ రక్షణలో వారి పాత్ర అప్రతిహతమని కొనియాడారు. దేశాన్ని ప్రపంచంలో విశ్వ గురు స్థానంలో ఉంచే ప్రయత్నం చేయాలన్నారు. ఆ రకంగా యువత ఆలోచనలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు శివ కృష్ణ, సిద్ధార్థ, చంద్రశేఖర్ పటేల్, పవన్ కుమార్ మహారాజు, సాయి చరణ్ గౌడ్, స్నేహిత్ కళ్యాణ్, ప్రేమ్ కుమార్ రంజిత్ యాదవ్, సాయికుమార్ పరిశోధక విద్యార్థులు రామకృష్ణ పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, 130 డివిజన్ పరిధిలోని సూరారం కాలనీలో కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమాన్ని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వారాల మహేష్ ఆధ్వర్యంలో.. కార్గిల్ వీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ.. నగరంలో కాగడాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

విద్యుత్ అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటన..



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ పరిధిలోని నేతాజీ కాలనీలో నాలుగు స్తంభాలు వంగిపోయి పడిపోయే ప్రమాదం ఉందని స్థానికులు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దృష్టికి శుక్రవారం తీసుకువెళ్లారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని నేతాజీ కాలనీ ఏడిఈ సూర్య ప్రకాష్, ఏఈ మౌనిక కలిసి నేతాజీ కాలనీలలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి పర్యటించారు. ఆ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ అత్యవసర వర్క్ కింద అనుమతి తీసుకుని నాలుగు స్తంభాలు త్వరగా వేయాల్సిందిగా ఆయన కోరారు. అందుకు స్పందన అధికారులు అతి త్వరలో విద్యుత్ స్తంభాలు వేస్తామని ఏడీఈ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేతాజీ కాలనీ జనరల్ సెక్రెటరీ రాంనర్సయ్య కృష్ణాచారి, స్వామి ఎల్వి నాయుడు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేత



- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం.శంకర్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

హెచ్ఎంటీ శాతవాహన కాలనీ ప్లాట్ నెంబర్ 83 ఇంటి యజమాని రాములుకు తాగునీటి కనెక్షన్ వెంటనే ఇవ్వాలని కోరుతూ సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం.శంకర్ శుక్రవారం మెట్రో వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ ప్రభాకర్‌కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎం.శంకర్ మాట్లాడుతూ గత 7 సంవత్సరాలుగా హైదరాబాద్ నడి ఒడ్డున హెచ్ఎంటీ శాతవాహన నగర్‌లో నివాసం ఉంటున్న రాములుకు హెచ్ఎంటీ శాతవాహన వెల్ఫేర్ అసోసియేషన్ వాళ్లు మంచినీటి కనెక్షన్ ఇవ్వకపోగా రెండు లక్షల రూపాయలు చెల్లించాలని వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఇట్టి విషయంపై జనరల్ మేనేజర్ ప్రభాకర్‌ని వివరణ కోరగా.. గత రెండు మూడు సంవత్సరాల నుంచి మా దృష్టికి ఇట్టి సమస్య వచ్చిందని కానీ.. వెల్ఫేర్ అసోసియేషన్ వాళ్లే ఇట్టి సమస్యలు పరిష్కరించాలని వారు చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగం నుంచి మంచినీళ్ల కనెక్షన్ ఇవ్వకపోతే ఏమి చర్యలు ఉండవని సీపీఐ(ఎం) నాయకులు నిలదీయగా వారితో మాట్లాడి సమస్యను పరిష్కరించి కనెక్షన్ ఇచ్చే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బి రాములు, ఏ నరసింహ, గౌతమ్, ఇంటి యజమాని రాములు, తదితరులు పాల్గొన్నారు.

టీబీఎస్పీకి నిధులు కేటాయింపు పై హర్షం



- శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఈ బడ్జెట్‌లో తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు నిధులు కేటాయించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం తరపున సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు రూ.50 కోట్ల నిధులు మంజూరు చేసిన విషయాన్ని పత్రిక ద్వారా తెలుసుకున్న సందర్భంగా శుక్రవారం సూరారం కాలలోని వాసుదేవ ఆశ్రమంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను నమ్ముకొని అప్పులు చేసి తమ పిల్లలను విదేశీ విద్య కోసం విదేశాలకు పంపించి, సంవత్సర కాలంగా టీబీఎస్పీ నుంచి చేయూత కోసం ఎదురు చూస్తున్న కుటుంబాలకు బెస్ట్ స్కీం కింద దరఖాస్తు చేసుకున్న సుమారు వేయి కుటుంబాలకు కలిపి 50 కోట్ల రూపాయలు కేటాయించడం వలన ఎంతో లబ్ధి చేకూరుతుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అయితే గత ప్రభుత్వం పరిషత్‌కు ఏటా రూ.100 కోట్లు నిధులు కేటాయిస్తే... ప్రస్తుత ప్రభుత్వం కూడా రూ.100 కోట్లు నిధులు కేటాయిస్తుందని ఆశించామని కానీ గత సంవత్సర కాలంగా మానసిక వేదనతో గురౌతున్న కుటుంబాలకు ఊరట కల్పించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం యాభై కోట్లు కేటాయించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. త్వరిత గతిన తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు చైర్మెన్‌ను, ఇతర కార్యవర్గంతో పాటు జిల్లాకు ఒక ప్రతినిధిని నియమించి బ్రాహ్మణుల సంక్షేమానికి మరింత కట్టుబడాలి ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇట్టి నిధుల కేటాయింపు కోసం సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క, సహకరించిన బ్రాహ్మణ సంఘం నాయకులకు పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతాపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ముఖ్య సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు గడ్డం రాంబాబు, హనుమంతరాయ శర్మ, సుబ్రహ్మణ్యస్వామి, జనమంచి శశికుమార్ శర్మ, సింహాచలం శ్రీధరాచార్యులు, హరి రాఘవేంద్ర, సాయి రాం, వెంకట రమణా చార్యులు, కోటేశ్వర్ రావు, పాల్గొన్నారు.

ఫలహారం బండి ఊరేగింపులో.. తూము శ్రావణ్ కుమార్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

బోనాల పండుగ సందర్భంగా కూకట్‌పల్లి దేవీ నగర్‌లో, శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. అభిలాష్ గౌడ్ మిత్రమండలి వారి ఆహ్వానం మేరకు.. అసోసియేషన్ ఆధ్వర్యంలోని ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్, అక్షయ్, ప్రశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి పున: ప్రతిష్టాపన



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మైసమ్మనగర్ సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బొడ్రాయి పునర్ ప్రతిష్ట చివరి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్,సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సుభాష్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డిలతో పాటు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి, వివిధ ప్రాంతాలకు చెందిన రాజకీయ నేతలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కార్పొరేటర్‌లను శాలువాలతో సన్మానించారు. అనంతరం కార్పొరేటర్ కొలుకుల జగన్ మాట్లాడుతూ బొడ్రాయి కార్యక్రమాన్ని ఐకమత్యంగా నిర్వహించిన మైసమ్మనగర్ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. డివిజన్‌తో పాటు, ఈ ప్రాంతంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం నాయకులు పిల్లి ఆంజనేయులు, ఎం.రవీందర్ రెడ్డి, బ్రహ్మానందం చారి, కురుమారెడ్డి, హనుమంత్ చారి, మనోహర్ చారి, కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-బడంగ్ పేట్

ఎస్సీలకు బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించరని నిరసిస్తూ బడంగ్‌పేట్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ ఎస్సీ మోర్చ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కుంటి భాస్కర్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. బీజేవైఎం మున్సిపల్ అధ్యక్షులు రాలగూడం రామకష్టారెడ్డి, నాయకులు సురేందర్ రెడ్డి, జగదీశ్వర్ రాజు, మల్లేష్, రాజేందర్ రెడ్డి, గుమ్మడి రవికాంత్ రెడ్డి, నరసింహ, శివ, వెంకటేష్ పాల్గొన్నారు.

నూతన అధ్యక్షులుగా యంజాల దర్శన్



నవతెలంగాణ-బడంగ్ పేట్

జల్ పల్లి గ్రామంలో సత్య హరిచంద్ర స్మశాన వాటిక నూతన కమిటీ అధ్యక్షులుగా యాంజాల దర్శన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం జల్‌పల్లి గ్రామంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా యంజాల సురేష్, ప్రధాన కార్యదర్శి జి. ఆర్. దానయ్యసహాయ కార్యదర్శి యంజాల మహేందర్, కోశాధికారిగా యంజాల జంగయ్య,కమిటీ సభ్యులుగా కంచ మహేందర్, వై.నరసింహ, యంజాల అర్జున్, సలహాదారులుగా ఆవుల శ్రీశైలం, యాంజాల మహేందర్, రామారావు, వై. నరసింహ, వై. యాదగిరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షులుగా నియమించిన వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

కొత్త జీవితమే పరిష్కారం

ప్రేమ... దీన్ని అందరూ కోరుకుంటారు. అలాగే ఆమె కూడా అతన్ని ప్రాణంగా ప్రేమించింది. అతనితోనే తన జీవితం అనుకుంది. కానీ పెద్దలు ఆ ప్రేమను తీవ్రంగా వ్యతిరేకించారు. అయినా ఆమె మనసు అతన్నే కోరుకుంది. జీవితం అతనితోనే అని నిర్ణయించుకుంది. ఏండ్లు గడుస్తున్నా అతనికోసమే ఎదురు చూసింది. ఇంతకీ ఆమె ఎదురు చూపు ఫలించిందా? అతడు ఆమె జీవితంలోకి వచ్చాడా? అది తెలుసుకోవాలంటే ఈ వారం ఐద్వా అదాలత్ చదవాల్సిందే...



ప్రియ, అశోక్ ఒకే స్కూల్లో చదువుకున్నారు. ఒకరంటే ఒకరికి చిన్నప్పటి నుండి ఎంతో ఇష్టం. పదో తరగతి తర్వాత ఇంటర్ కూడా ఇద్దరూ ఒకే కాలేజీలో చేరారు. ఒకరిని విడిచి ఒకరు ఉండేలి స్థితికి వచ్చారు. కొన్ని రోజుల్లోనే కాలేజీ మొత్తానికి వీరి ప్రేమ గురించి తెలిసిపోయింది. ఇద్దరూ కలిసి సరదాగా సినిమాలకు, పార్కులకు వెళ్లేవారు. ఇంత వరకు అంతా బాగానే ఉంది. వచ్చిన సమస్య ఏమిటంటే వీరిద్దరి కులాలు వేరు. పైగా ప్రియ వాళ్ళు కాస్త స్థితి మంతులు. అశోక్‌కు పెద్దగా ఆస్తిపాస్తులేమీ లేవు. ఇంటర్ సెకండియర్‌లో ఉన్నప్పుడు వీరి ప్రేమ గురించి ప్రియ వాళ్ళ ఇంట్లో తెలిసిపోయింది. ఆ సమయంలో ఆమెను ఏమీ అనకుండా పరీక్షలు పూర్తికాగానే డిగ్రీ కోసం హాస్టల్లో చేర్పించారు. ఆమె దగ్గర ఫోన్ లేదు. బయట ఎవరితో మాట్లాడే అవకాశం కూడా లేదు. ఎవరితో ఎలాంటి కమ్యూనికేషన్ లేకుండా పోయింది. అలా ఐదేండ్లు గడిచిపోయాయి.

కానీ ప్రియ ఎప్పుడూ అశోక్ గురించే ఆలోచిస్తూ ఉండేది. ఎలాగైనా అతన్ని కలవాలని, మాట్లాడాలని అనుకునేది. అలా ఆలోచిస్తూ ఆకలి, నిద్ర మర్చిపోయింది. దేనిపైనా ధ్యాస ఉండేది కాదు. దాంతో కొంత కాలానికి ఆమె ఆరోగ్యం పాడైపోయింది. అయినా తల్లి దండ్రులు ఆమెను ఇంటికి తీసుకురాలేదు. అక్కడే ఉంచి చికిత్స చేయించారు. చదువు పూర్తయిన తర్వాత ఇంటికి తీసుకొచ్చి పెండ్లి సంబంధాలు చూడడం మొదలుపెట్టారు. ప్రియకు మాత్రం అశోక్ గురించే ఆలోచన. మరో ఆలోచనే లేకుండా పోయింది.

> ప్రియ ఎప్పుడూ అశోక్ గురించే ఆలోచిస్తూ ఉండేది. ఎలాగైనా అతన్ని కలవాలని, మాట్లాడాలని అనుకునేది. అలా ఆలోచిస్తూ ఆకలి, నిద్ర మర్చిపోయింది. దేనిపైనా ధ్యాస ఉండేది కాదు. దాంతో కొంత కాలానికి ఆమె ఆరోగ్యం పాడైపోయింది. అయినా తల్లి దండ్రులు ఆమెను ఇంటికి తీసుకురాలేదు. అక్కడే ఉంచి చికిత్స చేయించారు.

'అశోక్‌ను ప్రేమిస్తున్నాను, అతన్నే పెండ్లి చేసుకుంటాను' అని తల్లిదండ్రులకు చెప్పాలనుకుంది. మనసులో ఒకరిని పెట్టుకొని మరొకరిని పెండ్లి చేసుకోవడం ఆమెకు అస్సలు ఇష్టం లేదు. అలా చెప్పాలంటే ముందు తను అశోక్‌ను కలవాలి.

కానీ అశోక్‌ని కలవడం ఎలా? ఫోన్ చేయడానికి కూడా అతని నెంబర్ మారిపోయింది. తాను ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత ఇద్దరికీ మ్యూచవల్‌గా ఉండే స్నేహితుల సహాయంతో ఎలాగో అశోక్ ఫోన్ నెంబర్ తెలుసుకుంది. ఎలాగైనా అతన్ని కలిసి తన ప్రేమను అశోక్‌కు చెప్పాలనుకుంది. కానీ ఇక్కడ పరిస్థితి దానికి పూర్తి విరుద్ధంగా ఉంది. ఆమె అతని దగ్గరకు వెళ్ళే సరికి అశోక్ వేరే అమ్మాయితో, చిన్న పాపతో కనిపించాడు. అది చూసి ప్రియ తట్టుకోలేకపోయింది. తాను ఏండ్ల నుండి అశోక్ కోసం ఎదురు చూస్తుంది. కానీ అతను మాత్రం ఆమెను మర్చిపోయి ఇంకో అమ్మాయితో ఆనందంగా కనబడటంతో ఏం చేయాలో అర్థం కాలేదు. దాంతో ఐద్వా అదాలత్ దగ్గరకు వచ్చింది.

> తన ప్రేమను అశోక్‌కు చెప్పాలి అనుకుంది. కానీ ఇక్కడ పరిస్థితి దానికి పూర్తి విరుద్ధంగా ఉంది. అశో వేరే అమ్మాయితో, చిన్న పాపతో కనిపించాడు. అది చూసి ప్రియ తట్టుకోలేకపోయింది. తాను కొన్నేండ్ల నుండి అశోక్ కోసం ఎదురు చూస్తుంది. కానీ అతను మాత్రం ఆమెను మర్చిపోయి ఇంకో అమ్మాయితో ఆనందంగా కనబడటంతో ఏం చేయాలో అర్థం కాలేదు.

'అశోక్ నన్ను ఎప్పటికీ మర్చిపోలేడు. నన్ను కాదని ఇంకొకరిని అతని జీవితంలోకి ఆహ్వానించలేడు. అసలు ఆ అమ్మాయికీ అశోక్‌కి సంబంధం ఏమిటో అర్థం కావడం లేదు? మా అమ్మానాన్న మా పెండ్లికి ఒప్పుకోక పోతే ఇద్దరం కలిసి వేరే చోటికి వెళ్ళి ఉంటాం. మాకు ఎవరితో సంబంధాలు అవసరం లేదు. ఎలగైనా అశోక్‌తో మాట్లాడి మా పెండ్లి జరిపించండి' అంటూ ఏడ్చింది. సరే అని మేము అశోక్‌కు ఫోన్ చేసి పిలిపించాము.

అశోక్ వచ్చి ప్రియను చూసి ఆశ్చర్యపోయి 'ప్రియా ఎలా ఉన్నావు, ఇన్ని రోజులు ఎక్కడికి వెళ్లావు. అసలు నాకు ఒక్క మాట కూడా చెప్పకుండా వెళ్ళిపోయావు. నీ కోసం ఎంత వెతికానో, కనీసం ఫోన్ అయినా చేసి మాట్లాడొచ్చు కదా?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించాడు. ఇలా ఇద్దరూ కొద్ది సేపు మాట్లాడు కున్న తర్వాత 'మేము ఇరు కుటుంబాల పెద్దలతో మాట్లాడి మీ పెండ్లికి ఒప్పిస్తాం, ఇద్దరూ పెండ్లి చేసుకొని సంతోషంగా ఉండండి' అని చెప్పాము.

దానికి అశోక్ 'లేదు మేడమ్, నేను ఈ పెండ్లి చేసుకోలేను. నాకు ఇంతకు ముందే నా మరదలితో పెండ్లి జరిగిపోయింది. ఒక పాప కూడా ఉంది' అన్నాడు. 'మరి ప్రియను ప్రేమిస్తున్నానని చెప్పావు' అంటే 'అవును మేడం నేను ఇప్పటికీ ప్రియనే ప్రేమిస్తున్నాను. కానీ ఆమె నన్ను వదిలి పెట్టి వెళ్లిపోయింది. నిజానికి ఆమె తల్లిదండ్రులే నన్ను ప్రియకు దూరం చేశారు. నేను ఎంత ప్రయత్నించినా ప్రియ ఆచూకి తెలియలేదు. ఆమె కోసం వెతికే ప్రయత్నం చేస్తుంటే 'ఇప్పుడు ఆమెను కేవలం దూరంగా మాత్రమే పంపించాము. ఇలాగే నువ్వు ప్రియ కోసం వెదికితే తనని చంపేస్తాం' అని బెదిరించారు. ఈ విషయంలో మా అమ్మానాన్నలతో పంచాయితీ కూడా పెట్టించారు. తర్వాత మేము అక్కడి నుండి వేరే చోటకు మారిపోయాము. కొద్ది రోజులకే మా నాన్న చనిపోయారు. అప్పటి నుండి కుటుంబ ఆర్థిక పరిస్థితి అస్సలేం బాగోలేదు. దాంతో నేను చదువు మధ్యలో మానేసి ఉద్యోగంలో చేరాను' అన్నాడు.

'అంతా బాగానే ఉంది ప్రియంటే ఇష్టమున్న వాడికి వేరే పెండ్లి ఎందుకు చేసుకున్నావు' అని అడిగితే, 'అనుకోని పరిస్థితుల్లో నా మరదలితో పెండ్లి జరిగింది. తను ప్రేమించిన అబ్బాయి ఆమెను మోసం చేసి వదిలిపెట్టి పోయాడు. అప్పటికే ఆమెకు మూడో నెల. దాంతో ఆత్మహత్య చేసుకోడానికి ప్రయత్నించింది. తనను కాపాడుకోవడం కోసం నా మరదలిని పెండ్లి చేసుకున్నాను. ఇప్పుడు ప్రియ కోసం తనని వదిలేస్తే అన్యాయం చేసినవాడినవుతాను. అందుకే ఇప్పుడు ప్రియను నేను పెండ్లి చేసుకోలేను' అన్నాడు.

కానీ అతని మాటలను ప్రియ ఒప్పుకోడానికి సిద్ధంగా లేదు. 'నాకు అశోక్ అంటే చాలా ఇష్టం. నేను అతనితోనే ఉంటాను' అంటుంది. దానికి మేము 'ఎలా జరిగినా అతనికి పెండ్లి అయ్యింది. భార్యా, పాప ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నువ్వు అతనితో ఉండాలనుకోవడం సరైనది కాదు. ప్రేమించుకున్న వారందరూ పెండ్లి చేసుకోవాలని లేదు. కానీ పెండ్లి చేసుకున్న వ్యక్తిని ప్రేమిస్తేనే వారి జీవితం సంతోషంగా ఉంటుంది. భార్యాభర్తల మధ్య ప్రేమ ఉంటేనే ఆ బంధం ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సాగిపోతుంది. కాబట్టి అశోక్‌ను మర్చిపోయి నువ్వు కూడా కొత్త జీవితం ప్రారంభించి. అనవసరంగా వారిద్దరి మధ్యకు వెళ్ళి నీ జీవితాన్ని, వారి జీవితాన్ని పాడుచేసుకోవద్దు. నీ తల్లిదండ్రులు చూపించిన అబ్బాయిని పెండ్లి చేసుకొని సంతోషంగా ఉండు. పాత విషయాలు గుర్తు చేసుకుంటే నీ భవిష్యత్ ప్రశ్నగానే మిగిలిపోతుంది' అని నచ్చజెప్పాము. ఇలా సుమారు నాలుగు వారాలపాటు కౌన్సెలింగ్ ఇచ్చిన తర్వాత ప్రియ మళ్ళీ పెండ్లి చేసుకోవడానికి అంగీకరించింది.

- వై వరలక్ష్మి,
9948794051

మెడ మెరిసిపోవాలంటే...

ఎక్కువగా బయట తిరుగుతుండటంతో ఎండకు మెడ చుట్టూ నల్లగా మారుతుంది. ఈ డార్క్ స్పాట్‌లను హైపర్‌పిగ్మెంటేషన్ అంటారు. అకాంథోసిస్ నైగ్రికన్స్ అనే హార్మోన్ల సమస్య కూడా తరచుగా మెడపై నల్లటి పాచెస్‌కు కారణమవుతుంది. ఈ సమస్యను ఎదుర్కోవడానికి చాలా మంది మార్కెట్‌లో దొరికే సౌందర్య సాధనాలను ఉపయోగిస్తుంటారు. కానీ, కొన్ని హోం రెమిడీస్‌తో నల్లమచ్చలను పోగొట్టుకోవచ్చు.

అలోవెరా – దీనిలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని తేమగా



ఉంచుతాయి. తాజా కలబంద ఆకుల నుండి తీసిన గుజ్జును మెడ చుట్టూ అప్లై చేసి 20 నిమిషాలు అలాగే ఉంచి చల్లటి నీటితో కడగాలి.

బేకింగ్ సోడా – రెండు చెంచాల బేకింగ్ సోడాను నీటిలో కలపండి. నల్ల మచ్చలపై



రాయండి. అది ఆరిన తర్వాత... తడి వేళ్లతో స్క్రబ్ చేయండి. ఆ తర్వాత తప్పకుండా మాయిశ్చరైజర్ అప్లై చేయండి.

బంగాళాదుంప రసం – బంగాళాదుంపలో బ్లీచింగ్ లక్షణాలు ఉన్నాయి, ఇవి చర్మపు



రంగును కాంతివంతం చేస్తాయి. ఒక బంగాళాదుంపను చిన్న ముక్కలుగా కోసుకోవాలి. ఆ తర్వాత దాన్ని మిక్సీలో పేస్టు చేసుకోవాలి. దాన్ని వడకట్టి వచ్చిన రసాన్ని నల్ల మచ్చపై అప్లై చేయండి. పూర్తిగా ఆరిపోయాక నప్పుడు, నీటితో కడగాలి.



యాపిల్ సైడర్ వెనిగర్ – యాపిల్ సైడర్ వెనిగర్ చర్మం యొక్క pHని బ్యాలెన్స్ చేస్తుంది. ఇందులో ఉండే మాలిక్ యాసిడ్ మృత చర్మ కణాలను తొలగించి చర్మాన్ని తాజాగా మారుస్తుంది. యాపిల్ సైడర్ వెనిగర్‌ను కొద్దిగా నీళ్లలో కలిపి మెడ చుట్టూ పట్టించాలి. 20 నిమిషాల తర్వాత కడిగేయాలి. ■

ఆగస్టు 2 డెడ్‌లైన్

అంతలోపు కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోయాలి
లేదంటే 50 వేల మంది రైతులతో కలిసి మేమే పంప్‌లు ఆన్ చేస్తాం :
ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక
నీళ్లు వృథాగా పోతుంటే ఎత్తిపోయరా..
రైతుల నోట్లో మట్టి కొడతారా?
కేసీఆర్ మీద కక్షతో ప్రజావ్యతిరేక రాజకీయాలు మానుకోవాలి
ఎల్ఎండీ, కన్నెపల్లి పంప్‌హౌస్, మేడిగడ్డను సందర్శించిన
బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం

నవతెలంగాణ – కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి/ భూపాలపల్లి

'ఆగస్టు 2 లోపు కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని నీటిని ఎత్తిపోయాలి. లేదంటే 50 వేల మంది రైతులతో కలిసి మేమే మోటార్లను ఆన్ చేస్తాం' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేసీఆర్ మీద కక్షతో రైతుల నోట్లో మట్టికొట్టే దుర్మార్గపు ఆలోచన చేయొద్దని అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు కేటీఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకుల బృందం రెండ్రోజుల పాటు కాళేశ్వరం ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో పరిశీలించింది. గురువారం సాయంత్రం కరీంనగర్‌లోని ఎల్ఎండీ ప్రాజెక్టును పరిశీలించి.. శుక్రవారం ఉదయం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కన్నెపల్లి పంప్ హౌస్ సహ మేడిగడ్డ బరాజ్‌ను సందర్శించింది. మార్గ మధ్యలో కాళేశ్వరంలోని ముక్తేశ్వర స్వామిని దర్శించుకుంది. అక్కడే గోదావరి నదికి ప్రత్యేక పూజలు చేసింది. కన్నెపల్లి పంప్‌హౌస్ పరిశీలన తర్వాత అక్కడే మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. రాజకీయాల కోసం రైతులను బలి పెట్టొద్దని ప్రభుత్వాన్ని కోరారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ పార్టీ కక్షపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. శ్రీరాం సాగర్, ఎల్ఎండీ, మిడ్ మానేరు, ఎల్లంపల్లిలో నీరు లేని కారణంగా రైతుల పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వైపు గోదావరి ఎగువన నీటి కరువు ఉంటే.. మేడిగడ్డ వద్ద మాత్రం పది లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయని వివరించారు. ఈ నీటిని సకాలంలో ఎత్తిపోసుకుంటే శ్రీరాంసాగర్, ఎల్ఎండీ, మిడ్ మానేర్, రంగనాయకమ్మ సాగర్, కొండ పోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ జలాశయాలను నింపుకొని నీటి కొరత లేకుండా చేసుకోవచ్చన్నారు.

బాల్కీ ప్రాజెక్ట్ నుంచి నీళ్ల వచ్చే పరిస్థితి లేదని, ఉన్న నీటిని ఒడిసి పట్టుకోవాల్సిన సమయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి కాళేశ్వరం బహుళ ప్రయోజనాలు ఇచ్చే ప్రాజెక్టు అని అన్నారు. రాజకీయ కక్షతో కేసీఆర్‌ను బదనాం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరిత రాజకీయాలతో నీటిని ఎత్తిపోయకుండా రైతులను మోసం చేస్తోందని విమర్శించారు. గతేడాది తమ ప్రభుత్వం సకాలంలో నీటిని ఎత్తిపోసి అన్ని రిజర్వాయర్లను నింపిందన్నారు. ఈ ప్రభుత్వం రైతుల పంటలు ఎండిపోయినా సరే కేసీఆర్‌కు పేరు రావద్దన్న దురుద్దేశంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. గత డిసెంబర్–జనవరిలో కూడా రైతులకు నీళ్ల ఇవ్వాలని కోరితే రాజకీయ ప్రయోజనం కోసం యాసంగి పంటలను ఎండబెట్టారని అన్నారు. వర్షాకాలంలో కూడా నీరిచ్చే పరిస్థితులు లేకపోవడంతో పరిస్థితిని పరిశీలించేందుకు ఇక్కడికి వచ్చినట్టు తెలిపారు.

ఈ నాలుగున్నరేండ్లు జనం కోసం పనిచేద్దాం..

ఎన్నికలకు ఆరు నెలల ముందు వరకే రాజకీయాలు చేద్దామని.. ఆ తర్వాత నాలుగున్నరేండ్లు ప్రజల కోసం పనిచేద్దామని కేటీఆర్ హితవు పలికారు. ఈ అంశాన్ని తాము రాజకీయం చేయాలనుకోవటం లేదని.. రైతులకు మేలు చేయాలని మాత్రమే ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. బేషజాలకు పోయి, రైతులకు అన్యాయం చేయొద్దని కోరారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి కేసీఆర్‌ను గద్దె దింపేందుకు అన్ని కుట్రలూ చేశాయని ఆరోపించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) పేరుతో ఒక్క రోజులోనే నివేదిక ఇచ్చి మేడిగడ్డకు ఏదో జరిగిపోయినట్టు ప్రచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కూడా కాళేశ్వరంలో రూ.లక్ష కోట్లు గంగపాలు అంటూ తప్పుడు ప్రచారం చేసిందన్నారు. మొత్తానికి మీరు చేసిన కుట్రలతో కేసీఆర్‌ను గద్దె దించారని ఇంకా రాజకీయాలెందుకని ప్రశ్నించారు. ఇప్పుడు కూడా సుందిళ్ల, అన్నారంలో ఏదో ప్రమాదం అంటూ ఎన్డీఎస్ఏ పేరుతో సాకులు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుందిళ్ల, అన్నారంలో గ్రౌటింగ్ పనులు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్‌లో భాగమేనని అధికారులు చెప్పారన్నారు. బ్రహ్మాండంగా నీటిని ఎత్తిపోసుకునేందుకు అవకాశం ఉందని, ప్రభుత్వం నిర్ణయం కోసమే ఎదురుచూస్తున్నామని అధికారులు చెబుతున్నారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చ పెట్టాలని ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్‌లో మోటర్లన్నీ ఆన్ చేసి రిజర్వాయర్లన్నీ నీటితో నింపి సాగు, తాగునీరు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 2 తర్వాత కూడా పంప్‌లు ఆన్ చేయకపోతే.. కాళేశ్వరం ద్వారా ప్రయోజనం పొందుతున్న రైతులందరితో కలిసి వచ్చి తామే మోటార్లను ఆన్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, జగదీశ్‌రెడ్డి, మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కోవా లక్ష్మి, సునీత లక్ష్మారెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీలు వాణీదేవి, ఎల్.రమణ, గోరటి వెంకన్న, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, బాల్క సుమన్, బీఆర్ఎస్ భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ పేరు మార్చుకుంటే బెటర్

● బాధ్యులపై తప్పనిసరి చర్యలంటూ వ్యాఖ్య ● మీడియాకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి–హైదరాబాద్

మాజీ మంత్రి కేటీఆర్ తన పేరును జెసెఫ్ గోబెల్స్‌గా మార్చుకుంటే బెటరనీ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అబద్ధాలను ప్రచారం చేయడాన్ని ఖండించారు. కమీషన్లకు కక్కుర్తిపడి ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును ఆపేశారని విమర్శించారు. గురువారం హైదరాబాద్‌లోని జలసౌధలో కాళేశ్వరం ప్రాజెక్టుపై మీడియాకు 'పవర్ పాయింట్ ప్రజెంటేషన్' ఇచ్చారు. ఇందులో ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి తదితర ప్రజాప్రతినిధులతో పాటు నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్‌జీవన్ పాటిల్, ఇంజినీర్ ఇన్ చీఫ్ బి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ఖర్చు రూ. 38,500 కోట్ల నుంచి రూ.80 వేల కోట్లకు పెంచారని విమర్శించారు. ఇప్పటివరకు రూ.94 వేల కోట్లు ఖర్చు పెట్టారన్నారు. కాగ్ లెక్కల ప్రకారం ఈ ప్రాజెక్టు పూర్తి కావాలంటే ఇంకా రూ. 47 వేల కోట్లు కావాలని చెప్పారు. దీని రన్నింగ్ కాస్ట్ కూడా చాలా ఎక్కువని చెప్పారు. ప్రాజెక్టులోని అన్ని పంపులను పూర్తిస్థాయిలో రన్ చేస్తే కరెంటు బిల్లు రూ. 10 వేల కోట్ల వరకు వస్తుందన్నారు. ప్రాజెక్టు మొత్తం పూర్తై అన్ని మోటార్లు రన్‌చేస్తే ఈ ఖర్చు రూ. 25 వేల కోట్లకు పెరిగే అవకాశముందని అన్నారు. ఈ ప్రాజెక్టు కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతోపాటు ఆర్థికేతర సంస్థల నుంచి అధిక వడ్డీలకు అప్పులు తెచ్చారని చెప్పారు. ఏడాదికి అసలు, వడ్డీ, నిర్వహణ కింద సుమారు రూ. 15 వేల కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుందని తెలిపారు. కాగా 18.25 లక్షల ఎకరాల ఆయకట్టు లక్ష్యానికిగాను కేవలం 93 వేల ఎకరాలు మాత్రమే సాగులోకి వచ్చిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ సర్కారు పదేండ్ల కాలంలో సాగునీటి రంగానికి రూ.1.81 లక్షల కోట్లు వ్యయం చేసినా ఫలితాలు నామమాత్రంగా వచ్చాయని స్పష్టమైందన్నారు. మేడిగడ్డపై కాంగ్రెస్ కుట్ర చేసిందని బీఆర్ఎస్ ఆరోపణలు చేయడాన్ని ఖండించారు. మేడిగడ్డ కట్టినప్పుడు, కూలినప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉందనే సంగతి మరిచిపోవద్దని చెప్పారు. మేడిగడ్డలో ఐదు అడుగుల లోతుకు ఆరు పిల్లర్లు కుంగాయనీ, నాసిరకపు పనుల వల్లే బ్యారేజీ కుంగిందని ఎన్డీఎస్ఏ స్పష్టం చేసిందన్నారు. ఆ నివేదికను బీఆర్ఎస్ తప్పుబట్టడం సరికాదని చెప్పారు. ప్రత్యేక చట్టం ద్వారా ఎన్డిఎస్ఏ, ఏఐ, తెలికాం సంస్థలు ఏర్పాటయ్యాయని అన్నారు. అక్టోబరు 21, 2023 బ్యారేజీ కుంగిందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని డిసెంబరులోనని గుర్తు చేశారు. మేడిగడ్డ వద్ద ఎవరో బాంబులు పెట్టినట్టు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేశారని తెలిపారు. బ్యారేజీ కుంగిన తర్వాత 45 రోజుల వరకు కేసీఆర్ నోరు మెదపలేదన్నారు. ఎన్డీఎస్ఏ సలహా, సూచనల మేరకే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ గేట్లు తెరిచామన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రెండు రోజుల్లో పంపింగ్ ప్రారంభించి మిడ్‌మానేరుకు నీటిని తరలిస్తామని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీలో పూర్తి సామర్థ్యంతో పంపింగ్ చేయాలని బీఆర్ఎస్ చెబుతున్నదన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే మేడిగడ్డ సమీపంలోని 44 గ్రామాలు, ఏటూరునాగారం, భద్రాచలం పట్టణం ముంపునకు గురవుతాయని అన్నారు. సమ్మక్కసాగర్ కొట్టుకుపోతుందనీ, సీతారామా సాగర్ ప్రాజెక్టుకు ప్రమాదమన్నారు. మేడిగడ్డ కుంగినప్పుడు బీఆర్ఎస్ సర్కారే నీళ్లను కిందకు వదిలిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడేమో మేడిగడ్డ నుంచి నీళ్ల పంపింగ్ చేయాలనడం సిగ్గుచేటన్నారు. సెంట్రల్ డిజైన్ సంస్థ ప్రకారం నిర్మాణం జరగలేదనీ, ఒక వ్యక్తి ఆలోచనల ప్రకారం ప్లానింగ్, డిజైన్, నిర్వహణ, నిర్మాణంలో లోపాలు జరిగాయన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఇంత ఘోరమైన తప్పిదం ఎవరూ చేసి ఉండరని అభిప్రాయపడ్డారు. తుమ్మిడిహెట్టి దగ్గర నీళ్ల అందుబాటులో ఉన్నాయని సీడబ్ల్యూసీ చెప్పినా, బ్యారేజీని మేడిగడ్డ దగ్గర నిర్మించారంటూ తప్పుబట్టారు. ఎల్లంపల్లి ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్మించిన విషయాన్ని తెలియజేశారు. కేటీఆర్ కంటే ఎన్డిఎస్ఏకే సాంకేతిక పరిజ్ఞానం ఎక్కువగా ఉందనీ, ఆమేరకే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు, కేసీఆర్, కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పేరుతో బీఆర్ఎస్ నేతలు విహార యాత్రలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్డీఎస్ఏ చేసిన సిఫారసులను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కేటీఆర్ విమర్శలు సరికావన్నారు.

పేర్లు ప్రదర్శించాలని బలవంతం చేయలేం : సుప్రీం

(మొదటిపేజీ తరువాయి)

కావడియాత్ర మార్గంలో తినుబండారాలు విక్రయించేవారు దుకాణాలపై యజమానులు, సిబ్బంది పేర్లు ప్రదర్శించాలని బలవంతం చేయలేమని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఎవరైనా యజమానులు స్వచ్ఛందంగా పేర్లను ప్రదర్శించాల నుకుంటే వారిని ఆపేందుకు కూడా ఎవరూ బలవంతం చేయకూడదనే ఉద్దేశంతోనే మధ్యంతర స్టేను విధించామని స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఆదేశాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై తమ స్పందనలు దాఖలు చేయాలని ప్రభుత్వాలను కోరింది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వాలు దాఖలు చేసే ప్రత్యుత్తరాలపై కూడా తమ స్పందనలు నివేదించేందుకు పిటిషనర్లకు అనుమతిస్తూ తదుపరి విచారణ ఆగస్టు 5కి వాయిదా వేసింది.దుకాణాలపై యజమానులు, సిబ్బంది పేర్లు ప్రదర్శించాలని ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. దీన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలవగా జులై 22న సుప్రీం విచారించి మధ్యంతర స్టే విధించింది. తాజాగా జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ ఎన్‌వీఎన్ భట్‌ల ధర్మాసనం ఈ స్టేను పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరోపక్క దుకాణాలపై పేర్లు ప్రదర్శించాలనే ఆదేశాలను వ్యతిరేకిస్తూ తణమూల్ ఎంపీ మహువా మొయిత్రా, ప్రొఫెసర్ అపూర్వానంద్, కాలమిస్ట్ ఆకర్ పటేల్ తదితరులు సుప్రీంలో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ యాత్ర శాంతియుతంగా సాగేందుకే ఈ నిర్ణయమంటూ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో తెలిపింది.

బిల్లులపై ఎందుకీ జాప్యం..!

(మొదటిపేజీ తరువాయి)

చేస్తూ కేరళ, పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేశాయి. ఏడాదికిపైగా ఎనిమిది బిల్లులపై గవర్నర్లు ఆమోదం తెలపకుండా ఆపుతున్నారని, ఆలస్యానికి గల కారణం తెలిపడం లేదని రెండు రాష్ట్రాలూ పిటిషన్‌లో పేర్కొన్నాయి. దీంతో సుప్రీంకోర్టు గవర్నర్లకు నోటీసులు జారీ చేసింది.





క్యూబాపై అమెరికా ఆగడాలు ఆపాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉందని ఆరోపిస్తూ క్యూబాను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చిన అమెరికా దుర్మార్గాన్ని అంతం చేయడానికి అంతర్జాతీయంగా ఒత్తిడి పెంచాలని సదస్సు పిలుపునిచ్చింది. కుట్రలో భాగంగానే ట్రంప్ హయాంలో క్యూబాను ఈ జాబితాలో చేర్చారని గులామి లాంగ్ విమర్శించారు. క్యూబాపై దీర్ఘకాలంగా ఉన్న ఆంక్షలను ఉపసంహరించుకోవాలని, దానికి అంతర్జాతీయంగా గళం వినిపించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మాట్లాడుతూ స్వాతంత్ర్యం, గౌరవం కోసం పాటుపడే వారందరూ క్యూబాకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. క్యూబా రాయబార కార్యాలయానికి ఇన్‌ఛార్జ్‌గా ఉన్న రాయబారి అబెల్ అబల్లె మాట్లాడుతూ ఎన్ని దాడులు ఎదురైనా క్యూబా సోషలిస్టు బాట నుంచి వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు. సీపీఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యుడు పల్లబ్‌సేన్ గుప్తా, ఫార్వర్డ్ బ్లాక్ ప్రధాన కార్యదర్శి జి దేవరాజన్, సీపీఐ ఎంఎల్ కేంద్ర కమిటీ సభ్యుడు రాజీవ్ దిమారి, దేవ్ రాయ్, ప్రొఫెసర్ సోనియా గుప్తా తదితరులు మాట్లాడారు.

పార్లమెంట్‌లో ప్రతిపక్షాల ఆందోళన

(మొదటిపేజీ తరువాయి)

సభలు కార్గిల్ యుద్ధ వీరులకు నివాళులర్పించాయి. కార్గిల్ యుద్ధ విజయోత్సవ 25వ వార్షికోత్సవం సందర్భంగా లోక్‌సభ, రాజ్యసభలో కార్గిల్ యుద్ధ వీరులకు నివాళిగా పార్లమెంట్ సభ్యులంతా ఒక నిమిషం మౌనం పాటించారు.లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు ప్రయత్నించారు. వెంటనే ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాల్లో లేచి, నినాదాలతో హోరెత్తించారు. ప్రజా సమస్యలపై చర్చించాలని పట్టుబట్టారు. ప్రతిపక్షం దేశాన్ని అవమానించిందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అనడంతో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. కేంద్ర మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రతిపక్షాన్ని, అధికార పార్టీ ఎంపీలతో సమన్వయం చేయడం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కర్తవ్యమని, అంతే తప్ప ప్రతిపక్ష ఎంపీలపై విమర్శలు చేయడం కాదని కాంగ్రెస్ ఎంపీ కెసి వేణుగోపాల్ హితవు పలికారు. ప్రతిపక్షాల సభ్యుల ఆందోళనతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. దీంతో వెంటనే సభను 15 నిమిషాల పాటు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో జీరో అవర్ జరిగింది. మధ్యాహ్నం సభలో ప్రయివేట్ మెంబర్ బిల్లు బిజినెస్ జరిగింది. అనంతరం సభను సోమవారానికి వాయిదా వేశారు.మరోవైపు రాజ్యసభలో కూడా ప్రతిపక్ష ఎంపీలు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు. దీంతో చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ సభ్యులు వారించారు. తమ స్థానాల్లో కూర్చోవాలని కోరారు. రాజ్యసభలో కర్ణాటకకు చెందిన బీజేపీ ఎంపీ ఇరన్న కడడికి జాబితాలో పేరు లేకపోయిన మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడాన్ని ప్రతిపక్ష ఎంపీలు చైర్మెన్ జగదీప్ ధన్‌ఖర్‌ను ప్రశ్నించా రు. దీనికి వ్యతిరేకంగా వారు ఆందోళన చేపట్టారు. రాజ్యసభలో జీరో అవర్ అయిన తరువాత, ప్రశ్నోత్తరాలు జరిగాయి. మధ్యాహ్నం ప్రయివేట్ మెంబర్ బిల్లు బిజినెస్ జరిగిన తరువాత సభను సోమవారానికి వాయిదా వేశారు.

అండగా ఉంటాం

పావలా శ్యామలకు హీరో సాయి దుర్గ తేజ్ ఆర్థిక సాయం



హీరో సాయి దుర్గ తేజ్ తన గొప్ప మనసుని మరోసారి చాటుకున్నారు. తాజాగా ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్‌కు విరాళం అందించడమే కాకుండా.. ఆ సంస్థ ద్వారా దీనస్థితిలో ఉన్న నటి పావలా శ్యామలకు ఆర్థిక సాయాన్ని అందించారు. గతంలో ఇచ్చిన మాటకు కట్టుబడి పావలా శ్యామలకు ఆ ఆర్థిక సాయం అందేలా చేశారు. ఈ క్రమంలో ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్ మెంబర్స్ కలిసి ఆమెకు లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు.

ఆర్థికంగా, ఆరోగ్యపరంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న పావలా శ్యామలకు హీరో సాయి దుర్గ తేజ్ సాయం చేస్తానని గతంలో మాట ఇచ్చారు. ఆ ఇచ్చిన మాటను గుర్తు పెట్టుకుని ఆర్థిక సాయాన్ని అందించడంతో నటి పావలా శ్యామల ఎమోషనల్ అయ్యారు. తన దీనస్థితి గురించి చెబుతూ కన్నీరు మున్నీరు అయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో సాయి దుర్గ తేజ్ తనను గుర్తు పెట్టుకుని మరీ సాయం చేయడం గొప్ప విషయమని ఆమె అన్నారు. ఇక సాయి దుర్గ తేజ్‌తో వీడియో కాల్‌లో నటి పావలా శ్యామల మాట్లాడుతూ కన్నీటిపర్యంతమయ్యారు. ఈ నేపథ్యంలో తాను అన్ని విధాల అండగా ఉంటానని సాయి దుర్గ తేజ్ భరోసానిచ్చారు. అందరూ సాయం చేస్తారని, తోడుగా ఉంటారని హామీ ఇచ్చారు. 'యాక్సిడెంట్ జరిగినప్పుడు.. మీరు బాగుండాలని, ఏమీ కాకూడదని ఆ దేవుడ్ని ప్రార్థించానంటూ నటి పావల శ్యామల చెబుతూ కన్నీరు పెట్టుకున్నారు. ఆమె ప్రేమకు, మాటలకు సాయి దుర్గ తేజ్ కూడా ఎమోషనల్ అయ్యారు. ఈ క్రమంలోనే చిరంజీవి చేసిన ఆర్థిక సాయాన్ని కూడా నటి పావల శ్యామల గుర్తు చేసుకున్నారు.

హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్



నరేశ్ వికె, రాగ్ మయూర్, ప్రియా వడ్లమాని లీడ్ రోల్స్‌లో నటిస్తున్న హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'వీరాంజనేయులు విహారయాత్ర'. అనురాగ్ పలుట్ల దర్శకత్వం వహించారు. బాపినీడు.బి, సుధీర్ ఈదర సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఆగస్ట్ 14న ఈ సినిమా ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ కాబోతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ టీజర్ రిలీజ్ చేశారు. పవిత్ర లోకేష్ ఈ టీజర్‌ని లాంచ్ చేశారు. డైరెక్టర్ సందీప్ రాజ్, వినోద్, ప్రవీణ్ కండ్రేగుల, హీరో తిరువీర్ పాల్గొన్న టీజర్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది

నరేష్ వికె మాట్లాడుతూ, 'కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు అనే మాటకు నిదర్శనం రామోజీరావు. ఆయన కృషితో ఒక లెజెండ్‌గా ఎదిగి, తెలుగు సినిమాని ప్రపంచ సినిమా చరిత్రపుటలో పెట్టి నవ్వుతూ వెళ్ళిపోయారు. నా బండికి నాలుగు చక్రాలు. విజయ నిర్మల, కృష్ణ, జంధ్యాల, రామోజీరావు. ఉషాకిరణ్ మూవీస్ 'శ్రీవారికి ప్రేమలేఖ'తో హీరోగా స్టార్ట్ అవ్వడం నా అదృష్టం. ఆ సినిమాతోనే బాపినీడుతో పరిచయం. ఈ సినిమాకి ఆయన బ్యాక్‌బోన్. ఎక్కడా లోటు లేకుండా అద్భుతంగా సినిమాని నిర్మించారు. అనురాగ్ చాలా ప్రతిభ ఉన్న దర్శకుడు. స్క్రిప్ట్ విన్నాక.. జంధ్యాల, త్రివిక్రమ్, వివేక్ ఆత్రేయ అలాంటి వినూత్నమైన ఒరవడి తనలో కనిపించింది. ఇది విజువల్ ట్రీట్. శతమానం భవతి సినిమా ఎన్ఆర్ఐ ఆడియన్స్‌ని విశేషంగా ఆకట్టుకుంది. ఈ చిత్రం కూడా అలానే అలరిస్తుంది. చాలా అద్భుతమైన ఎమోషన్ ఉన్న కథ ఇది. ఇది నాకు గోల్డెన్ జూబ్లీ ఫిల్మ్. గోల్డెన్ ఫిల్మ్' అని తెలిపారు.

'ఈ సినిమా కోసం చాలా ఎగ్జైటెడ్‌గా ఎదురుచూస్తున్నాను. ఈ సినిమాతో ఈటీవీ విన్ ఇంకా గట్టిగా ఫ్యామిలీస్‌లోకి వెళుతుందని కోరుకుంటున్నాను' అని డైరెక్టర్ సందీప్ రాజ్ చెప్పారు.

ఈటీవీ విన్ – కంటెంట్ హెడ్ నితిన్ చక్రవర్తి మాట్లాడుతూ,'ఈ సినిమా ఫాదర్స్ అందరికీ అంకితం చేస్తున్నాం,. అనురాగ్ పెద్ద డైరెక్టర్ అవుతాడు. చాలా అద్భుతంగా తీశాడు. నరేష్ ఈ ప్రాజెక్ట్ డైమెన్షన్స్‌ని మార్చారు. అందరూ ఎంజాయ్ చేసేలా ఈ సినిమా ఉంటుంది' అని తెలిపారు.

దర్శకుడు అనురాగ్ పలుట్ల మాట్లాడుతూ,'ఓ మంచి సినిమాని ప్రేక్షకులకు అందించబోతున్నాం. ఈటీవీ విన్‌లో మా చిత్రాన్ని అందరూ తప్పకుండా చూడండి' అని అన్నారు.

నవచిత్రం

5 భాషల్లో డబుల్ ఇస్మార్ట్



రామ్, కావ్యాథాపర్

రామ్ పోతినేని, డైరెక్టర్ పూరి జగన్నాథ్ కాంబోలో రాబోతున్న చిత్రం 'డబుల్ ఇస్మార్ట్'. ఈ సినిమాలోని ఫస్ట్ సింగిల్ 'స్టెప్పా మార్..'కి మంచి రెస్పాన్స్ వచ్చింది. సెకెండ్ సింగిల్ 'మార్ ముంత చోడ్ చింత..' బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. లేటెస్ట్‌గా మేకర్స్ థర్డ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. 'క్యా లఫ్డా..' సాంగ్‌ను ఈనెల 29న రిలీజ్ చేయబోతున్నారు. రామ్, కావ్యా థాపర్ రొమాంటిక్ కెమిస్ట్రీని వండర్‌ఫుల్‌గా ప్రజెంట్ చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ చాలా ఎట్రాక్టీవ్‌గా ఉంది.

పూరి కనెక్ట్స్ బ్యానర్‌లో పూరి జగన్నాథ్, ఛార్మీ కౌర్ నిర్మించిన ఈ సినిమాలో సంజయ్ దత్ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు.

ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా మొత్తం ఐదు భాషల్లో విడుదల చేయనున్నారు. 'రామ్, పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' విశేష ప్రేక్షకాదరణతో సంచలన విజయం సాధించింది. దీనికి సీక్వెల్‌గా ఇదే కాంబినేషన్‌లో ఇప్పుడు 'డబుల్ ఇస్మార్ట్' ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ప్రతి ప్రమోషనల్ కంటెంట్ అందరిలోనూ మరింత క్యూరియాసిటీని పెంచింది. దీంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. తన హీరోలను దర్శకుడు పూరీ జగన్నాథ్ స్క్రీన్‌పై చూపించే తీరు చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ఈ చిత్రంలోనూ ఆయన హీరో రామ్‌ని వినూత్నంగా ప్రజెంట్ చేయబోతున్నారు. అలాగే ఇందులో బాలీవుడ్ నటుడు సంజయ్‌దత్ ప్రతినాయకుడిగా పవర్‌ఫుల్‌రోల్ చేస్తున్నారు. రామ్, సంజయ్‌దత్ కాంబోలో వచ్చే సీన్స్ ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తాయనటంలో సందేహం లేదు' అని చిత్ర యూనిట్ తెలిపింది.

అలీ, గెటప్ శ్రీను తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్, నిర్మాతలు: పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్, సీఈఓ: విషు రెడ్డి, సంగీతం: మణి శర్మ, సినిమాటోగ్రఫీ: సామ్ కె నాయుడు, జియాని జియాన్నెలి, స్టంట్ డైరెక్టర్: కేచ, రియల్ సతీష్.




ప్రేక్షకుల్ని మెప్పించే కమిటీ కుర్రోళ్ళు

నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందిన 'కమిటీ కుర్రోళ్ళు' సినిమాకు యదు వంశీ దర్శకుడు. శుక్రవారం ఈ చిత్ర ట్రైలర్‌ను యువ హీరో సిద్ధు జొన్నలగడ్డ రిలీజ్ చేశారు. 'మా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రమేష్ లేకపోతే సినిమా ఇక్కడి వరకు వచ్చేది కాదు. మూవీకి పని చేసిన ప్రతీ ఒక్కరూ బెస్ట్ ఇచ్చారు. ఆగస్ట్ 9న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయండి' అని నిహారిక కొణిదెల చెప్పారు. దర్శకుడు యదు వంశీ మాట్లాడుతూ,సినిమా చూస్తే చాలా రీఫ్రెష్‌గా, నోస్టాల్జిక్‌గా అనిపిస్తుంది. మేం మంచి చిత్రాన్ని తీశాం' అని తెలిపారు. నిర్మాత ఫణి అడపాక మాట్లాడుతూ, 'ఎమోషన్ క్యారీ అయ్యేట్టుగా.. అనుకున్నది అనుకున్నట్టుగా యదు సినిమాను తీశారు' అని అన్నారు. 'ట్రైలర్ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. సినిమా కూడా అందరికీ నచ్చుతుంది. యదు మంచి సినిమాను తీశారు. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో వస్తున్న మంచి యూత్ ఫుల్ సినిమా ఇది' అని ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రమేష్ చెప్పారు.

> ఇది చిన్న చిత్రం కాదని అర్థమైంది. ఇది చాలా పెద్ద బడ్జెట్‌తో తీసిన పెద్ద సినిమాలా కనిపిస్తోంది. విజువల్స్ బాగున్నాయి. ఇలా కొత్త వారితో ఇంత మంచిగా చిత్రాన్ని తీయడం అంటే మామూలు విషయం కాదు. యదుకి ఇది మొదటి సినిమాలా అనిపించడం లేదు. సినిమా కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ ఆల్ ది బెస్ట్. నిహారిక మల్టీ టాలెంటెడ్. నటిస్తున్నారు.. నిర్మిస్తున్నారు.. షోలు చేస్తున్నారు. ఆమెకు ఈ చిత్రం పెద్ద హిట్ అయి, భారీ లాభాల్ని తెచ్చి పెట్టాలి. ఇలాంటి మంచి చిత్రాలు వస్తే ఆడియెన్స్ తప్పకుండా ఆదరిస్తారు.. పెద్ద హిట్ చేస్తారు.
>
> - సిద్ధు జొన్నలగడ్డ

మ్యూజిక్ డైరెక్టర్ అనుదీప్ దేవ్ మాట్లాడుతూ,'మా ట్రైలర్‌ను రిలీజ్ చేసిన సిద్ధుకి థ్యాంక్స్. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన సాంగ్స్ అందరికీ నచ్చాయి. ట్రైలర్ కూడా అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను. ఇంత మంచి సినిమాకు పని చేయడం ఆనందంగా ఉంది' అని అన్నారు.

మెకానిక్ రాకీ గ్లింప్స్ సందడి షురూ..



విశ్వక్‌సేన్

హీరో విశ్వక్ సేన్ తాజాగా నటిస్తున్న మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్ 'మెకానిక్ రాకీ'. నూతన దర్శకుడు రవితేజ ముళ్లపూడి రైటింగ్, డైరెక్షన్ వహిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిర్మాత రామ్ తాళ్లూరి నిర్మించారు.

ఈ చిత్రం దీపావళి కానుకగా అక్టోబర్ 31న విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్స్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ గ్లింప్స్ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఈనెల 28న గ్లింప్స్‌ని లాంచ్ చేయనున్నారు. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో విశ్వక్ సేన్ లుక్ అదిరిపోయింది. ట్రై యాంగిల్ లవ్ స్టోరీగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు.

నరేష్, వైవా హర్ష, హర్షవర్ధన్, రోడీస్ రఘు రామ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: రవితేజ ముళ్లపూడి, సంగీతం: జేక్స్ బిజోయ్, డీవోపీ: మనోజ్ కటసాని, ప్రొడక్షన్ డిజైనర్: క్రాంతి ప్రియం, ఎడిటర్: అన్వర్ అలీ, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: సత్యం రాజేష్, విద్యాసాగర్ జె.

ఆటలు

కొత్త కోచ్, కొత్త కెప్టెన్...

- సరికొత్త ఆరంభం
- శ్రీలంకతో భా రత్ తొలి టీ20 నేడు
- రాత్రి 7 గంటల నుంచి సోనీ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం

పల్లెకెలె: టీ20 ప్రపంచ చాంపియన్ భారత్ కొత్త కోచ్, కొత్త కెప్టెన్ ఆధ్వర్యంలో సరికొత్త ప్రయాణాన్ని ఆరంభించేందుకు సిద్ధమైంది. గురువు గౌతమ్ గంభీర్, నయా నాయకుడు సూర్యకుమార ఆధ్వర్యంలో శ్రీలంకతో మూడు టీ20ల సిరీస్‌లో పోటీ పడనుంది. ఈ సిరీస్‌లో భాగంగా శనివారం జరిగే తొలి మ్యాచ్‌లో భారత జట్టు శు భారంభమే లక్ష్యంగా బరిలోకి దిగనుంది. టీ20 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత రాహుల్ ద్రవిడ్ ప్రధాన కోచ్‌గా తన పదవీ బాధ్యతలను ముగించగా.. అతని స్థానంలో మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ కోచ్‌గా పగ్గాలు చేపట్టాడు. వచ్చీరావడంతో జట్టులో మార్పులు మొదలు పెట్టాడు. టీ20లకు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడంతో స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాను కాదని సూర్యకుమార్‌కు కెప్టెన్సీ అప్పగించాడు. ఈ నేపథ్యంలో కోచ్‌గా గంభీర్, కెప్టెన్ గా సూర్యకుమార్ తొలి సిరీస్‌తోనే తమ మార్క్ చూపెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. టీ20 ప్రపంచ కప్ నెగ్గిన జోరును జట్టును తమదైన శైలిలో నడిపించాలని భావిస్తున్నారు. 2026లో భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇచ్చే 2026 టీ20 ప్రపంచ కప్‌పై ఇప్పటి నుంచే ఇరువురు దృష్టి పెట్టారు. ఈ మెగా టోర్నీ నాటికి బలమైన జట్టును తయారు చేయాలని అటు బీసీసీఐ కూడా భావిస్తోంది. ఈ నేపథ్యంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా వంటి సీనియర్లు టీ20ల నుంచి తప్పుకోవడంతో వారి స్థానాలను భర్తీ చేసేందుకు శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, రింకూ సింగ్, రియాన్ పరాగ్ ఆతృతగా ఉన్నారు. ఈ సిరీస్‌లో సత్తా చాటి జట్టులో తమ స్థానాలను సుస్థిరం చేసుకోవాలని చూస్తున్నారు. కెప్టెన్సీ ఆశించి భంగపడ్డ నేపథ్యంలో హార్దిక్ పాండ్యా ఈ సిరీస్‌లో ఎలా ఆడుతాడన్నది ఆసక్తిగా మారింది.



ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వడంతో ఇవ్వడంతో ప్రపంచ కప్‌లో అద్భుత ప్రదర్శన చేసిన అర్ష్‌దీప్ సింగ్‌తో పాటు మహ్మద్ సిరాజ్ ఈ విభాగాన్ని నడిపించనున్నారు.

మరోవైపు టీ20 ప్రపంచ కప్‌లో ఆడి తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టిన శ్రీలంక కొత్త కెప్టెన్ చరిత్ అసలంక నాయకత్వంలో బరిలోకి దిగుతోంది. ప్రపంచ కప్‌లో నిరాశ తర్వాత కెప్టెన్ హసరంగతో పాటు కోచ్ క్రిస్ సిల్వర్‌వుడ్, కన్సల్టెంట్ కోచ్ జయవర్ధనే రాజీనామా చేశారు. దాంతో అసలంకకు టీ20 పగ్గాలు అందించగా.. దిగ్గజ బ్యాటర్ సనత్ జయసూర్య ఈ సిరీస్‌లో లంకు తాత్కాలిక కోచ్‌గా వ్యవహరించనున్నాడు. కొత్త కెప్టెన్ నాయకత్వంలో సొంతగడ్డపై ఈ సిరీస్‌లో సత్తా చాటాలని లంక కోరుకుంటోంది. అయితే, ఇద్దరు సీనియర్ పేసర్లు దుష్మంత చమీర, నువాన్ తుషార గాయాలతో దూరం అవడంతో సిరీస్‌కు ముందే ఆతిథ్య జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. మరి, ప్రపంచ కప్ నెగ్గి సమరోత్సాహంతో ఉన్న భారత జట్టును శ్రీలంక ఏమేరకు నిలువరిస్తుందన్నది ఆసక్తికరం.

తుది జట్లు (అంచనా)


భారత్: శుభమన్ గిల్, యశస్వి జైస్వాల్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రిషబ్ పంత్ (కీపర్), రింకు సింగ్, హార్దిక్ పాండ్యా, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, రవి బిష్ణోయ్, మహ్మద్ సిరాజ్.

శ్రీలంక: అవిష్క ఫెర్నాండో, చరిత్ అసలంక (కెప్టెన్), పాతుమ్ నిశాంక, కుశాల్ మెండిస్ (కీపర్), దినేశ్ చండిమల్, వానిందు హసరంగ, దాసున్ షనక, మతీష పతిరణ, మహేశ్ తీక్షణ, దునిత్ వెల్లలగే, బినుర ఫెర్నాండో

ఆసియా కప్ ఫైనల్లో భారత్

- సెమీస్‌లో 10 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌పై ఘన విజయం
- మంధాన అర్థ శతకం, రాణించిన రేణుక,రాధ

దంబుల్లా: మహిళల ఆసియా కప్ టీ20 టోర్నమెంట్‌లో విజేతగా నిలిచేందుకు భారత్ ఒకే ఒక్క అడుగు దూరంలో నిలిచింది. ఈ టోర్నీలో అద్భుతంగా రాణిస్తున్న భారత అమ్మాయిలు అజేయంగా ఫైనల్‌కు చేరుకున్నారు. మరోసారి ఆల్‌రౌండ్ ప్రదర్శనతో సత్తా చాటిన భారత్ శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో 10 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌పై ఘన విజయం సాధించి టైటిల్ పోరుకు సిద్ధమైంది. తొలుత బౌలింగ్‌లో పేసర్ రేణుకా సింగ్ (3/10)... బ్యాటింగ్‌లో ఓపెనర్ స్మృతి మంధాన (39 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్సర్లతో 55 నాటౌట్) అజేయ అర్ధ సెంచరీతో విజృంభించడంతో ఈ పోరులో బంగ్లాను చిత్తు చేసింది. టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన బంగ్లా నిర్ణీత 20 ఓవర్లలో 80/8 స్కోరు మాత్రమే చేయగలిగింది. నిగర్ సుల్తానా (32), షోర్నా అక్తర్ (19 నాటౌట్) తప్ప మిగతా బ్యాటర్లంతా నిరాశ పరిచారు.



రేణుకకు తోడు రాధా యాదవ్ (3/14) కూడా సత్తా చాటడంతో బంగ్లా క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. ఓపెనర్లు దిలార అక్తర్ (6), ముర్షిదా ఖాటున్ (4)తో పాటు ఇష్మా తంజీమ్ (8)ను ఆరంభంలోనే పెవిలియన్ చేర్చిన రేణుక బంగ్లాను కోలుకోలేని దెబ్బకొట్టింది. ఒక ఎండ్‌లో కెప్టెన్ నిగర్ పోరాడినా మరో ఎండ్‌లో వికెట్ల పతనం ఆగలేదు. రుమాన అహ్మద్ (1), రబేయా ఖాన్ (1), రితు మోని (5) కూడా సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితం అయ్యారు. చివర్లో షోర్న పోరాటంతో బంగ్లా ఆమాత్రం స్కోరు చేయగలిగింది. లక్ష్య ఛేదనకు దిగిన భారత్ 11 ఓవర్లలోనే 83/0 స్కోరు చేసి సులువుగా గెలిచింది. ఓపెనర్ షెఫాలీ వర్మ (26 నాటౌట్) స్ట్రయిక్ రొటేట్ చేస్తూ సాయం చేయగా.. మరో ఎండ్‌లో స్మృతి మంధాన భారీ షాట్లతో ఆకట్టుకుంది. 38 బంతుల్లోనే అర్థ శతకం పూర్తి చేసుకున్న ఆమె భారత్‌కు పది వికెట్ల విజయం అందించింది. ఈ క్రమంలో టీ20ల్లో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచింది. 3433 పరుగులు చేసిన మంధాన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ (3415 పరుగులు)ని వెనక్కునెట్టింది. రేణుకకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.

క్రికెట్ అభివృద్ధిలో జర్నలిస్టుల కృషి ఎనలేనిది

త్రుక్ష ఫుడ్స్ ఎండీ భరత్ రెడ్డి



హైదరాబాద్: దేశంలో క్రికెట్‌కు ఈస్థాయిలో ఆదరణ లభించడానికి, క్రికెట్ ఇంతలా అభివృద్ధి కావడానికి జర్నలిస్టులు చేసిన కృషి ఎనలేనిదని త్రుక్ష ఫుడ్స్ ఎండీ భరత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. శుక్రవారం విజయానంద్ మైదానంలో జరిగిన కేఎస్‌సీ జర్నలిస్టు ప్రీమియర్ లీగ్ సెమీఫైనల్స్ ప్రారంభానికి ఆయన ముఖ్య అతిథిలుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక నైపుణ్యం గల ప్లేయర్‌ను పైకి తీసుకురావడంలో జర్నలిస్టులు పడే తాపత్రయం, శ్రద్ధను ప్రశంసించారు. అనంతరం టాస్ వేసి, ఇరు జట్ల ప్లేయర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఫైనల్లో ఎన్టీవీతో టీవీ9 ఢీ తొలి సెమీఫైనల్లో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి టీమ్‌పై ఎన్టీవీ రైజర్స్ జట్టు 48 పరుగుల తేడాతో నెగ్గింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఎన్టీవీ 20 ఓవర్లలో 155/7 స్కోరు చేసింది. ఛేదనలో ఆంధ్రజ్యోతి 20 ఓవర్లలో 107/9 మాత్రమే స్కోరు చేసి ఓటమి పాలైంది. రెండో సెమీస్‌లో బిగ్ టీవీపై 10 వికెట్ల తేడాతో టీవీ9 థండర్స్ గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన 8.4 ఓవర్లలో 37కు ఆలౌట్ కాగా, టీవీ9 3.4 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 38 స్కోరు చేసి, ఫైనల్లో ప్రవేశించింది. శనివారం ఉప్పల్ స్టేడియంలో జేపీఎల్ ఫైనల్ జరగనుంది.

ఆరంభం అదిరింది

పారిస్: ప్రతి నాలుగేండ్లకొకసారి జరిగే ప్రతిష్టాత్మక ఒలింపిక్ క్రీడల ఆరంభం అదిరింది. శుక్రవారం నుంచి రెండువారాల పాటు సాగే ఒలింపిక్ క్రీడలు ప్రారంభమైనట్లు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐఓసి) అధ్యక్షులు థామస్ బాచ్ ప్రకటించారు. భారత కాలమానం ప్రకారం రాత్రి 11గంటలకు ప్రారంభమైన వేడుకలు ఫ్రెంచ్ సంస్కృతికి దర్పణం పట్టాయి. పారిస్‌లోని సెయిన్ నది వెంబడి ఆరు కిలో మీటర్ల పొడవునా సాగిన వేడుకల్లో ఒక్కో దేశ క్రీడా బృందం ఒక్కో పడవలో తమ దేశ జాతీయ పతాకాలతో పాల్గొనడం పారిస్ ఒలింపిక్స్‌కు ఒక ప్రత్యేక ఆకర్షణ. ఫ్రాన్స్ మహిళా పాప్ సింగర్లు లేడీ గాగా, ఆయా నకమురా పాడిన పాటలు ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశాయి. పారిస్ ఒలింపిక్స్ మస్కట్‌కు ఫ్రిజెస్ అని నామకరణం చేయగా.. ఒలింపిక్స్ చరిత్రలో నదిలో ప్రారభ వేడుకలు జరగడం ఇదే తొలిసారి. పారిస్‌లోని సెయిన్ నది వెంబడి సుమారు 6కి.మీ. దూరం వరకు క్రీడా పరేడ్ సాగింది. సుమారు 8వేలమంది అథ్లెట్లు ప్రారంభోత్సవాల్లో పాల్గొనగా.. 3లక్షలకు పైగా... ప్రేక్షకులు ఈ వేడుకను ప్రత్యక్షంగా వీక్షించారు. చివర్లో మిరుమిట్లు గొలిపే లేజర్ షోలను ప్రదర్శించారు. ఈ ఒలింపిక్స్‌లో 225 దేశాలనుంచి సుమారు 10,500మంది అథ్లెట్లు పతకాలకోసం పోటీపడుతుండగా.. పతకాల పట్టికలో అగ్రస్థానం కోసం అమెరికా, చైనా జట్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

హామీలకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్ లో కేటాయింపుల్లేవు

- ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులు లేవని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను నిరాశ పరిచిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో నిరుద్యోగులు, మహిళలు, అసంఘటిత కార్మికులు, కుల వృత్తిదారులకు తదితర వర్గాలకు తగిన కేటాయింపులు లేవని తెలిపారు. ముఖ్యంగా యూత్ డిక్లరేషన్, రెండు లక్షల ఉద్యోగాల కల్పన, రూ.4 వేల నిరుద్యోగ భృతి ప్రస్తావన లేదనీ, రూ.1000 కోట్ల నిధులతో రూరల్ యూత్ ఫైనాన్సు కార్పోరేషన్, మహిళల ఆర్థికాభివద్ధి, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలు కోసం నిధుల కేటాయింపులపై స్పష్టత లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు తోపాటు విద్య, వైద్యం కోసం బడ్జెట్‌లో మరింత నిధులు కేటాయించాలని సుధాకర్ డిమాండ్ చేశారు.

ఉభయసభల్లో నేడు బడ్జెట్‌పైన చర్చ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఒక రోజు విరామానంతరం శాసనసభ, మండలి శనివారం తిరిగి సమావేశం కానున్నాయి. గురువారం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో దానిపై అధ్యయనం చేసి సభలో చర్చించేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు అవకాశం కల్పిస్తూ శుక్రవారం ఉభయసభలకు సెలవు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శనివారం శాసనసభ, మండలిలో ప్రశ్నోత్తరాలను, జీరో అవర్ ను పూర్తిగా రద్దు చేసి నేరుగా బడ్జెట్‌పై చర్చను ప్రారంభించనున్నారు. రెండు సభలు ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుండగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తొలుత శాసనసభలో, ఆ తర్వాత మండలిలో సభ్యుల ప్రశ్నలకు సమాధానాలిస్తారు. బడ్జెట్ ప్రతిపాదించిన రోజు అసెంబ్లీకి వచ్చి మీడియా పాయింట్‌లో సైతం మాట్లాడిన ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ శనివారంనాటి సభకు వస్తారా? లేదా ? అనేది చర్చనీయాంశమవుతున్నది.

ఎల్ఆర్ఎస్ అమలుకు కొత్త జిల్లాల వారీగా ప్రత్యేక బృందాలు

- డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) అమలు కోసం కొత్త జిల్లాల వారీగా బృందాలు ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ అమలుపై శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాయలంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి భట్టి సమీక్షించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఎల్ఆర్ఎస్ విధివిధానాల కసరత్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 39 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయనీ, వీలైనంత వేగంగా పరిష్కరించాలని కోరారు. బృందాలు ఏర్పాటుకు సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణారావు, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల, శాఖల ముఖ్యకార్యదర్శులు నవీన్ మిత్తల్, జ్యోతి బుద్ధ ప్రకాష్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

ఈఎస్ఐ ఆస్పత్రులు ఏర్పాటు చేయండి

- ఈఎస్ఐ డీజీతో సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ భేటీ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సింగరేణి కోల్ బెల్ట్ ఏరియాలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సౌకర్యార్థం కార్మిక రాజ్య బీమా సంస్థ(ఈఎస్ఐ) సేవలను తమ ప్రాంతంలో విస్తరింపచేయాలని సింగరేణి సీఎమ్‌డీ ఎన్ బలరామ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారంనాడాయన ఢిల్లీలోని ఈఎస్ఐ డైరెక్టర్ జనరల్ కమల్ కిషోర్ సోన్‌ను కలిశారు. సింగరేణి వ్యాప్తంగా 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులకు కంపెనీ తరపున వైద్య సేవలు అందిస్తున్నామనీ, అయితే వారి కుటుంబ సభ్యులకు కూడా సేవలు అందించాలని విజ్ఞప్తులు వస్తున్నాయని తెలిపారు.

అందువల్ల మెరుగైన వైద్యం కోసం ఈఎస్ఐ ఆస్పత్రులు తమ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కోరారు. మొదటి విడతలో కొత్తగూడెం, సింగరేణి థర్మల్ ప్లాంట్‌లో ఈఎస్ఐ ఆస్పత్రులను ప్రారంభించి సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి అవసరమైన మౌలిక సదుపాయాలను తాము సమకూరుస్తామని వివరించారు. దీనిపై ఈఎస్ఐ డీజీ కమల్ కిషోర్ సోన్ స్పందిస్తూ తొలుత ఈఎస్ఐ డిస్పెన్సరీలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆ తర్వాత అవసరాల మేరకు ఆస్పత్రులుగా మార్చే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు రాష్ట్రంలోని ఈఎస్ఐ అధికారులకు కూడా ఆదేశాలు జారీ చేస్తామని చెప్పారు. సింగరేణిలో పనులు చేస్తున్న కాంట్రాక్టర్లందరూ ఈఎస్ఐ నిబంధనలు పాటించాల్సి ఉంటుందనీ, వారి వద్ద పనిచేస్తున్న కార్మికుల వివరాలను ఈఎస్ఐలో నమోదు చేయాల్సి ఉంటుందని సూచించారు. సానుకూల స్పందన రావడంతో ఈఎస్ఐ డీజీకి సీఎండీ ఎన్‌బలరామ్ కృతజ్ఞతలు తెలిపారు.

స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లు చేయండి

- అధికారులకు సీఎస్ ఆదేశాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆగస్టు 15వ తేదీ జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు ప్రారంభించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారుల్ని ఆదేశించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి, పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని శుక్రవారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో చెప్పారు. డీజీపీ జితేందర్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, పోలీసు, విద్యుత్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆర్అండ్‌బీ తదితర శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారు. ముందుగా ముఖ్యమంత్రి పరేడ్ గ్రౌండ్‌లోని సైనిక అమర వీరుల స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పించి, తర్వాత గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తారని వివరించారు. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా అసెంబ్లీ, కౌన్సిల్, హైకోర్టు, రాజ్‌భవన్, సెక్రటేరియట్ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ పతాకం ఎగురవేసే ప్రధాన వేదిక వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని ఆర్అండ్‌బి శాఖకు చెప్పారు. పారిశుద్ధ్య పనులు, అంబులెన్స్‌లు, నర్సింగ్ అసిస్టెంట్లను అందుబాటులో ఉంచాలని అన్నారు.

పార్కింగ్ ఏర్పాట్లు, ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని పోలీసు శాఖకు సూచించారు. అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచాలని ఫైర్ శాఖను, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వెయ్యి మంది కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నామని కల్చరల్ డిపార్ట్‌మెంట్ అధికారులు సీఎస్‌కు తెలిపారు. సాంప్రదాయ వస్త్రధారణతో కళాకారుల ప్రదర్శనలు వేదికకు వన్నె తెచ్చేలా ఉంటాయని అధికారులు వివరించారు. వచ్చేనెల 13న ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ జరుగుతాయనీ, 10వ తేదీ నుంచి రిహార్సల్స్ ఉంటాయని అధికారులు వివరించారు.

ఎస్సీ, ఎస్టీలపై నేరాల్లో యూపీ, ఎంపీ, రాజస్థాన్ టాప్



న్యూఢిల్లీ : దేశంలో ఎస్సీ, ఎస్టీలపై నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయి. 2018 నుంచి 2022 వరకూ వివరాలను పరిశీలిస్తే.... రాజస్థాన్‌లో వీరిపై నేరాలు రెట్టింపయ్యాయి. ఎస్సీలపై నేరాల్లో ఉత్తరప్రదేశ్, ఎస్టీలపై దాష్టీకాల్లో మధ్యప్రదేశ్ అగ్రస్థానంలో ఉన్నాయి. ఈ మూడు రాష్ట్రాలు బీజేపీ ప్రభుత్వ పాలనలో ఉన్న విషయం తెలిసిందే. ఈ వివరాలను తాజాగా పార్లమెంట్ సమావేశాల్లో సామాజిక న్యాయ శాఖ సహాయ మంత్రి రాందాస్ అతవాలే వెల్లడించారు. రాజ్యసభ సభ్యులు రాఘవ చద్దా అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ సమాచారం ఇచ్చారు. మంత్రి ఇచ్చిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్‌లో ఎస్సీలపై 2018లో 11,924 నేరాలు జరగ్గా, 2022లో 15,368 నేరాలు జరిగాయి. రాజస్థాన్‌లో ఎస్సీలపై 2018లో 4,607 నేరాలు జరగ్గా, 2022లో 8,752 నేరాలు జరగాయి. ఎస్టీలపై నేరాల విషయంలో మధ్యప్రదేశ్ ముందుంది. ఈ రాష్ట్రంలో 2018లో ఎస్టీలపై 1,868 నేరాలు జరగ్గా, 2022లో 2,979 నేరాలు జరగాయి. రాజస్థాన్‌లో 2018లో ఎస్టీలపై 1,095 నేరాలు జరగ్గా, 2,521 నేరాలు జరిగాయి. దేశమొత్తంగా ఎస్సీలపై 2018లో 42,793 నేరాలు జరగ్గా, 2022లో 57,571 నేరాలు జరిగాయి. ఎస్టీలపై 2018లో 6,528 నేరాలు జరగ్గా, 2022లో 10,064 నేరాలు జరిగాయి. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల వంటి అణగారిన తరగతుల రక్షణతో సహా శాంతిభద్రతల బాధ్యత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలదేనని అన్నారు. రాజ్యాంగం ప్రకారం పోలీస్, శాంతిభద్రతలు రాష్ట్ర అంశాలని చెప్పారు.

నీట్-యూజీ ఫలితాల సవరణ

- 17 మందికే టాప్ ర్యాంక్

న్యూఢిల్లీ : ఇటీవల కాలంలో అత్యంత వివాదాస్పదంగా మారిన నీట్-యుజి 2024 సవరించిన ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) శుక్రవారం వెల్లడించింది. ఈ సవరించిన తుది ఫలితాల్లో 17 మందికే టాప్ ర్యాంక్ లభించింది. మే 5న నిర్వహించిన ఈ పరీక్షకు ముందుగా విడుదల చేసిన ఫలితాల్లో 67 మందికి టాప్ ర్యాంక్ లభించిన సంగతి తెలిసిందే. ఈ తరువాత గ్రేస్ మార్కులను ఉపసంహరించుకుని సవరించిన ఫలితాల్లో 61 మందికి టాప్ ర్యాంక్ లభించింది. తాజాగా శుక్రవారం విడుదల చేసిన ఫలితాల్లో కేవలం 17 మందికే టాప్ ర్యాంక్ లభించింది. ఫిజిక్స్‌లో ఒక ప్రశ్నకు రెండు సమాధానాలు వున్నాయని ఎన్‌టీఏ చెప్పిన తరువాత సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ తుది ఫలితాలను ప్రకటించారు. టాప్ 100 ర్యాంక్‌ల్లో 17 మంది 720 మార్కులకు 720 మార్కులు సాధించి టాప్ ర్యాంక్‌లో నిలవగా, ఆరుగురు 716 మార్కులు, 77 మంది 715 మార్కులు సాధించారు. మే 25న నిర్వహించిన నీట్ పరీక్షలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై సీబీఐ విచారణ జరుపుతోంది. ఆరు ఎఫ్ఐఆర్‌లను నమోదు చేసింది. అయితే నీట్-యుజి 2024 పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని కోరుతూ దాఖలైన పిటీషన్‌ను సుప్రీంకోర్టు ఇటీవల తిరస్కరంచిన సంగతి తెలిసిందే.

పరువునష్టం కేసులో యూపీ కోర్టుకు రాహుల్

లక్నో /సుల్తాన్‌పూర్ : పరువునష్టం కేసులో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సుల్తాన్‌పూర్‌లోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు ఎదుట శుక్రవారం హాజరయ్యారు. ప్రత్యేక న్యాయమూర్తి శుభం వర్మ ఎదుట హాజరై, తన వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం న్యాయమూర్తి కేసు తదుపరి విచారణను ఆగస్ట్ 12కి వాయిదా వేశారు. తదుపరి విచారణకు రాహుల్ గాంధీ కోర్టుకు హాజరుకానవసరం లేదని తెలిపారు. అమిత్‌షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ 2018 ఆగస్టు 4న స్థానిక బీజేపీ నేత విజయ్ మిశ్రా రాహుల్‌గాంధీపై ఈ కేసు దాఖలు చేశారు. విచారణ అనంతరం రాహుల్ తరపున న్యాయవాది కాశీ ప్రసాద్ శుక్లా మీడియాతో మాట్లాడారు. పరువు నష్టం కేసుకు దారితీసే విధంగా ఎవరిపైనా రాహుల్‌గాంధీ తప్పుడు ప్రకటన చేయలేదని అన్నారు. తేలిగ్గా ప్రచారం పొందేందుకు ఈ కేసు దాఖలు చేశారని చెప్పారు. రాహుల్‌గాంధీ ఉదయం 11 గంటలకు కోర్టుకు రావడంతో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు. కోర్టు ఎదుట భారీస్థాయిలో భద్రతా బలగాలను మోహరించారు. రాయ్‌బరేలీ నుండి విమానంలో లక్నో చేరుకున్న రాహుల్ గాంధీ రోడ్డు మార్గంలో సుల్తాన్‌పూర్‌లోని కోర్టుకు వచ్చారు.




చెప్పులు కుట్టే వ్యక్తితో సంభాషిస్తున్న రాహుల్ గాంధీ

పాలకవర్గంతో 'ఢీ'సీసీబీ

ఖమ్మం సహకార బ్యాంకు సీఈవో, చైర్మెన్ ఏకపక్ష ధోరణి

- డైరెక్టర్లతో సంబంధం లేకుండా టెస్కాబ్ పేరుతో నిర్ణయాలు
- పాలకవర్గం ఆమోదం లేకుండానే బదిలీలు, ఉద్యోగోన్నతులు
- 13 మందికి ఉద్యోగోన్నతిలో డిగ్రీ కొర్రీపై పాలకవర్గం విమర్శలు
- డిగ్రీ చదివినా మళ్లీ చేస్తేనే ప్రమోషన్‌పై డైరెక్టర్ల వ్యతిరేకత





నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) పాలనా వ్యవహారాలు పాలకవర్గం ప్రమేయం లేకుండానే ఏకపక్షంగా సాగుతున్నాయి. చైర్మెన్ డి.వెంకటేశ్వర్లు, సీఈవో అబిద్ ఉర్ రెహ్మాన్ వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు వస్తున్నాయి. పాలకవర్గం నిర్ణయాలకు వ్యతిరేకంగా బదిలీలు, ప్రమోషన్లు.. ఇలా ఒకదాని వెంట ఒకటి సాగుతున్నాయి. పాలకవర్గం వ్యతిరేకించినా టెస్కాబ్ నిబంధనల పేరుతో అమలు చేస్తున్నారు. మరో ఆరునెలలు మాత్రమే ఈ పాలకవర్గం పదవీకాలం ఉండటంతో సహకార మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బ్యాంకు వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం లేదని తెలుస్తోంది. పాలకవర్గం డైరెక్టర్లుగా ముగ్గురు మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు అనుచరులు ఉండటంతో ఇక డీసీసీబీ వ్యవహారాల్లో ముగ్గురు మంత్రుల్లో ఎవరూ జోక్యం చేసుకోవడం లేదు. ఈ నేపథ్యంలో పాలకవర్గం ప్రమేయం లేకుండానే బ్యాంకులో నిర్ణయాలు అమలవుతున్నాయి. తమతో సంబంధం లేకుండా బ్యాంకు నిర్వహణ కొనసాగుతున్న నేపథ్యంలో మెజార్టీ డైరెక్టర్లు సమావేశాలకు దూరంగా ఉండటంతో కోరం లేక మీటింగ్‌లు వాయిదా పడుతున్నాయి.

డీసీసీబీ పాలన అస్తవ్యస్తం..

చైర్మెన్‌ది ఓ దారి.. సీఈవోది మరో దారి.. డైరెక్టర్లది ఇంకోదారిగా ఉండటంతో బ్యాంకు పాలన అస్తవ్యస్తంగా తయారవుతోందనే విమర్శలున్నాయి. కొన్నిరోజులుగా సమావేశాలు, తీర్మానాలు, ఎజెండా ఇవేవీ లేకుండా బ్యాంకు పాలన గాడి తప్పుతోంది. వందేండ్ల చరిత్ర, రూ.3వేల కోట్ల లావాదేవీలున్న ఖమ్మం డీసీసీబీ.. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో విస్తరించి ఉంది. బ్యాంకు పరిధిలో వంద పీఏసీఎస్‌లు, 176 వ్యవసాయేతర సహకార సంఘాలు, 50 డీసీసీబీ బ్రాంచీలు ఉన్నాయి. పాలకవర్గం మధ్య విభేదాల కారణంగా ఇప్పుడు వీటి నిర్వహణలో రకరకాల లోపాలు తలెత్తుతున్నాయి. సహకార మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సొంత జిల్లాలోనే ఈ పరిస్థితి నెలకొనడంతో ఈ విషయంలో మంత్రి జోక్యం చేసుకోవాలనే డిమాండ్ ఊపందుకుంటున్నాయి.

13 మంది ప్రమోషన్స్‌పై డైరెక్టర్ల వ్యతిరేకత..

ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలో పనిచేస్తున్న 13 మంది ఆఫీస్ సబార్డినేట్లకు తాజాగా స్టాఫ్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి కల్పించారు. వారికి సీఈవో రెహ్మాన్ చేతుల మీదుగా మంగళవారం ఉత్తర్వులు అందజేశారు. అయితే దీన్ని పాలకవర్గం వ్యతిరేకించింది. 2020 తర్వాత డిగ్రీ చేసిన వారికి మాత్రమే ప్రమోషన్లు ఇవ్వడాన్ని డైరెక్టర్లు తప్పుబట్టారు. అయినప్పటికీ టెస్కాబ్ నిబంధనల పేరుతో ఉద్యోగోన్నతి కల్పించారు.

టెస్కాబ్ పేరు చెప్పి...

టెస్కాబ్ నిబంధనల పేరుతో బ్యాంకులో బదిలీలు, ప్రమోషన్లు చేపడుతుండటాన్ని పాలకవర్గం వ్యతిరేకిస్తోంది. 2020కి పూర్వం డిగ్రీలున్నా అవి చెల్లవని, ఆ తర్వాత డిగ్రీ చేసిన వారికి మాత్రమే స్టాఫ్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి కల్పించడంపై డైరెక్టర్లు సీఈవోను ప్రశ్నించారు. ఎవరైనా ఒక్కసారే డిగ్రీ చేస్తారు కానీ పదే పదే డిగ్రీలు ఎలా చేస్తారని పాలకవర్గం నిలదీసింది. ఎప్పుడో ఉద్యోగంలో జాయినయిన వాళ్లు మళ్లీ డిగ్రీ చేయాలంటే ఎలా అని ప్రశ్నించారు. దేశంలో ఏ సహకార వ్యవస్థలోనూ ఈ రకమైన నిబంధన లేదని, కేవలం తెలంగాణ సహకార రంగంలోనే ఈ రకమైన నిబంధన ఉండటం ఏంటని ప్రశ్నించారు. అయినప్పటికీ టెస్కాబ్ ఎండీ దీనిపై సానుకూలంగా లేరని, నిబంధనల ప్రకారమే ఉద్యోగోన్నతులు కల్పిస్తున్నామని సీఈవో డైరెక్టర్లకు వివరించారు.

డైరెక్టర్ల మూడు డిమాండ్లు..

సమావేశాలను కోరం లేకుండా డైరెక్టర్లు బహిష్కరించడానికి ప్రధానంగా మూడు డిమాండ్లు ఉన్నాయి. వీటిలో ఒకటి ఎజెండాలో చైర్మెన్ ఎన్నికను పెట్టాలి. రెండోది ఇటీవల జరిగిన బదిలీల్లో హెచ్ఆర్ పాలసీని అమలు చేయకుండా అక్రమంగా ట్రాన్స్‌ఫర్లు చేశారని, దీనివల్ల కొందరికి అన్యాయం జరిగిందని అంటున్నారు. కాబట్టి ఈ బదిలీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక మూడో అంశానికొస్తే కొద్దిరోజుల క్రితం 22 మంది ఖాతాదారులకు రూ.20లక్షలకు పైగా మార్టిగేజ్ రుణాలు మంజూరు చేశారు. వాస్తవానికి రూ.10 లక్షలకు పైగా రుణాలు ఇస్తే డీజీఎం అనుమతి తప్పనిసరి. కానీ డీజీఎంను వదిలేసి ఆ లోన్లు మంజూరు చేశారనే సాకుతో మేనేజర్లపై చర్యలు తీసుకునేందుకు పూనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇదీ కరెక్టు కాదు.. తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాడని డీజీఎంపై చర్యలు తీసుకోవడంలో చైర్మెన్, సీఈవో వెనుకాడుతున్నారని సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ మూడు అంశాలు తేలకుండా సమావేశాలకు వచ్చేది లేదని తెగేసి చెబుతున్నారు. ఈనెల 6వ తేదీన జరిగిన సమావేశాన్ని సైతం బహిష్కరించారు. అంతకుముందు రెండు, మూడు సమావేశాలకు కూడా గైర్హాజరయ్యారు. వీటిలో చైర్మెన్, డైరెక్టర్ల ఎన్నికకు సంబంధించిన అంశాన్ని మంత్రితో మాట్లాడి పరిష్కరిస్తామని చైర్మెన్ తెలిపినట్లు విశ్వసనీయ సమాచారం. డైరెక్టర్ల డిమాండ్లకు సంబంధించిన మినిట్స్ కాపీ సైతం 'నవతెలంగాణ'కు అందడం గమనార్హం.

మా విన్నపం స్వీకరించారు

- ఆర్టీసీ యాజమాన్యానికి ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ ధన్యవాదాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్) పోస్టుల్ని మెకానికల్ సిబ్బందితో నింపాలని కోరుతూ టీజీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) చేసిన విజ్ఞప్తిని ఆర్టీసీ యాజమాన్యం స్వీకరించి, అమల్లోకి తెచ్చినందుకు ఆ సంఘం రాష్ట్ర కమిటీ ధన్యవాదాలు తెలిపింది. గతంలో జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు కండక్టర్లకు మాత్రమే ఇచ్చిన సర్క్యూలర్ పైన ఎస్‌డబ్ల్యూఎఫ్ గతంలో వినతిపత్రం ఇచ్చిందనీ, డ్రైవర్లకు కూడా దానిలో అవకాశం ఇవ్వాలని కోరామని ఫెడరేషన్ నాయకులు తెలిపారు. దానితో అప్పుడు వాటిని వాయిదా వేసిన యాజమాన్యం జూనియర్ అసిస్టెంట్ పరీక్షలకు డ్రైవర్లను కూడా అనుమతిస్తూ ఇటీవల సర్క్యూలర్ ఇచ్చిందని వివరించారు. తాజాగా జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్) పోస్టుల్లో మెకానికల్ సిబ్బందికి కూడా అవకాశం ఇవ్వాలని కోరామనీ, ఆ మేరకే ఆర్టీసీ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. తమ విజ్ఞప్తుల్ని పరిగణనలోకి తీసుకొని, ఉత్తర్వులు ఇచ్చిన యాజమాన్యానికి రాష్ట్ర కమిటీ శుక్రవారంనాడొక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపింది. పరీక్షలు రాయబోయే అభ్యర్థుల కోసం ఇప్పటికే కరీంనగర్, ఖమ్మం, వనపర్తిలో ట్రైనింగ్ క్లాస్‌లు పెట్టామనీ, మిగతా ముఖ్యమైన చోట్ల కూడా వీటిని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు రాష్ట్ర కమిటి ఆ ప్రకటనలో పేర్కొంది. కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఏడు నెలల వడ్డీని ప్రభుత్వమే భరించాలి

- రుణమాఫీపై స్పష్టమైన ఆదేశాలివ్వాలి : మాజీ మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రైతుల రుణాలకు సంబంధించి గతేడాది డిసెంబర్ నుంచి 7 నెలల వడ్డీని ప్రభుత్వమే భరించాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలివ్వాలని కోరారు. శుక్రవారం ఎక్స్ వేదికగా హరీశ్‌రావు స్పందించారు. ఏడు నెలల వడ్డీ చెల్లించాకే రుణమాఫీ చేస్తామని బ్యాంకర్లు వేధిస్తుండటంతో రైతులు కొత్త అప్పులు చేయాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాంకర్ల వేధింపులను ఎదుర్కొన్న ఉమ్మడి మెదక్ జిల్లా, ఉమ్మడి కరీం నగర్ జిల్లాలకు చెందిన రైతులు తనకు చేసిన విజ్ఞప్తులను గుర్తుచేశారు. వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఢిల్లీ కాంగ్రెస్ నిజమా? లేక గల్లీ కాంగ్రెస్ నిజమా?

కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ జైరామ్ రమేశ్ విమర్శించిన పీఎం ఫసల్ బీమా యోజనకు సీఎం రేవంత్ రెడ్డి రెడ్ కార్పెట్ పరిచి అమలు చేశారని హరీశ్ రావు విమర్శించారు.ఆదానీకి బీజేపీ దోచిపెడుతున్నదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపిస్తుంటే, అదే అదానీతో సీఎం రేవంత్ రెడ్డి సర్కారు వేల కోట్ల రూపాయల ఒప్పందాలు చేసుకుందని తెలిపారు. ఢిల్లీ కాంగ్రెస్ చెబుతున్నది నిజమా? తెలంగాణ గల్లీ కాంగ్రెస్ చెబుతున్నది నిజమా? స్పష్టతనివ్వాలని కోరారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నకిలీ పురుగు మందుల అమ్మకాలను అంతం చేసేందుకు తీసుకున్న చర్యలేంటో తెలపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులిచ్చింది. కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎఫ్ఎస్ఎస్ఏఐ)లను ఆదేశించింది. నకిలీ, కల్తీ మందుల అమ్మకాలు అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారంటూ సంగారెడ్డిలోని లాయర్ రవికృష్ణ వేసిన పిల్‌ను చీఫ్ జస్టిస్ అలోక్ అరాథే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారించింది. విచారణను 4 వారాలకు వాయిదా వేసింది.

కేంద్ర ఆరోగ్యశాఖకు, రాష్ట్ర ప్రభుత్వానికి..

మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం నిబంధనల మేరకు రాష్ట్ర అథారిటీ, జిల్లా కమిటీలను ఏర్పాటు చేయలేదంటూ దాఖలైన పిల్‌పై హైకోర్టు స్పందించింది. కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్, రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్, డైరెక్టర్ అండ్ పబ్లిక్ హెల్త్, ప్రభుత్వ మానసిక వైద్యశాఖ సూపరింటిండెంట్‌కు నోటీసులిచ్చింది. మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం 2017 నిబంధనలను అమలు చేసేలా చర్యలు తీసుకోవాలనీ, ఎనిమిది లక్షల మంది మానసిక ఆరోగ్య బాధితుల్లో అత్యధికులు దళిత, బడుగు,బలహీన వర్గాలకు చెందిన వారేననీ, దేశవ్యాప్తంగా బాధితుల సంఖ్య 6 కోట్లకుపైనేనంటూ లాయర్ రాపోలు భాస్కర్ రాసిన లేఖను హైకోర్టు పిల్‌గా మార్చింది. చీఫ్ జస్టిస్ అలోక్ అరాథే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ ప్రభుత్వానికి నోటీసులిచ్చి విచారణను వాయిదా వేసింది.

స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు సమంజసం కాదు

- ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వికలాంగులు కొన్ని రకాల ఉద్యోగాలకు పనికి రారని ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలు సమంజసం కాదని టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఖండించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వైకల్యం పేరుతో హక్కులను హరించడం సరి కాదని హితవు పలికారు. స్మితా సబర్వాల్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోగా సమర్థించుకోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు.

గురుగ్రామ్ కాల్ సెంటర్ కేసును ఛేధించిన సీబీఐ

- 43 మంది అరెస్టు



న్యూఢిల్లీ : కంప్యూటర్లలో సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తామనే పేరుతో విదేశీయుల్ని మోసగించిన గురుగ్రామ్ కాల్ సెంటర్ కేసును సీబీఐ ఛేధించింది. 43 మంది అనుమానిత సైబర్ నేరస్థులను అరెస్టు చేసింది. ఈ వివరాలను సీబీఐ అధికారులు శుక్రవారం వెల్లడించారు. ఈ కేసు విచారణలో భాగంగా గురుగ్రామ్‌లోని డిఎల్ఎఫ్ సైబర్ సిటిలో ఉన్న ఇన్నోసెంట్ టెక్నాలజీ (ఒపిసి) ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయంపై సీబీఐ దాడులు నిర్వహించింది. ఈ సమయంలో విదేశీయుల్ని మోసం చేయడానికి ఉద్దేశించి లైవ్ కాల్స్ చేస్తున్న అనేక మంది ఏజెంట్లను సిబిఐ గుర్తించింది. ఢిల్లీ, గుర్గావ్, నోయిడాతో సహా ఏడు ప్రాంతాల్లో దాడులు చేసినట్లు సీబీఐ తెలిపింది. ఈ అంతర్జాతీ సైబర్ నేరాల కోసం ఉద్దేశించిన కేంద్రాలను గురుగ్రామ్‌లోని కాల్ సెంటర్ సమన్వయం చేస్తుందని తమ సోదాల్లో వెల్లడయిందని సీబీఐ అధికారులు తెలిపారు. ఈ సైబర్ నేరంలో బాధితుల్ని తమ కంప్యూటర్లలో హానికరమైన సాఫ్ట్‌వేర్లను డౌన్‌లోడ్ చేసుకునేలా ప్రేరేపించేవారని సీబీఐ పేర్కొంది. ఈ తరువాత బాధితుల కంప్యూటర్లలో సాంకేతిక సమస్యలు పరిష్కారం, నెట్‌వర్క్ పునరుద్ధరణ కోసం వారి వద్ద నుంచి కాల్ సెంటర్ భారీ మొత్తంలో చెల్లింపులు వసూలు చేసేదని సీబీఐ తెలిపింది. ఈ స్కామ్ ద్వారా వివిధ దేశాల నుంచి వచ్చిన ఆదాయాన్ని హాంకాంగ్‌కు తరలించినట్లు వెల్లడైనట్లు తెలిపింది.

ఈ కేసు విచారణ కోసం ఇంటర్‌పోల్, ఎఫ్‌బీఐ వంటి సంస్థలతో సీబీఐ సంప్రదింపులు జరుపుతోంది.

బిజినెస్

అమ్మకానికి ఐడీబీఐ బ్యాంక్ సిద్ధం

- తుది దశలో ప్రక్రియ
- హిందుస్థాన్ జింక్‌లోనూ డిజిన్వెస్ట్‌మెంట్
- వైజాగ్ స్టీల్‌పై వేచి చూడాలి
- దీపమ్ సెక్రెటరీ వెల్లడి



న్యూఢిల్లీ : ఐడీబీఐ బ్యాంక్ ప్రయివేటీకరణ తుది దశలో ఉందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (దీపమ్) సెక్రెటరీ తూహిన్ కాంత పాండే తెలిపారు. దీనిపై అతి త్వరలోనే ప్రభుత్వం తదుపరి అడుగు వేయనుందన్నారు. ఏ సమయంలోనైనా ప్రయివేటీకరణ నిర్ణయం జరగవచ్చన్నారు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా సరైన బిడ్డర్లను ఎంపిక చేసే పనిలో ఉందన్నారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ), కేంద్రం సంయుక్తంగా ఐడీబీఐ బ్యాంక్‌లోని 61 శాతం వాటాలను ఉపసంహరించుకోనున్నాయన్నారు. ఇందులో ఎల్ఐసీ 30.24 శాతం, కేంద్రం 30.48 శాతం చొప్పున వాటాలను విక్రయించనున్నాయి. ఐడీబీఐ బ్యాంక్‌లో కేంద్రానికి, ఎల్ఐసీకి కలిపి మొత్తం 94.72 శాతం వాటా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపు మార్చి నాటికి ప్రయివేటీకరణ ప్రక్రియ పూర్తి కానుందని ఆ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 2023 జనవరిలోనే బ్యాంక్ ప్రయివేటీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఎన్నికల వేళ తమకు నష్టం జరగవచ్చనే అంచనాల్లో మోడీ సర్కార్ తాత్కాలికంగా ప్రయివేటీకరణను వాయిదా వేసింది. తాజాగా దీన్ని వేగవంతం చేయడం గమనార్హం.

పీఎస్‌యూల్లో వాటాలను ప్రయివేటు శక్తులకు విక్రయించడం ద్వారా రూ.50,000 కోట్లు సమీకరించాలని 2024-25 బడ్జెట్‌లో బీజేపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఆ ప్రణాళికలో భాగంగానే ఐడీబీఐ బ్యాంక్‌ను అమ్మకానికి పెడుతోంది. ఐడీబీఐ బ్యాంక్‌ను చేజిక్కించుకొనేందుకు వీలున్న మదుపరులకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నుంచి కావాల్సిన భద్రతాపరమైన అనుమతులు ఇటీవలే లభించాయి. ఆర్‌బీఐ నుంచి కూడా త్వరలోనే అనుమతులు వస్తాయని ఓ అధికారి తెలిపారు.హిందుస్థాన్ జింక్‌లోని వాటాలను కూడా విక్రయించాలని ప్రభుత్వం యోచిస్తోందని పాండే తెలిపారు. అయితే ఇది పలు చిన్న విడతల్లో జరుగుతుందన్నారు. "హిందుస్థాన్ జింక్‌లో ప్రభుత్వ మైనారిటీ వాటాలను విడతల వారీగా విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నాం. మేము మా పెట్టుబడి బ్యాంకర్ల ద్వారా మార్కెట్ ప్లేయర్‌లతో పరస్పర చర్చలు చేస్తున్నాము. ఇందుకోసం మరికొన్ని రోడ్‌షోలు చేపట్టవచ్చు. దీనిపై మరింత స్పష్టత వచ్చిన వెంటనే మేము ముందుకు వెళ్తాము."అని పాండే తెలిపారు. హిందూస్థాన్ జింక్‌లో కేంద్రానికి ఇప్పటికీ 29.54 శాతం వాటా ఉంది. వేదాంత కంపెనీ 64.92 శాతం ఈక్విటీని కలిగి ఉంది. డిజిన్వెస్ట్‌మెంట్‌పై ప్రభుత్వ వ్యూహంలో ఎటువంటి మార్పు లేదని, మధ్యంతర బడ్జెట్‌లో వివరించిన విధంగానే కొనసాగుతుందని పాండే స్పష్టం చేశారు. పీఎస్‌యూల వాటాల విక్రయాలకు సంబంధించి సమయాన్ని ప్రభుత్వం నిర్ణయిస్తుందన్నారు.వైజాగ్ స్టీల్‌కు సంబంధించిన రాష్ట్రీయా ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్)లో డిజిన్వెస్ట్‌మెంట్‌కు సంబంధించి 2021లోనే క్యాబినెట్ ఆమోదం తెలిపిందని పాండే తెలిపారు. అయితే దీనిపై ఏ విధంగా ముందుకు సాగాలనే దానిపై వేచి చూడాలన్నారు. షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణను ముందుకు తీసుకెళ్లడానికి ముందు పరిపాలనా మంత్రిత్వ శాఖ అనేక విధానపరమైన సమస్యలను పరిష్కరించాల్సి ఉందన్నారు. షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో 63.75 శాతం వాటాలను విక్రయించాలని కేంద్రం యోచిస్తోంది.

పెరిగిన బంధన్ బ్యాంక్ లాభాలు

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో ప్రయివేటు రంగంలోని బంధన్ బ్యాంక్ నికర లాభాలు 47 శాతం పెరిగి రూ.1,063 కోట్లకు చేరాయి. మొండి బాకీలు తగ్గడంతో మెరుగైన ఫలితాలు నమోదు చేసినట్లు ఆ బ్యాంక్ తెలిపింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.721 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.4,908 కోట్లుగా ఉన్న మొత్తం ఆదాయం.. క్రితం క్యూ1లో రూ.6,063 కోట్లకు చేరిందని తెలిపింది. 2024 జూన్ ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 4.23 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే కాలం నాటికి 6.76 శాతంగా జీఎన్‌పీఏ చోటు చేసుకుంది. నికర నిరర్థక ఆస్తులు 2.18 శాతం నుంచి 1.15 శాతానికి పరిమితమయ్యాయి.

ఓపెన్ ఎఐ నుంచి కొత్త సెర్చింజిన్

న్యూయార్క్ : గూగుల్‌కు పోటీగా ఓపెన్‌ఎఐ సెర్చింజిన్‌ను తెస్తోంది. చాట్‌జీపిటితో రాణిస్తున్న ఓపెన్‌ఎఐ తాజాగా 'సెర్చ్‌జీపిటి' పేరుతో నూతన విభాగంలోకి ప్రవేశించినట్లు ప్రకటించింది. ఇంటర్నెట్‌లోని రియల్‌టైమ్ డేటాను ఈ ఎఐ ఆధారిత సెర్చింజిన్ యూజర్లకు అందించనున్నట్లు వెల్లడించింది. ఇది ప్రస్తుతానికి ప్రోటోటైప్ స్టేజ్‌లో ఉందని, పరిమిత గ్రూప్, పబ్లిషర్లతో పరీక్షిస్తున్నామని ఓపెన్‌ఎఐ తెలిపింది. ప్రస్తుతం సెర్చింజిన్ మార్కెట్‌లో గూగుల్ 91 శాతం వాటాను కలిగి ఉంది.

బ్లేడ్‌లెస్ సాంకేతికతతో సామ్‌సంగ్ కొత్త ఎసిలు



నన్యూఢిల్లీ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ కొత్తగా చిల్డ్ వాటర్ ఇండోర్ కేటగిరీలో కొత్త విండ్ ఫ్రీ ఎయిర్ కండిషనర్‌లను ఆవిష్కరించినట్లు తెలిపింది. ఈ కొత్త శ్రేణీలో విండ్-ఫ్రీ, 360 డిగ్రీల బ్లేడ్‌లెస్ టెక్నాలజీని వినియోగించినట్లు తెలిపింది. ఇది వినియోగదారులకు నేరుగా వచ్చే శీతల ప్రవాహాల అసౌకర్యం లేకుండా అత్యుత్తమ కూలింగ్ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడిందని తెలిపింది. వీటి ప్రారంభ ధరను రూ. 35,000గా నిర్ణయించినట్లు వెల్లడించింది.

మార్కెట్లకు భారీ ఉపశమనం

సెన్సెక్స్ 1292 పాయింట్ల ర్యాలీ

ముంబయి : వరుసగా ఐదు సెషన్లలో నష్టాలు చవి చూసిన దేశీయ స్టాక్ మార్కెట్లకు వారాంతంలో భారీ ఉపశమనం లభించింది. క్యాపిటల్ గెయిన్ ట్యాక్స్ పెంపునతో విదేశీ ఇన్వెస్టర్లు నిధులు ఉపసంహరించగా, ఇతర ఇన్వెస్టర్లు ఆదే బాటలో ఇటీవల పెద్ద మొత్తంలో షేర్లను విక్రయించారు. దీంతో షేర్ల ధరలు దిగిరావడంతో తక్కువ ధరల వల్ల మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం బిఎస్ఇ సెన్సెక్స్ 1292 పాయింట్లు (1.62 శాతం) పెరిగి 81,332 పాయింట్లకు చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 428 పాయింట్లు (1.76శాతం) పెరిగి 24,834 వద్ద ముగిసింది. బిఎస్ఇ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.7.16 లక్షల కోట్లు పెరిగి రూ.456.98 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్-30లో భారతీ ఎయిర్ టెల్, అదానీ పోర్ట్స్, సన్ ఫార్మా, టాటా స్టీల్, ఇన్ఫోసిస్ తదితర స్టాక్స్ అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి.

గాజా పిల్లలను 'ఉద్దేశపూర్వకంగా' చంపారు

- బైడెన్, హారిస్‌లకు యుఎస్ వైద్య బృందం లేఖ

గాజా పిల్లలను ఇజ్రాయిల్ దళాలు 'ఉద్దేశపూర్వకంగా' కాల్చిచంపాయని అమెరికాకు చెందిన వైద్య బందం బైడెన్, హారిస్‌లకు రాసిన లేఖలో పేర్కొంది. ఈ మేరకు ఫిరోజ్ సిద్వా ఎక్స్ లో సదరు లేఖను పోస్టు చేశారు. ఇజ్రాయిల్‌కు దౌత్య, సైనిక మద్దతును అమెరికా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. అక్టోబరు నుండి గాజాలో వైద్య సేవలందిస్తున్న 45 మంది అమెరికన్ వైద్యులు, నర్సుల బృందం ఇజ్రాయిల్ దాడులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. 'మాలో ప్రతి ఒక్కరూ ప్రతి రోజు తలపై, ఛాతీలపై కాల్చబడిన పిల్లలు, యువకులకు చికిత్స చేశాం. మహిళలు, పిల్లలపై భరించలేని క్రూరత్వ దృశ్యాలను స్వయంగా చూశాం. వాటిని మరచిపోలేం." అని లేఖలో తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

నెతన్యాహు ప్రసంగానికి వ్యతిరేకంగా నిరసనల హోరు

గాజాలో మరణాలపై మౌనంగా ఉండలేం : కమలా హారిస్



వాషింగ్టన్: యుద్ధ నేరస్తుడు బెంజిమిన్ నెతన్యాహు అమెరికన్ కాంగ్రెస్‌నుద్దేశించి ప్రసంగించడాన్ని అమెరికన్ కార్మిక వర్గం తీవ్రంగా నిరసించింది. యుద్ధ నేరస్తునికి గురువారం అమెరికన్ కాంగ్రెస్ సభ్యులు నిల్చొని సాదరంగా స్వాగతించగా, పార్లమెంటు వెలుపల కేపిటల్ హిల్స్ వీధులు నిరసనలతో హోరెత్తాయి. వేలాది మంది విద్యార్థులు, వర్కర్లు, హక్కుల కార్యకర్తలు వీధుల్లోకి వచ్చి అమెరికన్ కాంగ్రెస్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. గాజాతో సహా పాలస్తీనాలో లక్షా 68వేల మంది అమాయక పౌరుల నెత్తురు తాగిన నరరూప రాక్షసుడు నెతన్యాహు అంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రదర్శనను అడ్డుకోవడానికి యత్నించడంతో పోలీసులకు, నిరసన కారులకు మధ్య ఘర్షణ తలెత్తింది. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పిప్పర్ స్ప్రే ప్రయోగించారు. పలువురిని అరెస్టు చేశారు.

రాజ్యాంగం కల్పించిన నిరసన హక్కును అడ్డుకోవడంపై నిరసనకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిరసనల్లో విద్యార్థులు, లేబర్ యూనియన్లు, హక్కుల కార్యకర్తలు పాల్గొన్నారు. ఇజ్రాయిల్‌కు అమెరికా మద్దతును ఉపసంహరించు కోవాలని వారు డిమాండ్ చేశారు. ఇజ్రాయిల్‌కు అమెరికా సాయం అందించడాన్ని 61 శాతం మంది అమెరికన్లు వ్యతిరేకిస్తున్నారని, అందులోనూ 30 ఏళ్ల లోపువారు 77శాతం దాకా ఉన్నారని తాజా సర్వేలో వెల్లడైంది.

ఈ నిరసనల తాకిడిని గమనించిన ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ గాజాలో అమాయక పౌరుల మరణాలపై నెతన్యాహు ఆందోళనతో ఉన్నారని, అక్కడ మారణ కాండ జరుగుతుంటే మౌనం ఉండబోమంటూ కంటి తుడుపు మాటలు మాట్లాడారు. నవంబరులో జరగనున్న అమెరికన్ అధ్యక్ష ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఆమె ఆ ప్రకటన చేశారని పరిశీలకులు భావిస్తున్నారు.

వైసీపీ పాలనలో ఆర్థిక విధ్వంసం


శ్వేతపత్రం విడుదల

కోలుకోలేని నష్టం జరిగిందన్న బాబు

అమరావతి : వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఆర్థికశాఖపై శ్వేతపత్రాన్ని ఆయన శుక్రవారం శాసన సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన భారీ అవకతవకల కారణంగా రాష్ట్రానికి కోలుకోలేని నష్టం జరిగిందని చెప్పారు. గత ప్రభుత్వ హయంలో జరిగిన ఆర్థిక విధ్వంసంపై ప్రజల్లో చర్చ జరగాలని, ఎంఎల్ఏలు తమ నియోజకవర్గాల్లో పర్యటించి ఈ విషయమై ప్రజలను చైతన్య పరచాలని అన్నారు. 2024 జూన్ నాటికి రూ.9,74,556 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని చెప్పారు. అవి, ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరిపై తలసరి అప్పు 1,44,336 రూపాయల అప్పుఉందని వివరించారు. తమ ప్రభుత్వ హయాంలో 13.2శాతంఉన్న ఆదాయం వైసిపి పాలనలో 9.5శాతానికి పడిపోయిం దన్నారు. వైసిపి పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసం పై ప్రజల్లో చర్చ జరగాలని, అందుకోసం ఎమ్మెల్యే లందరూ తమ నియోజకవర్గాల్లో పర్యటించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని చెప్పారు.

పిపిపి పద్ధతిలో రాష్ట్ర రహదారులు

ఆర్థిక స్థితి నేపథ్యంలో సంపద సృష్టించే మార్గాలను అన్వేషించాలని అన్నారు. దీనికోసం ఎంఎల్ఏలు, నిపుణులు ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని చెప్పారు. జాతీయ రహదారుల తరహాలో రాష్ట్ర రహదారులను కూడా పిపిపి పద్ధతిలో నిర్మిస్తే ఎలా ఉంటుందో ఆలోచించాలని అన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో వరదలు, వర్షాలతో రోడ్డు ప్రతిఏడాది దెబ్బతింటాయని, ఆయా ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు వేసి ద్విచక్ర వాహనాలు , ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు, లాంటి వాహనాలకు టోల్ లేకుండా ఉచిత రవాణాకు అవకాశం ఇస్తూ మిగిలిన పెద్ద వాహనాలకు టోల్ వసూలు వసూలు చేసేలా పనులు ప్రారంభించాలనుకుంటున్నట్లు తెలిపారు.



శాసనసభలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

రెండేళ్లలో బోగాపురం ఎయిర్‌పోర్టు

విజయనగరం, రాజమండ్రి, తిరుపతి, కడప ఎయిర్‌పోర్టులని అభివృద్ధి చేశామన్నారు. భోగాపురం న్యూ ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభించామని, ఇది ఎప్పుడో పూర్తికావాల్సిఉందని అన్నారు. వైసిపి ప్రభుత్వం పనులు రద్దు చేయడం, భూమి తగ్గించడం వల్ల పూర్తికావడానికి మరో రెండు సంవత్సరాల సమయం పడుతుందన్నారు.

ఎఐ సిటీగా అమరావతి

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) సిటీగా అమరావతిని తీర్చిదిద్దనున్నామని బాబు చెప్పారు. అనుకున్న విధంగా పనులు . జరిగి ఉంటే అమరావతి ప్రపంచంలోనే బెస్ట్ సిటీగా తయారయి ఉండేదని, జగన్ అసమర్ధవిధానాల వల్ల తీవ్ర నష్టం జరిగిందని అన్నారు.

పోలవరం కొత్త డయాఫ్రమ్ వాల్‌కు రూ.990కోట్లు

వైసిపి ప్రభుత్వ అనాలోచిత విధానల వల్ల పోలవరం డయాఫ్రమ్ వాల్ మూడు చోట్ల దెబ్బతినట్టు విదేశీ నిపుణుల కమిటీ తేల్చి చెప్పిందని అన్నారు. మరమ్మత్తులు చేసినా గ్యారంటీ లేదని నిపుణులు చెప్పారని, ఈ నేపథ్యంలో కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి 990 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అన్నారు.

కార్యాలయ సిబ్బందిపైనే అనుమానం!

- 2,400 ఫైళ్ల దగ్ధం
- మదనపల్లె ఘటనపై సిసోడియా

మదనపల్లె : మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో రికార్డుల దగ్ధం ఘటనపై కొంతమంది కార్యాలయ సిబ్బందిపై అనుమానం ఉందని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా చెప్పారు. వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే కొంతమందిపై సస్పెన్షన్ వేటు పడిందని, మరికొంతమందిని అరెస్టు చేసే అవకాశం ఉందని తెలిపారు. శుక్రవారం భూ బాధితుల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. కార్యాలయంలో సుమారు 2,400 ఫైళ్లు దగ్ధమైనట్లు గుర్తించామని, వాటిని రికవరీ చేసే అవకాశం ఉందని వివరించారు. ఏదైనా కెమికల్ ఉపయోగించడం వల్ల పెద్దఎత్తున మంటలు సంభవించాయా? మరే రకమైన ద్రవ పదార్థాలు ఏమైనా వాడారా? అనే విషయాలు ఫోరెన్సిక్ నివేదిక వచ్చిన తర్వాత తెలుస్తుందని, ఆ తరువాతనే దోషులను అరెస్టు చేస్తామని తెలిపారు. ఇప్పటికే ఏడుగురిని అదుపులోకి తీసుకుని పలు కోణాల్లో విచారిస్తున్నామన్నారు. భూ కుంభ కోణాల్లో ఎక్కువగా ప్రమేయం ఉన్న రైస్‌మిలు యజమాని మాధవరెడ్డి పరారీలో ఉన్నారని, ఆయన కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయని తెలిపారు.

అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల పరిధిలో 20 ఏళ్లుగా 2.16 లక్షల ఎకరాలు ఫ్రీహోల్డ్ అయ్యాయని, అందులో 4,400 ఎకరాలు రిజిస్ట్రేషన్ కూడా జరిగిపోయినట్లు తెలిపారు. పూర్తి స్థాయిలో నివేదికలు తెప్పించుకొని వాటి ఆధారంగా చర్యలు చేపడతామన్నారు. తాము స్వీకరించిన అర్జీల్లో ప్రధానంగా దౌర్జన్యంగా భూములు, డికెటి భూముల రిజిస్ట్రేషన్లు వంటివి వచ్చాయని, వాటిని సెక్షన్ 145 ప్రకారం బాధితులకు అప్పగించే ప్రయత్నం చేస్తామన్నారు. కోర్టులో ఉన్న భూ కేసులను కోర్టు పరిధిలోనే న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 400 అర్జీలు వచ్చాయని, ప్రతి ఒక్క అర్జీని పరిశీలించి కచ్చితంగా బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.



గాజాలో పోలియో ముప్పు

- యూనిసెఫ్ ఆందోళన

గాజా స్ట్రిప్ : గాజాలో చిన్నారులకు పోలియో ముప్పు పొంచి వుందని ఐక్యరాజ్యసమితి పిల్లల నిధి (యూనిసెఫ్) ఆందోళన వ్యక్తం చేసింది. శరణార్థి శిబిరాలపై కూడా ఇజ్రాయిల్ సైన్యం విరుచుకుపడటంతో చిన్నారులు ప్రతిరోజూ భయాందోళనను ఎదుర్కొంటున్నారని పేర్కొంది. నవజాత శిశువులకు టీకాలు కూడా అందడం లేదని, పోలియో ముప్పు పొంచి వుందని హెచ్చరించింది. యునిసెఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ క్రిస్టీన్ రస్సెల్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. "దాడుల్లో గాయపడిన చిన్నారులు తిరిగి గాయపడటం చూశాం. సరైన వనరులు లేకపోవడంతో వారి ప్రాణాలు కాపాడేందుకు వైద్యులు, నర్సులు కష్టపడుతున్నారు. వేలాదిమంది చిన్నారులు గాయాలతో, అనారోగ్యంతో, ఆకలితో ఉన్నారు. వారి కుటుంబాల నుండి విడిపోయారు" అని రస్సెల్ పేర్కొన్నారు. తీవ్రమైన హింస, ఆకలి చిన్నారుల శరీరాలు, మనసులపై మానని గాయాలుగా మారతాయని ఆమె హెచ్చరించారు. దాడుల నుండి తప్పించుకునేందుకు ఆ కుటుంబాలు పదేపదే పారిపోవాల్సి వస్తోందని, ఇది మానవతా విపత్తుగా పరిణమిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుధ్యం, మురుగునీటి శుద్ధి పూర్తిగా క్షీణించిందన్నారు. యునిసెఫ్ సహా పలు మానవతా సంస్థలు చేస్తున్న సహాయానికి సైన్యం కాల్పులు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. మూడు రోజుల క్రితం గాజా చెక్ పాయింట్ దగ్గర నిలిచివున్న యునిసెఫ్ వాహనాలపై ఇజ్రాయిల్ కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎలాంటి ఆటంకం లేకుండా సహాయాన్ని అనుమతించాలని, తక్షణమే కాల్పుల విరమణను ప్రకటించాలని యునిసెఫ్ డిమాండ్ చేసింది.

ప్రజావాణికి 681 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణికి 681 దరఖాస్తులు అందాయని ప్రత్యేక అధికారి దివ్య తెలిపారు. దరఖాస్తులను ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, దివ్య స్వీకరించారు. రెవెన్యూ శాఖకు 69, పౌరసరఫరాల శాఖకు 132, విద్యుత్‌శాఖకు 87, హౌజింగ్‌కు 232 దరఖాస్తులు, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు 31 ,ఇతర శాఖలకు సంబంధించి 130 దరఖాస్తులు అందినట్టు అధికారులు తెలిపారు.

ఈనెల 29న ఢిల్లీ జంతర్, మంతర్ ధర్నా

- మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సునీతారావు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మహిళలకు 33శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఈనెల 29న ఢిల్లీ జంతర్, మంతర్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్టు మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సునీతారావు చెప్పారు. మహిళా కాంగ్రెస్ జాతీయ కమిటీ పిలుపుమేరకు రాష్ట్రం నుంచి అత్యధిక సంఖ్యలో ఢిల్లీకి తరలిరావాలని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆమె విలేకర్లతో మాట్లాడారు. నామినేటెడ్ పోస్టుల్లో మహిళ కాంగ్రెస్ నుంచి ఎవ్వరికీ అవకాశం ఇవ్వలేదనీ, ఈసారి తమకు అవకాశం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. 'పార్టీ కోసం పని చేశాం... మేమెందుకు పదవులు అడగొద్దు' అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

వెనిజులాకు మరో పరీక్ష



కారకస్: వెనిజులా మరో కీలక పరీక్ష ఎదుర్కోనుంది. ఆరేళ్లకొకసారి జరిగే అధ్యక్ష ఎన్నికలు ఆదివారం జరగబోతున్నాయి. వెనిజులా ప్రజలు బొలివేరియన్ ఎజెండాకు అనుకూలంగా తీర్పు ఇస్తారా? లేక ఒకప్పటి కులీనుల భయంకర పాలనవైపు మొగ్గుతారా? అన్నది తేలాల్సి ఉంది. వెనిజులాలో 1999లో కులీనుల ప్రభుత్వాన్ని కూలదోసి నూతన బొలివేరియన్ రాజ్యాంగం ప్రకారం నిర్వహిస్తున్న ఆరవ ఎన్నికలివి. 2013, 2019 అధ్యక్ష ఎన్నికల్లో వరుసగా గెలుస్తూ వచ్చిన నికోలస్ మదురో వామపక్షాలు, ప్రజాతంత్ర పార్టీల కూటమి తరపున మూడోసారి పోటీ చేస్తున్నారు. ఆయనకు ప్రత్యర్థిగా మితవాది, వృద్ధ నేత ఎడ్మండ్ గొంజాలెజ్ బరిలో ఉన్నారు. జువాన్ గైడో 2021లో ఏర్పాటు చేసిన యూనిటరీ ప్లాట్‌ఫామ్‌కు సారథ్యం వహిస్తున్న గొంజాలెజ్ పశ్చిమ దేశాలకు నమ్మిన బంటు. అధికారం చేపట్టిన బొలివేరియన్ విప్లవకారుడు హ్యూగోచావెజ్ మరణానంతరం అనేక గడ్డు పరిస్థితులను ఎదుర్కొని వెనిజులాను బొలివేరియన్ పంథాలో ముందుకు నడిపించేందుకు యత్ని స్తున్నాడు. ఈ బొలివేరియన్ ఎజెండాను అడ్డుకోడానికి అమెరికా, దాని తైనాతీలు నిరంతరం కుట్రలు పన్నుతూనే ఉన్నాయి. 2019లో ఎన్నికైన మదురో ప్రభుత్వానికి పోటీగా జువాన్ గైడో నేతృత్వంలో సమాంతర ప్రభుత్వాన్ని తెరపైకి తెచ్చాయి. ప్రజల మద్దతుతో మదురో ఈ కుట్రను తిప్పికొట్టాడు. 2015లో చమురు ధరలు పడిపోయేలా చేసి వెనిజులాను ఆర్థికంగా దెబ్బ తీయాలని అమెరికా యత్నించింది. వాటిని తట్టుకుని వెనిజులా ముందుకు సాగింది. 2005 నుంచి వెనిజులాపై అమెరికా ఆర్థిక ఆంక్షలు కొనసాగిస్తున్నది. 90 శాతం సొంత ఆర్థిక వనరులపై ఆధారపడిన వెనిజులా ఆర్థిక వ్యవస్థపై ఈ ఆంక్షల ప్రభావం పరిమితమనే చెప్పాలి.

పశ్చిమ మహారాష్ట్రకు ఆరెంజ్ ఎలర్ట్



ముంబయి : పశ్చిమ మహారాష్ట్ర పరిధిలోని జిల్లాలకు భారత వాతావరణ శాఖ ఆరెంజ్ ఎలర్ట్ జారీ చేసింది. రాయ్‌గఢ్, రత్నగిరి, సింధుదుర్గ్, పుణే, సతారా జిల్లాల్లో శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ముంబయి, థానే జిల్లాలకు ఎల్లో ఎలెర్ట్ జారీ చేసింది. దీని ప్రకారం ఈ జిల్లాల్లో అక్కడక్కడ భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు తప్ప రాష్ట్రంలో మిగిలిన ఇతర జిల్లాలకు ఎలాంటి ఎలర్ట్‌ను జారీ చేయలేదు. మహారాష్ట్రలో గురువారం దాదాపు అన్ని జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురవడం, అనేక ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదు కావడంతో జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. దీని ప్రభావం శుక్రవారం కూడా కనిపించింది. భారీ వర్షాల కారణంగా కృష్ణానదితో సహా రాష్ట్రంలో అన్ని నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. సంగ్లి వద్ద కృష్ణా నది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది.